# భారత శక్తి®

Published from Hyderabad, Kadapa, Guntur, Kurnool, Khammam, Vijayawada & Warangal

సంపుటి - 20 | సంచిక - 73 | హైదరాబాద్ | మంగళవారం 02-09-2025 | పేజీలు : 12 | వెల : 1.00




12లో


చంద్రబాబు, పవన్, కేసీఆర్, జగన్‌కు విజ్ఞప్తి చేస్తున్నా...

## తెలుగువాడికి అవకాశం వచ్చింది

## నేటి భారతం

- ఒకడు ఆకాశమంత ఎత్తులో వున్నప్పుడు.. నిచ్చెన వెయ్యడం దండగ అనుకుంటాడు.. వాడు మూర్ఖుడు..
- కానీ ఇంకా ఇంకా పైకి ఎదగాలి అనుకున్నాడు.. ఇంకా ఏమి చేస్తే బావుంటుంది అనుకుంటాడు మరొకడు వాడు తెలివైన వాడు....
- ఏదైనా చేసెయ్యాలి. అనే కోరిక బలంగా ఉంటే చాలు... ఒంటి కాలితోనైనా ఎవరెస్ట్ ను ఈజీగా ఎక్కేయవచ్చు..ఇది జీవిత సత్యం...

– **కృష్ణమాచారి,** సీనియర్ జర్నలిస్ట్..





12లో

## చెరువుల పునరుద్ధరణ వేగంగా జరగాలి

# నీచమైన రాజకీయాలు.. సమాజానికి పెను సవాళ్లు..

12లో

కోట్లాది ప్రజలను కంటికిరెప్పలా కాపాడుకోవడానికి..మంచితనం, మానవత్వం, సేవాగుణం,మేధస్సు రంగరించిన వ్యక్తుల అవసరం ఉందన్న మహోన్నత ఆశయంతో రాజకీయం అనే వ్యవస్థ ఏర్పడింది.. వారి కనుసన్నలలో ప్రభుత్వాలు ఏర్పడితే... ప్రజలను కన్నబిడ్డల్లా కాపాడుకోవచ్చని భావించారు.. వారికి తోడుగా అడ్మినిస్ట్రేషన్. కోసం ఉన్నత విద్యావంతులైన ప్రభుత్వ ఉద్యోగులను కూడా సమకూర్చారు..కానీ ఈ ఇద్దరు కూడా అవినీతిలో కూరుకుని పోయారు.. వ్యవస్థలు అస్తవ్యస్తం అయిపోయాయి.. ప్రజల జీవితాలు అగమ్యగోచరంగా మిగిలిపోయాయి..



# నగరంలో యుద్ధ ప్రాతిపదికన రోడ్ సేఫ్టీ డ్రైవ్..

- డ్రైవ్ లో భాగంగా నేటి వరకూ 10,962 గుంతలను పూడ్చివేత
- ఎప్పటికప్పుడు మానిటర్ చేస్తున్న కమిషనర్ ఆర్ వి కర్ణన్

హైదరాబాద్, (భారత శక్తి ) సెప్టెంబర్ 01: గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో రోడ్డు భద్రత చర్యలలో భాగంగా గుంతల పూడ్చివేత పనులు, క్యాచ్ పిట్ రిపేర్‌లు, కవర్ రీప్లేస్‌మెంట్‌లు, సెంట్రల్ మీడియన్ మరమ్మతులు నిరంతరంగా కొనసాగుతున్నాయి. సోమవారం కృష్ణా నగర్, నాంపల్లి బంజారాహిల్స్, ఎర్రమంజిల్, జూబ్లీహిల్స్, మచ్చ బొల్లారం, లకిడికపూల్, జవహర్నూర లలో డ్రైవ్ చేపట్టారు. కొత్త సీసీ రోడ్ల నిర్మాణం తో పాటు గుంతల పూడ్చివేత క్యాచ్ పిట్ లకు రిపేర్ చేశారు. సెప్టెంబర్ 1 నాటికీ నగరంలో మొత్తం 13,616 గుంతలు గుర్తించడం జరిగింది. వాటిలో 10,962 గుంతలకు మరమ్మతులు చేయడం జరిగింది. నిన్నటి వరకు 10,854 గుంతలను పూడ్చివేయగా, ఇవాళ ఒక్కరోజే 108 గుంతలకు మరమ్మతులు చేయడం జరిగింది. ఇప్పటి వరకు 544

తరువాయి 12లో

# మోదీ-పుతిన్ దోస్తీ...

చైనా సోషల్ మీడియాలో ఇదే టాప్ ట్రెండింగ్



11లో

## అమెరికా నుంచి హైదరాబాద్ కు తిరిగొచ్చిన కవిత...

12లో



11లో

# దమ్ముంటే అసెంబ్లీకి రండి.. తేల్చుకుందాం

: వైసీపీకి చంద్రబాబు ఓపెన్ ఛాలెంజ్

- రాజంపేట పర్యటనలో సీఎం చంద్రబాబు పెన్షన్ల పంపిణీ
- దమ్ముంటే అసెంబ్లీకి వచ్చి చర్చలో పాల్గొనాలని వైసీపీకి సవాల్
- బాబాయ్ హత్య, కోడికత్తి డ్రామాలపై చర్చకు తాను సిద్ధమన్న సీఎం
- అప్పులతో సంక్షేమం చేస్తే చిప్పే మిగులుతుందని పాత ప్రభుత్వంపై విమర్శ
- రాయలసీమను రతనాల సీమగా మార్చి చూపిస్తానని హామీ
- గత సర్కారులో అనర్హులకు పింఛన్లు ఇచ్చారని ఆరోపణ

భారత శక్తి



# సంపాదకీయం

## ఇండియా,చైనా సంబంధాలు కొత్త దారి ?

భారత్ నుంచి వచ్చే దిగుమతులపై ట్రంప్ విధించిన 50 శాతం సుంకాల భారం అమల్లోకి వచ్చిన కొన్ని గంటల తర్వాత భారత ప్రధాని నరేంద్రమోదీ చైనాలో అడుగు పెట్టారు.ప్రస్తుతం భారత్ నుంచి అమెరికాకు ఎగుమతయ్యే వజ్రాలు, రొయ్యలు వంటి వాటిపై 50శాతం సుంకం చెల్లించాల్సి ఉంది.రష్యా నుంచి ముడి చమురు దిగుమతి చేసుకుంటున్నందుకు భారత్‌కు ఈ శిక్ష విధించినట్లు ట్రంప్ చెబుతున్నారు.భారత ఎగుమతుల లక్ష్యాలపై ట్రంప్ సుంకాలు బలమైన శాశ్వత గాయాలను మిగిల్చే ప్రమాదం ఉందని నిపుణులు చెబుతున్నారు.ఇలాంటి పరిస్థితుల మధ్య ప్రపంచంలో అత్యధిక జనాభా కలిగిన రెండు దేశాల నాయకులు తమ మధ్య వాణిజ్య సంబంధాల పునరుద్ధరణకు ప్రయత్నిస్తున్నారు.అయితే గతంలో ఈ రెండు దేశాల మధ్య సంబంధాల్లో అపనమ్మకం, సరిహద్దు వివాదాలు కీలకంగా ఉన్నాయి.సింపుల్‌గా చెప్పాలంటే, ఈ రెండు దేశాల సంబంధాల్లో ఏం జరుగుతుందనేది ప్రపంచ దేశాలకు ఆసక్తికరంగా మారింది.అమెరికా, పశ్చిమ దేశాలు భావిస్తున్నట్లు చైనాకు వ్యతిరేకంగా భారత్ ఎన్నటికీ ఒక రక్షణ కవచంగా ఉండదు. మోదీ పర్యటన కీలక మలుపును సూచిస్తుంది" అని ఆయన ఆ వ్యాసంలో పేర్కొన్నారు.భారత్, చైనా ప్రపంచ ఆర్థిక శక్తులు. ప్రపంచంలో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థల్లో చైనా రెండో స్థానంలో, భారత్ ఐదో స్థానంలో ఉన్నాయి.అయితే భారత్ సాధిస్తున్న 6 శాతం వృద్ధి రేటు, 4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ, 5 ట్రిలియన్ డాలర్ల స్టాక్ మార్కెట్ లాంటి అంశాలు భారత్ 2028కల్లా ప్రపంచంలో మూడో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుందని ఐఎంఎఫ్ అంచనా వేసింది ప్రపంచంలో అతి పెద్ద రెండు ఆర్థిక వ్యవస్థలైన అమెరికా చైనా ఎలా కలిసి పని చేస్తాయా అని చూస్తున్నప్పుడు.. రెండు, మూడో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థలు కలిసి ఎలా పని చేస్తాయా అని చూడాల్సిన సమయం వచ్చింది" అని బీజింగ్‌లోని ఉసావా అడ్వైజరీ వ్యవస్థాపకుడు కియాన్ లియు అన్నారు.అయితే ఈ రెండు దేశాల సంబంధాల్లో అనేక సవాళ్లు ఉన్నాయి.2020 జూన్‌లో గాల్వాన్ లోయలో హింసాత్మక సంఘర్షణ, రెండు దేశాల సంబంధాలను గతంలో ఎన్నడూ లేనంత క్షీణ దశకు చేర్చింది.ఇది ఆర్థిక సంబంధాల మీదనే ఎక్కువ ప్రభావం చూపింది. రెండు దేశాల మధ్య ప్రత్యక్ష విమానాల రాకపోకల్ని నిలిపివేయడం, వీసాలు, పెట్టుబడులు ఆపేయడంతో మౌలిక వసతుల ప్రాజెక్టుల నిర్మాణం మందగించింది. టిక్‌టాక్ సహా చైనాకు చెందిన 200కి పైగా యాప్‌లను భారత్ నిషేధించింది.పశ్చిమ దేశాల ఆలోచనలకు భిన్నమైన ప్రపంచ దృష్టి కోణాన్ని ప్రదర్శిస్తోన్న షాంఘై కో ఆపరేషన్ ఆర్గనైజేషన్ సదస్సులో పాల్గొనేందుకు మోదీ చైనా వెళ్లారు. ఇందులో భారత్‌తో పాటు చైనా, పాకిస్తాన్, ఇరాన్, రష్యా సభ్య దేశాలు.గతంలో భారత్ ఈ సంస్థ ప్రాధాన్యాన్ని తక్కువగా అంచనా వేసింది.ఈ సంస్థ కొన్నేళ్ల వరకు గుర్తించదగిన ఫలితాలేవీ సాధించలేదని విమర్శకులు చెబుతున్నారు.2025 జూన్‌లో జరిగిన ఎస్‌సీఓ రక్షణ మంత్రుల సమావేశంలో ఉమ్మడి ప్రకటనపై ఏకాభిప్రాయం కుదరలేదు. ఈ ప్రకటనలో పహల్గాంలో తీవ్రవాదుల దాడిపై ఎటువంటి ప్రస్తావన లేకపోవడంతో భారత్ అభ్యంతరాలు వ్యక్తం చేసింది.అయితే దిల్లీ, వాషింగ్టన్ మధ్య సంబంధాలు క్షీణించడంతో భారత్ మళ్లీ షాంఘై సహకార సంస్థ ప్రాధాన్యాన్ని గుర్తించేలా చేసిందని నిపుణులు చెబుతున్నారు.అదే సమయంలో ట్రంప్ సుంకాల దాడితో ఆసియాన్ దేశాల మధ్య స్నేహపూర్వక సంబంధాల ప్రాధాన్యాన్ని చైనా గుర్తించింది.2024 అక్టోబర్‌లో రష్యాలో జరిగిన బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశంలో మోదీ చివరిసారిగా జిన్‌పింగ్, వ్లాదిమిర్ పుతిన్‌లను కలిశారు. త్వరలో చైనా, భారత్‌తో త్రైపాక్షిక చర్చలు జరుగుతాయని ఆశిస్తున్నట్లు రష్యన్ రాయబార కార్యాలయ అధికారులు తెలిపారు.చైనా తయారీ నైపుణ్యం, భారత్ సేవా రంగ బలాలు, రష్యా సహజ వనరులనుఉపయోగించుకోవడం ద్వారా ఈ మూడు దేశాలు అమెరికాపై ఆధారపడటాన్ని తగ్గించుకోవచ్చు" అని బాజపేయి తన వ్యాసంలో రాశారు.

భారత్ ఉత్పత్తి, తయారీ రంగంలో చైనా మీద ఆధారపడుతోంది. ఎందుకంటే భారత్‌లో తయారవుతున్న అనేక వస్తువుల ముడి పదార్థాలు చైనా నుంచే దిగుమతి అవుతున్నాయి. ఆ వస్తువుల మీద దిగుమతి సుంకాలు తక్కువగా ఉండాలని భారత్ ఆశిస్తోంది.చైనా సరఫరా వ్యవస్థలతో ఆగ్నేయాసియా దేశాలు పొందుతున్న ప్రయోజనాలను పొందడంలో భారత్ అనుసరిస్తున్న కఠిన పారిశ్రామిక విధానాలు అడ్డంకిగా మారాయని నిపుణులు చెబుతున్నారు.చైనాతో భారత్ భాగస్వామ్యం కోరుకోవడంలో బలమైన కారణం ఉందని, భారత్ మరిన్ని ఎలక్ట్రానిక్స్ తయారీకి ప్రయత్నిస్తోందని ఆసియా డీకోడెడ్ పరిశోధన సంస్థ వ్యవస్థాపకురాలు ప్రియాంక కిషోర్ అన్నారు.చైనా నుంచి వచ్చే వీసా అభ్యర్థనలను భారత్ త్వరగా ఆమోదించాలి. అప్పుడే ఇది చైనాకు సులభమైన విజయం అవుతుంది. ప్రత్యక్షంగా లేదా పెట్టుబడుల ద్వారా భారత మార్కెట్లలోకి ప్రవేశించాలని చైనా భావిస్తోంది. ఇదే జరిగితే భారత్‌లో తగ్గుతున్న అమెరికన్ పెట్టుబడుల లోటును పూడ్చుకోవచ్చు" అని ప్రియాంక కిషోర్ అభిప్రాయపడ్డారు."140 కోట్ల మందికి తమ ఉత్పత్తులను అమ్మే అవకాశాన్ని బీజింగ్ స్వాగతిస్తుంది" అని ఆమె చెప్పారు.రెండు దేశాల మధ్య సంబంధాల్లో ఉన్న సంక్లిష్టత దృష్ట్యా ఒక్క సమావేశంలోనే ఏదో అద్భుతం జరిగే అవకాశం లేదు. అలాంటి అద్భుతం కోసం ఈ రెండు దేశాలు ఇంకా చాలా దూరం ప్రయాణించాలి.

అయితే చైనాలో మోదీ పర్యటన అందుకు అవసరమైన ప్రారంభాన్ని అందిస్తుంది. అంతే కాకుండా భారత్‌కు ప్రత్యామ్నాయాలు ఉన్నాయనే సంకేతాన్ని వాషింగ్టన్‌కు పంపిస్తుంది.

## కోనసీమలో ట్రాన్స్ ఫర్మర్ల మాయం

కాకినాడ, సెప్టెంబర్ 1,

డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలోని ట్రాన్స్‌కోలో అవినీతి రాజ్యమేలుతోంది. లైన్‌మెన్లు, సిబ్బంది ప్రతీ పనిలోనూ మాముళ్లను దండుకోవడంలో నిమగ్నమవుతున్నారన్న ఆరోపణలపై అధికారులు చేపట్టిన విచారణలో విస్తుపోయే వాస్తవాలు వెలుగు చూస్తున్నాయి.. టిడ్కో భవనాల వద్ద ప్రభుత్వం ఏర్పాటు చేసిన 17 ట్రాన్స్ఫార్మర్లనే లేపేసి ఆపై అక్కడ ఎందుకు పనికి రాని డొక్కు ట్రాన్స్‌ఫార్మర్లు పెట్టారని ఆరోపణలున్నాయి. దర్యాప్తు ప్రారంభించిన అధికారులు ఒక్కొక్కటి వెలికి తీస్తున్నారు. అయితే తవ్వే కొద్దీ ట్రాన్స్‌కో సిబ్బంది అక్రమాలు వెలుగులోకి వస్తున్నాయి.. దీంతో ఇప్పటికే ఇద్దరు లైన్‌మెన్లపై చర్యలు చేపట్టిన అధికారులు ఇంకా ఆరోపణలు ఎదుర్కొంటున్న పలువురిపై విచారణ చేపట్టారు.అమలాపురం పురపాలక పరిధిలోని సుమారు 1300 కుటుంబాలకు బోడసకుర్రు గ్రామంలో టిడ్కో భవనాలను నిర్మించి ఇచ్చింది ప్రభుత్వం ఇక్కడ లో విద్యుత్తు సరఫరా నిమిత్తం సుమారు 24 ట్రాన్స్ఫార్మర్లను అప్పట్లో ఏర్పాటు చేశారు. ఇవి పూర్తి నాణ్యతతో కూడిన టాటా సంస్థకు చెందిన ఫైవ్ స్టార్ రేటింగ్ ట్రాన్స్‌ఫార్మర్లు.. అయితే వీటిని తొలగించి వాటి స్థానంలో పాతకాలపు ఎందుకు పనికి రాని స్టెప్‌డౌన్ ట్రాన్స్‌ఫార్మర్లను గుట్టుచప్పుడు కాకుండా బిగించి వాటిని అమ్మేసుకున్నారన్న ఆరోపణల మధ్య దర్యాప్తు చేపట్టారు అధికారులు.. అయితే ఇక్కడ తొలగించిన వాటిని ఆక్వాచెరువులకోసం అమ్మేసుకున్నట్లు ప్రాథమిక విచారణలో తేలింది.. అయితే దీనిపై మరింత సమగ్ర విచారణ చేపట్టి బాద్యులపై చర్యలు తీసుకునేందుకు అధికారులు సన్నద్ధమవుతున్నారు..అనధికార లే అవుట్ల నుంచి అక్రమ ఆక్వా చెరువుల వరకు అక్రమాలకు తెరతీశారు సిబ్బంది..

ప్రభుత్వ నిభందనలు ఇది అక్రమమని తెలిసినా కూడా ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు చేసి భారీగా డబ్బులు తీసుకున్న ఉదంతాలు బయటకు వచ్చాయి.. ముమ్మిడివరంలోని అనాతవరం వద్ద ఓ అనధికార లేఅవుట్‌లో రమేష్ అనే లైన్‌మేన్ మూడు విద్యుత్తు స్తంభాలను నిలబెట్టడమేకాదు వాటికి కండకర్లను ఏర్పాటు చేసి ఆపై ట్రాన్స్‌ఫార్మర్ బిగించాడు. దీనికోసం సదరు లే అవుట్ దారునుంచి భారీ స్థాయిలో డబ్బులు తీసుకుని ఈ అక్రమాలకు పాల్పడ్డాడు.

అయితే దీనిపై ఫిర్యాదు అందడంతో విచారణకు ఆదేశించిన ఉన్నతాధికారులు సదరు లైన్‌మేన్ రమేష్‌ను సస్పెండ్ చేశారు.అనధికార లే అవుట్లుకు, అక్రమ ఆక్వాచెరువులకు అడ్డగోలు కనెక్షన్లుతో దండుకోవడమే కాక ప్రతీ పనికి లంచాలు డిమాండ్ చేస్తున్న కామనగరువుకు చెందిన మరో లైన్‌మేన్ పినిపే శ్రీనుపై రూ.20 వేలు డిమాండ్ చేశాడని అధికారులకు పిర్యాదు అందింది.. సదరు లైన్‌మేన్‌పై అనేక అవినీతి ఆరోపణలు రాగా ఇతన్ని గతంలో సస్పెండ్ చేశారు. తీరప్రాంతాల్లో ఆక్వాచెరువుల వద్ద అడ్డగోలుగా అక్రమ విద్యుత్తు కనెక్షన్లు వచ్చేలా చేసి భారీ స్థాయిలోఅక్రమార్జన చేశాడన్న ఆరోపణలు ఇతనిపై ఉన్నాయి. కామనగరువు పంచాయితీ పరిధిలో లైన్‌మేన్‌గా పనిచేస్తున్న శ్రీను భారీ స్థాయిలో అక్రమార్జన చేశాడన్న ఆరోపణలపై విచారణ జరుగుతోంది.. ఇదేవిధంగా అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో విద్యుత్తుశాఖలో లంచం లేదనిదే ఏపని జరడం లేదని పలువురు ఫిర్యాదులు చేయడంలపై జిల్లాలోని పలువురు ట్రాన్స్‌కో ఏఈలపై ఉన్నతాధికారులు విచారణ చేపట్టారు.

# త్రిశూల వ్యూహంలో పవన్

విజయవాడ, సెప్టెంబర్ 1,

జనసేన ఫ్యూచర్ రాజకీయాల గురించి తన అంతరంగాన్ని బయటపెట్టారు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్. అందుకు టైమ్ ఫిక్స్ చేసుకున్నారు. కేవలం తనకు దశాబ్దంపాటు సమయం ఇవ్వాలని పార్టీ కార్యకర్తలను ఆయన కోరారు.ఇంతకీ పవన్ అసలు టార్గెట్ వైసీపీ అని అంటున్నారు. ఇందుకు కారణాలు లేకపోలేదు. చీటికి మాటికీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పార్టీ కార్యకర్తలను ఒక్కటే కోరుతున్నారు. దశాబ్దంపాటు కూటమి బంధం బలంగా ఉంటుందని చెబుతున్నారు. దశాబ్ద కాలం తనకు సమయం ఇవ్వాలని, మిమ్మల్ని నాయకులుగా, దేశ నిర్మాణంలో కీలక వ్యక్తులుగా తీర్చిదిద్దే బాధ్యత తనది అని చెప్పుకొచ్చారు. ఈలోగా ఏపీలో అభివృద్ధి ఒక లెవల్‌కి వస్తుందన్నది కొందరు నేతల మాట. పార్టీ కూడా బలంగా తయారు అవుతుందని, అప్పుడు సొంతంగా పోటీ చేయాలన్నది జనసేనాని ఆలోచనగా చెబుతున్నారు. ఈ దశాబ్దం పాటు రాజకీయాలు ఏవిధంగా ఉంటాయన్నది కూడా వివరించారు. దసరా తర్వాత 'త్రిశూల్' కార్యక్రమం మొదలుపెడుతున్నట్లు మనసులోని మాట బయటపెట్టారు పవన్ కళ్యాణ్. ప్రతి క్రియాశీలక సభ్యుడికి గుర్తింపు, నాయకత్వం, భద్రతే ప్రధాన అంశాలుగా ఆ కార్యక్రమం ఉండబోతుందని వెల్లడించారు. మెంబర్‌షిప్ టు లీడర్‌షిప్ దిశగా అడుగులు వేస్తున్నారు. గ్రామం మొదలు నియోజకవర్గం, పార్లమెంటు, జిల్లా, రాష్ట్ర స్థాయి బలమైన శక్తిగా పార్టీని ఎదిగించాలన్నది జనసేన ఆలోచన. బాధ్యతలు మోయడంలో కుటుంబాన్ని విస్మరించానని, సినిమాలపై సరిగా దృష్టి పెట్టలేదన్నారు పవన్ కల్యాణ్. అన్నీ వదిలేశానేమో కానీ జన సైనికులు, వీర మహిళలపై సంపూర్ణ దృష్టి పెట్టానన్నారు. దాని ఫలితం దేశంలో ఘనమైన విషయం సాధించామన్నారు. 100 శాతం విజయం సాధించడమంటే ఆశామాషీ కాదన్నారు. నాయకులు కావాలనే ఆశయం ఉన్న ప్రతి ఒక్కరికీ దిశానిర్దేశం చేస్తానన్నారు. దేశ నిర్మాణం కోసం, బలోపేతం కోసం కలిసి అడుగులు వేద్దామన్నారు. అన్నట్లు జనసేన సభకు జాతీయ పార్టీ లుక్ వచ్చింది. పార్టీ కార్యక్రమం కోసం జనసేన కార్యకర్తలు ఇతర రాష్ట్రాల నుంచి కూడా భారీగా తరలి వచ్చారు. ఒడిషా, కర్ణాటక, తమిళనాడు, తెలంగాణల నుంచి పెద్ద ఎత్తున కార్యకర్తలు హాజరయ్యారు. వారిలో కర్ణాటక కార్యకర్తలు ఆ రాష్ట్ర జెండాను తీసుకొచ్చారు. జనసేన జెండాలతో కలిపి ఆ జెండాను ప్రదర్శించారు. దీంతో పవన్ కల్యాణ్ ఆ జెండాతో పాటు కండువాలను తెప్పించుకుని మెడలో వేసుకుని జెండాను ఊపారు. దీంతో సభ జరుగుతున్న ప్రాంతం ఒక్కసారిగా మార్మోగిపోయింది. మనం బలహీనపడితే ఏపీలో మళ్లీ అరాచక పాలన వస్తుందని చెప్పకనే చెప్పారు.




అందువల్లే కూటమి దశాబ్దంపాటు సాగాలన్నారు. అందుకే 15 ఏళ్ల పాటు రాజకీయ స్థిరత్వం అవసరమని నొక్కి వక్కానించారు. భాగస్వామ్య పక్షాలతో సమస్యలు తలెత్తితే సామరస్యంగా పరిష్కరించుకోవాలన్నారు. గడచిన ఐదేళ్లు తమ పార్టీ ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నా ఏనాడూ కేంద్రం సహాయం కోరలేదన్న విషయాన్ని గుర్తు చేశారు. దసరా తర్వాత త్రిశూల్ కార్యక్రమం: పవన్ కళ్యాణ్. ప్రతి క్రియాశీలక సభ్యుడికి గుర్తింపు, నాయకత్వం, భద్రతే ప్రధాన అంశాలుగా త్రిశూల్ కార్యక్రమం. నాయకులు కావాలనే ఆశయం ఉన్న ప్రతి ఒక్కరికీ దిశానిర్దేశం చేస్తాను. ?

# తాడిపత్రికి పెద్దిరెడ్డి

అనంతపురం, సెప్టెంబర్ 1,

తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డి మరోసారి నియోజకవర్గంలోకి అడుగు పెట్టాలని ప్రయత్నిస్తున్నారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు తనను తాడిపత్రి నియోజకవర్గంలోకి అడుగు పెట్టేందుకు పోలీసులు అనుమతించాలని కోరుతున్నారు. ఇప్పటి వరకూ తాను తాడిపత్రికి వెళ్లితీరతానని మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డి చెబుతున్నారు. ఆయన హైకోర్టుకు వెళ్లారు. అక్కడ సింగిల్ బెంచ్ తాడిపత్రికి వెళ్లేందుకు అనుమతించినా తర్వాత డివిజన్ బెంచ్ కు పోలీసులు వెళ్లారు. పెద్దారెడ్డి తాడిపత్రికి వెళితే శాంతి భద్రతల సమస్య తలెత్తే అవకాశముందని చెప్పడంతో డివిజన్ బెంచ్ పెద్దారెడ్డి తాడిపత్రికి వెళ్లేందుకు అనుమతిని నిరాకరించింది. గతంలో ఇచ్చిన సింగిల్ బెంచ్ ఉత్తర్వులపై స్టే విధించింది. తాడిపత్రిలో టీడీపీ, వైసీపీ పార్టీల మధ్య ఒక విధంగా ఘర్షణ వాతావరణం నెలకొంది. తాడిపత్రి నియోజకవర్గంలోకి వెళ్లేందుకు తనను అనుమతించకపోవడంపై పెద్దారెడ్డి అనేక ప్రయత్నాలు చేస్తున్నారు. అధికారంలో ఉండి పోలీసులను అడ్డం పెట్టుకుని తనకు అడ్డుకుంటున్నారని పెద్దారెడ్డి ఆరోపిస్తున్నారు. గత ఎన్నికల్ల తనకు కూడా తాడిపత్రి ప్రజలు ఓట్లు వేశారన్న విషయాన్ని ఆయన గుర్తు చేస్తున్నారు. తాను తన సొంత ఇంటికి వెళ్లేందుకు అనుమతిని కూడా ఇవ్వకుండా పోలీసులతో కుమ్మక్కై ఈ ప్రభుత్వం నియంతలా వ్యవహరిస్తుందన్న ఆరోపణలను ఆయన నేరుగా చేస్తున్నారు. ఈ సమయంలో పెద్దారెడ్డి సుప్రీంకోర్టు ఉత్తర్వులతో రెండు, మూడు రోజుల్లో



తాడిపత్రికి వెళ్లేందుకు సిద్ధమవుతున్నారు అయితే తాడిపత్రి మున్సిపల్ ఛైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి మాత్రం పెద్దారెడ్డి తాడిపత్రికి వస్తే ఆయన బాధితులే అడ్డుకుంటారని హాట్ కామెంట్స్ చేస్తున్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో కేతిరెడ్డి పెద్దారెడ్డి అనేక అరాచకాలు, అక్రమాలు చేశాడని, గత ప్రభుత్వంలో కేతిరెడ్డి పెద్దారెడ్డి కోమటికుంట్లలో 180 ఎకరాలు ఆక్రమించుకున్నాడని, తాడిపత్రి అంటే తమకు ఒక దేవాలయం, తాడిపత్రి ప్రజలు తమకు దేవుళ్ళని అంటున్నారు. తాడిపత్రికి మంచి చేశాం కాబట్టే 40 ఏళ్లుగా ప్రజలు తమ కుటుంబాన్ని ఆశీర్వదిస్తున్నారని, గత ప్రభుత్వంలో చేసిన అరాచకాలపై మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ప్రజలకు సమాధానం చెప్పాలని జేసీ ప్రభాకర్ రెడ్డి ఆరోపిస్తున్నారు. మొత్తం మీద మరోసారి తాడిపత్రి టెన్షన్ పోలీసులకు ఇబ్బందికరంగా మారనుంది.

## పశ్చిమ గోదావరి జిల్లాలో వినాయక నిమజ్జనంలో అపశృతి

### నలుగురు మృతి

నరసాపురం మండలంలోని తూర్పు తాళ్లు గ్రామంలో ఈవన వారి మెరకలో ఆదివారం రాత్రి ఊరేగింపులో ప్రమాదం జరిగింది. ట్రాక్టర్ దూసుకురావడంతో నలుగురు మృతి చెందారు. తిరుమల నరసింహమూర్తి (35), కడియం దినేష్ (9), ఈవన సత్యనారాయణ (58), గురుజు మురళి (38) ప్ర గాయాలు కాగా మెరుగైన వైద్యం కోసం నరసాపురం ఒక ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకెళ్లగా అక్కడ మృతి చెందారు. కంచర్ల ప్రసాద్ (26) తీవ్ర గాయాలయ్యాయి. ప్రసాద్ ను మెరుగైన వైద్యం కోసం పాలకొల్లు ఒక ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. రన్నది ప్రాథమిక సమాచారం గా ఉంది.

## జగన్ కు జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డి ఫోన్.. నో చెప్పిన వైసీపీ అధినేత

అమరావతి, ఉపరాష్ట్రపతి ఎన్నికల నేపథ్యంలో రాజకీయ పరిణామాలు వేగవంత మయ్యాయి. ఇండియా కూటమి తరపున ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా బరిలో ఉన్న జస్టిస్ సుదర్శన్‌రెడ్డి, వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ కు ఫోన్ చేశారు. ఈ ఎన్నికల్లో తనకు మద్దతు ఇవ్వాలని ఆయన జగన్‌ను కోరారు.జస్టిస్ సుదర్శన్‌రెడ్డి అభ్యర్థనకు జగన్ సున్నితంగా బదులిచ్చారు. ఇండియా కూటమి తమ అభ్యర్థిని ప్రకటించక ముందే ఎన్డీయే నాయకులు తనను సంప్రదించారని, వారికి మద్దతు ఇస్తామని మాట ఇచ్చామని జగన్ వివరించారు. ఈ కారణంగా ఇప్పుడు మీకు సుదర్శన్ రెడ్డికి, మద్దతు ఇవ్వలేక పోతున్నామని స్పష్టం చేశారు.

# వాహనదారులకు ఆర్టీఏ మెసేజ్‌లు

విజయవాడ, సెప్టెంబర్ 1,

"ఏపీలోని వాహనదారులకు ముఖ్యమైన గమనిక.. మీకు డ్రైవింగ్ లైసెన్స్ , వాహనానికి సంబంధించిన రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ (ఆర్‌సీ) ఉందా.. అయితే వెంటనే అందులోని మొబైల్ నంబర్లను అప్‌డేట్ చేసుకోండి. ఆధార్ ధ్రువీకరణ ద్వారా సెల్ ఫోన్ నంబర్లను అప్‌డేట్ చేసుకోండి.." అంటూ ఏపీ రవాణా శాఖ నుంచి వాహనదారులకు మెసేజులు వస్తున్నాయి. ఆన్‌లైన్‌లో ఎవరికి వారే వ్యక్తిగతంగా ఈ పని చేసుకోవచ్చని.. ఇందుకోసం జూజీతీతిలజీష్ట్రజీని.ఐనీల.తిని పోర్టల్‌ను సందర్శించాలని రవాణాశాఖ సంక్షిప్త సందేశాలు పంపిస్తోంది. ఆ పోర్టల్‌లో ఆర్‌సీ, లైసెన్సు వివరాలను మొబైల్ నంబరుతో అప్‌డేట్ చేసుకోవాలని సూచిస్తోంది.ఇదంతా ఎందుకంటే కేంద్ర ప్రభుత్వం పరివాహన్ సేవ అనే పోర్టల్ అందుబాటులోకి తెచ్చిన సంగతి తెలిసిందే. అన్ని రాష్ట్రాల రవాణాశాఖ సేవలను ఇందులోకి మారుస్తున్నారు. అయితే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించి రవాణా శాఖ సేవలు ఈ ప్రగతి.ఓఆర్‌జీలో ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఇందులోని వివరాలను కూడా పరివాహన్‌లోకి మార్చారు. అయితే కొన్ని డ్రైవింగ్ లైసెన్సులు, రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ల వివరాలు అప్‌డేట్ కాలేదు. ఈ నేపథ్యంలో ఇలాంటి వాటిని వాహనదారులు సొంతంగా ఆధార్ ధ్రువీకరణ ద్వారా అప్‌డేట్ చేసుకోవాలని రవాణా శాఖ సూచిస్తోంది.మొబైల్ నంబర్లను అప్‌డేట్ చేసుకోవాలనుకుంటే వాహనదారులు ముందుగా పరివాహనసేవాస్ అనే పోర్టల్‌లోకి వెళ్లాలి. ఆ తర్వాత పరివాహన్ పేజీలోకి వెళ్లాలి. ఆ పేజీలో పలు రకాల సేవలు ఉంటాయి. అందులో ఏదో ఒక సేవ పైన క్లిక్ చేయగానే అప్‌డేట్ యువర్ మొబైల్ నంబర్ అంటూ స్క్రీన్ మీద వస్తుంది. ఇందులో వాహన్, సారథి అంటూ క్యూఆర్ కోడ్లు, వెబ్‌సైట్ లింకులు దర్శనమిస్తాయి. మొబైల్‌లో అప్‌డేట్ చేసుకునే వారు.. ఖీఖీ కోడ్ స్కాన్ చేసి అప్ డేట్ చేసుకోవచ్చు. కంప్యూటర్లు, ల్యాప్‌టాప్ ద్వారా అయితే లింక్‌లను క్లిక్ చేసి అప్‌డేట్ చేసుకోవాల్సి ఉంటుంది. ఇక వాహన్, సారథి రెండింటిలోనూ వివరాలు ఇవ్వాల్సి ఉంటుంది.వాహన్‌లో అయితే.. వాహనాల ఆర్సీలను మొబైల్ నంబర్‌తో లింక్ చేసుకోవాల్సి ఉంటుంది. రిజిస్ట్రేషన్, ఛాసిస్, ఇంజిన్ నంబర్ల వివరాలను నింపి.. ఆర్‌సీలోని వివరాలను నమోదు చేయాల్సి ఉంటుంది. ఆ తర్వాత క్యాప్చా నమోదు చేసి.. వ్యాలిడేట్ మీద క్లిక్ చేయాల్సి ఉంటుంది. అనంతరం ఆధార్ కార్డు నంబరు, ఆధార్ కార్డులో ఉన్నట్టుగానే పేరు నమోజు చేయాలి. మొబైల్ నంబరు నమోదు చేసి వెరిఫై మీద క్లిక్ చేయాలి. దీంతో మొబైల్ నంబరు.. ఆర్‌సీకి లింక్ అవుతుంది. అప్పటికే మొబైల్




నంబర్ లింక్ చేసినవారు మళ్లీ చేయాల్సిన అవసరం లేదు.మరోవైపు సారథిలో అయితే డ్రైవింగ్ లైసెన్సులను మొబైల్ నంబర్‌తో అప్‌డేట్ చేసుకోవాలి. డ్రైవింగ్ లైసెన్సు నంబరు, పుట్టినరోజు, ఇతరత్రా వివరాలు నమోదు చేయాలి. ఆ తర్వాత క్యాప్చా నమోదు చేసి.. ఆధార్ కార్డు వివరాలు ఎంటర్ చేస్తే.. ఓటీపీ వస్తుంది. ఈ ఓటీపీని నమోదు చేసి సబ్మిట్ బటన్ నొక్కితే.. డ్రైవింగ్ లైసెన్సు వివరాలు మొబైల్ నంబర్‌తో లింక్ అవుతాయి. ఇలా చేస్తే భవిష్యత్తులో డ్రైవింగ్ లైసెన్స్ రెన్యువల్, రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ బదిలీ సులువుగా ఉంటుందని అధికారులు చెప్తున్నారు

# ఒక నెల ముందే ఇంటర్ పరీక్షలు

విజయవాడ, సెప్టెంబర్ 1,

ఏపీలో ఇంటర్ బోర్డు సంస్కరణలకు సిద్ధపడుతోంది. ముఖ్యంగా పబ్లిక్ పరీక్షల నిర్వహణకు సంబంధించి ప్రణాళిక సిద్ధం చేస్తోంది. పరీక్ష వ్యవస్థలో సమూల మార్పులు తెచ్చేందుకు నిర్ణయించింది. సాధారణంగా ఇంటర్ పరీక్షలు అంటేనే మార్చిలో నిర్వహిస్తూ వస్తుంటారు. కానీ ఈసారి మాత్రం ఫిబ్రవరిలోనే నిర్వహించాలని నిర్ణయించడం విశేషం. సీబీఎస్ఈ తో పాటు స్టేట్ సిలబస్ కు సంబంధించి ఒక నెల ముందుగానే పరీక్షలు నిర్వహించాలని నిర్ణయించడం విశేషం. ఫిబ్రవరిలోనే పరీక్షలు పూర్తిచేసి.. ఏప్రిల్ నుంచి కొత్త అకడమిక్ ఈయర్ ప్రారంభించాలని ఇంటర్ బోర్డు నిర్ణయించింది. ఈ ఏడాది ఏప్రిల్ నెలలోనే తరగతులు ప్రారంభించిన సంగతి తెలిసిందే.పరీక్ష విధానంలో కూడా సమూల మార్పులు తీసుకురానుంది ఇంటర్ బోర్డు. మొదట సైన్స్ విద్యార్థులకు గ్రూప్ సబ్జెక్టులతో పరీక్షలు ప్రారంభం అవుతాయి. రోజుకు ఒక్క సబ్జెక్టు పరీక్ష ఉంటుంది. గతంలో



ఎంపీసీ అభ్యర్థులకు ఏదైనా సబ్జెక్టు పరీక్ష ఉన్నప్పుడు.. అదేరోజు బైపిసి, ఆర్ట్స్ గ్రూపుల వారికి ఇతర సబ్జెక్టులకు పరీక్షలు నిర్వహించేవారు. ఇప్పుడు మాత్రం ఎంపీసీ అభ్యర్థులకు గణితం పరీక్ష ఉంటే.. ఆరోజు ఆ సబ్జెక్టు ఒక్కటే ఉంటుంది. మరోవైపు ఎం బైపీసీ గ్రూపును తీసుకురావడంతో ఎంపీసీ విద్యార్థులు సైతం జీవశాస్త్రం చదివే అవకాశం వచ్చింది. అందుకే ఒకరోజు ఒకే పరీక్ష పెట్టారు. సైన్స్ గ్రూప్ సబ్జెక్టులన్నీ పూర్తయిన తర్వాతే.. చివరిలో లాంగ్వేజ్ సబ్జెక్టులకు సంబంధించి పరీక్షలు ఉంటాయి. అనంతరం ఆర్ట్స్ గ్రూపు పరీక్షలు ప్రారంభం అవుతాయి. అయితే ఫిబ్రవరిలో పబ్లిక్ పరీక్షలు నిర్వహిస్తున్న దృష్ట్యా.. జనవరిలో ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించే అవకాశం ఉంది.ఏపీలో కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత ఇంటర్ బోర్డు సంస్కరణల దిశగా అడుగులు వేసింది. ఈ ఏడాది ఇంటర్ ఫస్టియర్లో అనేక సంస్కరణలు తెచ్చింది. పూర్తిగా ఎన్సీఈఆర్టీ సిలబస్ను అమలు చేశారు. ఎం బైపీసీ, జీవశాస్త్రంతో ఎంపీసీ చదువుకునే అవకాశాన్ని సైతం కల్పించారు. ఆర్ట్స్ విద్యార్థులకు సైతం సైన్స్ సబ్జెక్టులు ఎంచుకునే ఆప్షన్ కూడా ఇచ్చారు. అదే సమయంలో సైన్స్ గ్రూపు విద్యార్థుల సైతం హిస్టరీ, ఎకనామిక్స్, సివిక్స్ వంటి సబ్జెక్టులు ఎంపిక చేసుకునే అవకాశం ఇచ్చారు. మరోవైపు ఇంటర్ ప్రథమ సంవత్సరానికి సంబంధించి ప్రశ్నపత్రాల విధానాన్ని కూడా మార్చారు. ఇప్పుడు పరీక్షలు ముందుగానే నిర్వహించి.. ముందుగానే విద్యా సంవత్సరం ప్రారంభించాలన్న ఆలోచనతో ఉన్నారు. దీనిపై ఇంటర్ బోర్డు ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేసే అవకాశం ఉంది

# ఫ్లోటింగ్ బోట్... డబుల్ డెక్కర్

## 250 రూపాయలకే 24 గంటలు

విశాఖపట్టణం, సెప్టెంబర్ 1,

రాజకీయాల్లో ప్రభుత్వాల పని తీరుపై రకరకాలుగా చర్చ నడుస్తుంటుంది. పాలకుల తీరు, విధానాలపై కూడా ప్రజలు చర్చించుకుంటారు. నేతల సమర్థతపై మాట్లాడుతుంటారు. ఇప్పుడు ఏపీలో అటువంటి చర్చ ఒకటి నడుస్తోంది. విశాఖలో పర్యాటకుల కోసం డబుల్ డెక్కర్ బస్సులను ఏర్పాటు చేసింది ఏపీ పర్యాటక శాఖ. ఈరోజే ఆ బస్సులను ప్రారంభించారు ఏపీ సీఎం చంద్రబాబు. విశాఖ నగరంలో పర్యాటకుల కోసం ప్రత్యేకంగా తిరిగే ఈ డబుల్ డెక్కర్ బస్సుల్లో.. 24 గంటల ప్రయాణానికి కేవలం 250 రూపాయల టికెట్ నిర్ధారించారు. అయితే రోజంతా ఈ డబుల్ డెక్కర్ లో ప్రయాణానికి తొలుత 500 రూపాయలుగా పర్యాటకశాఖ టికెట్ ధరగా నిర్ణయించింది. కానీ చంద్రబాబు ప్రారంభోత్సవం చేసిన అనంతరం.. దానిని సగానికి తగ్గించి అందర్నీ ఆశ్చర్యపరిచారు. మిగతా 250 రూపాయల టికెట్ ధరను ప్రభుత్వ భరిస్తుందని.. పర్యాటకులకు రాయితీ కింద అందిస్తామని ప్రకటన చేశారు. ఇదే సమయంలో మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి పర్యాటక విధానం ఒకటి ఎక్కువమంది గుర్తు చేస్తున్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ హయాంలో విశాఖ బీచ్ లో పర్యాటక అభివృద్ధికి సంబంధించిన ఏర్పాట్లు జరిగాయి. ఆర్కే బీచ్ లో సుమారు నాలుగు కోట్ల రూపాయల ఖర్చుతో.. సముద్రపు అలలపై తెలియాడే చిన్న ఫ్లోటింగ్ బ్రిడ్జ ఏర్పాటు చేయించారు. అది తీరం నుంచి సుమారు 100 నుంచి 200 అడుగుల సముద్రంలో నీళ్లపై తెలియాడుతూ ఉంటుంది. అయితే అది మూన్నాళ్ళ ముచ్చటగానే మిగిలింది. ఏర్పాటు చేసిన రెండు రోజులకే ముక్కలు ముక్కలుగా మారింది. వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాన్ని బయటపెట్టింది. కేరళ తీరంలో ఉండే ఈ ఫ్లోటింగ్ బ్రిడ్జ్ ను ఏపీకి పరిచయం చేశారు జగన్. కానీ కేరళలో అలల తాకిడి తక్కువగా ఉంటుంది. అక్కడైతే సరిపోతుంది కానీ విశాఖలో.. అలలు ప్రమాదకరంగా ఉంటాయి. ఓవైపు ఇక్కడి అలలు ప్రమాదకరం అని బోర్డులు ఉండగా.. దాని చెంతనే ఈ ఫ్లోటింగ్ బ్రిడ్జి అప్పట్లో ఏర్పాటు చేయడం కూడా విమర్శలకు తావిచ్చింది. అప్పట్లో ఫ్లోటింగ్ బ్రిడ్జికి ప్రభుత్వం కేటాయించిన నిధులు నీటి పాలయ్యాయి.తాజాగా విశాఖలో పర్యాటక ప్రాంతాలన్నీ కలుపుతూ ఈ డబుల్ డెక్కర్ బస్సులను ఏర్పాటు చేసింది ఏపీ ప్రభుత్వం. విశాఖ ఆర్కే బీచ్ నుంచి భీమిలి బీచ్ వరకు వ్యాపించి ఉంది. దారి పొడవునా ఎన్నెన్నో బీచ్ పార్కులు, వ్యూ పాయింట్స్ ఎన్నో ఉన్నాయి. వాటన్నింటినీ సందర్శించడానికి వీలుగా సీఎం చంద్రబాబు సూచనల మేరకు పర్యాటకశాఖ డబుల్ డెక్కర్ బస్సులను ఏర్పాటు చేసింది. వీటికి వచ్చే ఆదరణబట్టి మరిన్ని బస్సులు ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు చేస్తోంది. విశాఖ ప్రజలతోపాటు ఇతర ప్రాంతాల నుంచి వచ్చే పర్యాటకులకు.. ఈ డబ్బులు డెక్కర్ బస్సుల్లో బీచ్ పార్కులు చూసేందుకు అవకాశం కలుగుతుంది. జగన్ నాలుగు కోట్ల రూపాయలతో ఫ్లోటింగ్ బ్రిడ్జి ఏర్పాటు చేయగా.. రెండు రోజులకే ముక్కలయింది. కానీ చంద్రబాబు అదే నాలుగు కోట్ల రూపాయలతో రెండు డబుల్ డెక్కర్ బస్సులను ప్రయోగాత్మకంగా ప్రవేశపెట్టారు. తొలి రోజే దీనికి విశేష



ఆదరణ లభించింది. అందుకే ఇప్పుడు జగన్ విధానం వర్సెస్ చంద్రబాబు విధానం అన్నట్టు పోటీ నడుస్తోంది. తప్పకుండా డబ్బులు డెక్కర్ వైపే అందరూ మొగ్గు చూపుతారు కూడా. ఎందుకంటే ఫ్లోటింగ్ బ్రిడ్జ్ ఏర్పాటు చేసిన రెండు రోజులకే అది ముక్కలైంది కనుక..విశాఖను పర్యాటకంగా అభివృద్ధి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉంది. ఇప్పటికే అక్కడ పర్యాటక స్థలాలు ఎన్నో ఉన్నాయి. పెద్ద ఎత్తున విశాఖకు పర్యాటకులు వస్తుంటారు. దీంతో వారికి మరింతగా సౌలభ్యత కల్పించేందుకు ఏపీ ప్రభుత్వం నడుం బిగించింది. డబుల్ డెక్కర్ బస్సులను అందుబాటులోకి తెచ్చింది. హాప్ ఆన్ హాప్ ఆఫ్ బస్సుల పేరిట రెండు డబుల్ డెక్కర్ బస్సులు ఏర్పాటు చేయగా.. వాటిని ఈరోజు సీఎం చంద్రబాబు ప్రారంభించారు. అనంతరం ప్రజాప్రతినిధులతో కలిసి ఆ బస్సులోనే ప్రయాణించారు. ఆర్కే బీచ్ నుంచి తొట్లకొండ వరకు 16 కిలోమీటర్ల మేర పర్యాటక ప్రాంతాల్లో ఈ ప్రత్యేక బస్సులు తిరుగుతాయి. ప్రారంభోత్సవం సందర్భంగా ఈ ఎలక్ట్రికల్ డబుల్ డెక్కర్ బస్సుల్లో స్వయంగా సీఎం చంద్రబాబు కొంత దూరం ప్రయాణించారు.

### పర్యాటకుల కోసం ప్రత్యేకంగా..

ప్రత్యేకంగా పర్యాటకుల కోసమే ఈ డబ్బులు డెక్కర్ బస్సులను అందుబాటులోకి తెచ్చారు. 24 గంటలపాటు ఒకే టికెట్టు ప్రయాణించే సౌలభ్యత కల్పించారు టికెట్ చార్జీ 500 రూపాయలుగా నిర్ణయించారు. అయితే అందులో సగం మొత్తాన్ని ప్రభుత్వమే భరించనుంది. కేవలం 250 రూపాయలకే 24 గంటలపాటు ఈ బస్సుల్లో ఉచిత ప్రయాణం చేయవచ్చు అన్నమాట. నిజంగా ఇది పర్యాటకులకు ఒక వరమే. ఇప్పటికే పర్యాటక రంగంలో విప్లవాత్మక మార్పులకు ప్రయత్నిస్తోంది కూటమి ప్రభుత్వం. అందులో భాగంగా విశాఖ నగరాన్ని మరింతగా అభివృద్ధి చేయాలని సంకల్పించింది.

# మరణాల మిస్టరీ... 5 నెలల్లో 30 మంది..

గుంటూరు, సెప్టెంబర్ 1,

గుంటూరు రూరల్ మండలంలోని తురకపాలెం గ్రామాన్ని వరుస మరణాలు భయపెడుతున్నాయి. 5 నెలల వ్యవధిలో సుమారు 30 మంది చనిపోయారు. దీనిపై గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విషయం కాస్త వైద్యాధికారులకు తెలియడంతో.. ప్రస్తుతం వైద్య బృందాలు గ్రామంలో పర్యటిస్తున్నాయి. అలానే ఎపిడిమిక్ బృందంతోపాటు గుంటూరు మెడికల్ కాలేజీకి చెందిన వైద్యబృందం కూడా ప్రస్తుతం గ్రామంలో పర్యటిస్తోంది. మృతి చెందిన వారి ఇళ్లకు వెళ్లిన వైద్య బృందం.. బాధితు కుటుంబ సభ్యుల నుంచి రక్త నమూనాలు సేకరించారు. ఈ మరణాలకు కారణం దోమకాటా.. లేక ఇతర కారణాలు ఏవైనా ఉన్నాయా అనే కోణంలో కూడా పరిశోధిస్తున్నారు. బ్లడ్ టెస్ట్, నీటి పరీక్షల ఫలితాలు వస్తే.. ఈ వరుస మరణాలకు కారణం తెలిసే అవకాశం ఉందని భావిస్తున్నారు.గ్రామస్తులు మాట్లాడుతూ.. అప్పటి వరకు ఆరోగ్యంగా ఉన్న వారు ఉన్నట్లుండి అనారోగ్యానికి గురవుతున్నారు. అలాంటి వారిని ఆస్పత్రులకు తరలించినా ప్రయోజనం లేకుండా పోతుందని బాధిత కుటుంబ సభ్యులు వెల్లడించారు. వరుస మరణాలకు కారణం తెలియక గ్రామాస్తులు భయపడుతున్నారు. అలానే గ్రామస్తులు చనిపోవడానికి కొత్త వైరస్ లేదా బ్యాక్టీరియా కారణమా అనే సందేహాలు వ్యక్తం చేస్తున్నారు.ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ఈ సమస్య మీద దృష్టి సారించింది. సమస్యకు కారణాలు తెలుసుకునేందుకు శుక్ర, శని వారాల్లో.. ఎపిడిమిక్ సెల్ ద్వారా గ్రామంలో సర్వే నిర్వహించారు.


అది ఇంకా కొనసాగుతుంది. మృతి చెందిన వారి కుటుంబ సభ్యులను కలిసి.. ఎలా చనిపోయారు.. మృతి చెందడానికి ముందు వారు ఎదుర్కొన్న అనారోగ్య సమస్యల గురించి పలు ప్రశ్నలు అడిగి వివరాలు తెలుసుకుంటున్నారు. ముందస్తు జాగ్రత్తగా వ్యాధి అనుమానిత కుటుంబ సభ్యుల నుంచి రక్తనమూనాలు సేకరించి ల్యాబ్‌కు పంపారు. అలానే గ్రామంలో మంచినీటి నమూనాలను కూడా సేకరించి టెస్ట్ చేస్తున్నారు.చనిపోయిన వారిలో కొందరు దోమ కాటు వల్ల అనారోగ్యం బారిన పడ్డారని బాధిత కుటుంబ సభ్యుల తెలిపారు. దోమ కుట్టిన దగ్గర బొబ్బలు వచ్చాయని... అనంతరం వారు చనిపోయారని తెలిపారు. అలానే చనిపోయిన వారిలో కొందరికి చీప్ లిక్కర్ అలవాటు కూడా ఉందని తేలిసింది. చనిపోయిన వారిలో ఎవరి మీద అయిన దీని ప్రభావం ఏమైనా ఉందా అనే అంశాన్ని నిర్ధారించాల్సి ఉంది. అయితే మరణాలకు వైరస్, బ్యాక్టీరియా జ్వరాలు కారణం కాదని వైద్య బృందాలు తమ ప్రాథమిక పరిశీలనలో వెల్లడైనట్లు తెలిసింది.చనిపోయిన వారిలో పురుషులే అధికంగా ఉన్నారని తెలిపారు. ఇక వీరిలో 65 ఏళ్లు పైబడిన వారు ఆరుగురు ఉండగా.. మిగతా వారంతా 60 ఏళ్ల లోపే వారని తెలిపారు. ఈ మరణాలకు జీవనశైలి వ్యాధులు కూడా కారణమని కొందరు నిపుణుల అభిప్రాయపడుతున్నారు. అయితే ఈ మరణాల మిస్టరీకి అసలైన కారణాలు ఏమిటో తెలియాల్సి ఉంది. రెండు రోజుల్లో రక్తనమూనాలు, నీటి నమూనాల పరీక్ష ఫలితాలు వైద్య ఆరోగ్య శాఖకు అందుతాయని తెలిసింది. ఇవి వస్తేనే మరణాల మిస్టరీ వీడేందుకు అవకాశం ఉంది అంటున్నారు.

# మన సీఎం కోసం తహ తహ...

## చంద్రన్నలో ఎంత మార్పు..

తిరుపతి, సెప్టెంబర్ 1,

సాధారణంగా రాజకీయాల్లో కొత్త ట్రెండ్ కనిపిస్తోంది. సోషల్ మీడియా వచ్చాక నేతలు ప్రజలతో మమేకమైన తీరుపై తెగ ప్రచారం నడుస్తోంది. వైసిపి హయాంలో ఐపాక్ స్క్రిప్ట్ ప్రకారం నటీనటులు వచ్చేవారు. జగన్ పర్యటనల సమయంలో ఎలివేషన్ ఇచ్చేవారు. అయితే మొన్నటి జగన్ జైలు సందర్శన సమయంలో.. ఓ పదేళ్ల లోపు బాలిక అద్భుతంగా నటించడం.. తరువాత అది ఐ ప్యాక్ స్క్రిప్ట అని తేలడం కూడా వైసీపీని మరింత పలుచన చేసింది. ఇటీవల ఓ దివ్యాంగుడు మాదిరిగా వైసీపీ కార్యకర్త పింఛన్ తొలగించారంటూ చెప్పడం.. ఆయన దివ్యాంగుడు కాదని తేలడం కూడా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి నష్టం చేసింది. తద్వారా గతంలో జగన్ ప్రజలతో మమేకం సమయంలో కూడా ఫేక్ అని అందరూ భావిస్తున్నారు. అయితే ఏపీ సీఎం చంద్రబాబు మాత్రం అందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నారు. సామాన్య జనాలతో ఆయన మమేకం అవుతున్న తీరు మాత్రం ఆకట్టుకుంటోంది. ఎక్కడ ఫేక్ అని అనిపించేలా.. నిరూపించే పరిస్థితి లేకుండా సామాన్యులతో.. తనదైన సహజ రీతులతోనే చంద్రబాబు మమేకం అవుతున్నారు. చంద్రబాబు ఇప్పుడు సోషల్ మీడియాలో సైతం ఎలివేట్ అవుతూ వస్తున్నారు. 2014లో అధికారంలోకి వచ్చింది తెలుగుదేశం పార్టీనవ్యాంధ్రప్రదేశ్ కు తొలి ముఖ్యమంత్రిగా ఆయన బాధ్యతలు స్వీకరించారు. ప్రజల మధ్య



ఎక్కువగా తిరిగారు. కానీ భద్రతాపరమైన కారణాలు, పాలనాపరమైన ఒత్తిడి నేపథ్యంలో ఆయన ఎక్కడికి వెళ్లినా.. తన పనులు చూసుకుని వెనుతిరిగేవారు. ప్రజలతో మాట్లాడే వారు కానీ.. అంతగా ఇంటరాక్షన్ కాలేకపోయేవారు. అయితే గత ఐదేళ్లలో జగన్మోహన్ రెడ్డి ప్రజలతో మమేకమయ్యేందుకు ప్రయత్నించారు. కానీ అదంతా కృత్రిమ మేనని విమర్శలు వచ్చాయి. ఒకటి రెండు ఘటనలు కూడా వెలుగులోకి రావడంతో అది నిజమేనని ఎక్కువమంది నమ్ముతున్నారు.అయితే అత్యంత క్లిష్ట పరిస్థితుల్లో ఘన విజయం సాధించారు చంద్రబాబుగత అనుభవాల దృష్ట్యా ప్రజలతో మమేకం అయ్యేందుకు ప్రయత్నిస్తున్నారు. వారితో కలిసి.. వారి పక్కనే కూర్చుని.. వారితో ముచ్చటించేందుకు ప్రయత్నిస్తున్నారు. అది కూడా చాలా చనువుగా ఉంటున్నారు. మన సీఎం అనుకునే స్థాయిలో అందరితో మమేకం అవుతున్నారు. ప్రతి నెల పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని.. పేదల ఇంట ఎక్కువగా గడుపుతున్నారు. వారి కష్ట సుఖాలను తెలుసుకుంటున్నారు. జిల్లాల సందర్శనకు వెళ్ళినప్పుడు ప్రైవేటు ఆటోలు, ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించి తోటి ప్రయాణికులతో ముచ్చటిస్తున్నారు. అయితే ఈ విషయంలో చంద్రబాబు మారిన తీరు చూస్తుంటే ప్రతి ఒక్కరికి ముచ్చట వేస్తోంది. తమ కుటుంబ సభ్యుడని భావన వచ్చేలా చేస్తోంది.గతంలోనే కుప్పంకు కృష్ణా జలాలను తీసుకెళ్లే ప్రయత్నం చేశారు చంద్రబాబు. అయితే దానిని కొనసాగిస్తే చంద్రబాబుకు క్రెడిట్ దక్కుతుందని భావించారు జగన్మోహన్ రెడ్డి. ఆ ఈర్షతోనే ప్రాజెక్టును పక్కన పెట్టేశారు. కర్నూలుకి న్యాయ రాజధాని పేరుతో ఓట్లు దండుకునేందుకు సిద్ధపడ్డారు. కానీ ఆ ఒక్క ప్రాజెక్టు పూర్తి చేస్తే సీమ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి పోవచ్చు అన్న ఆలోచన చేయలేకపోయారు. వై నాట్ కుప్పం అంటూ చంద్రబాబు రాజకీయ పతనానికి పరితపించారే తప్ప.. వారికి నీరు ఇచ్చి ప్రజల అభిమానాన్ని పొందవచ్చు అన్న ఆలోచన చేయలేకపోయారు జగన్మోహన్ రెడ్డి. కేవలం ఈర్ష్య అనే అంశం జగన్మోహన్ రెడ్డికి ఆ పని చేయనివ్వలేదుఇప్పుడు చంద్రబాబుగురించి ఆలోచన చేస్తున్నారు రాయలసీమ ప్రజలు. ఎందుకంటే శ్రీశైలం నుంచి 700 కిలోమీటర్ల దూరం ప్రయాణించి.. కృష్ణా జలాలు శుక్రవారం కుప్పం కు చేరుకున్నాయి. దశాబ్దాలుగా కృష్ణమ్మ కోసం ఎదురుచూస్తున్న రాయలసీమ ప్రజలు ఈ దృశ్యాన్ని చూసి పులకించుకుపోయారు. తమ ఊర్ల మధ్య నుంచి కాలువలో మారుతున్న కృష్ణానది జలాలను చూసి ఆనందంతో పరవశించిపోయారు. రాయలసీమ జిల్లాల్లో టిడిపి కూటమి పార్టీల కార్యకర్తల సందరికి అవధులు లేకుండా పోయాయి. ఈ ఒక్క ప్రాజెక్టు ద్వారా రాయలసీమలో ఆరు లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుంది. పది లక్షల మందికి తాగునీరు కూడా అందనుంది ఈ ప్రాజెక్టు ద్వారా.. ఒకవైపు తెలంగాణ నుంచి అభ్యంతరాలు, మరోవైపు జగన్ ఈర్ష్య.. ఇవన్నీ చంద్రబాబులో పట్టుదల పెంచాయి. ఆయనకు ఎనలేని గుర్తింపు తీసుకొచ్చేలా చేశాయి.

## జిరాక్స్ కాపీలడిగారు.. చెత్తలో పడేసారు

డోర్నకల్: మహబూబాద్ జిల్లా,డోర్నకల్ నియోజకవర్గం,మరిపెడ మండల కేంద్రంలో యూరియా కోసం వచ్చిన రైతులకు తీవ్ర అవమానం జరిగింది. అధికారులు యూరియా ఇస్తామని చెప్పి రైతుల దగ్గర ఆధార్,పట్టాదారు పాస్ పుస్తకాల జిరాక్సులు తీసుకున్నారు. యూరియా ఇవ్వకుండా తీసుకున్న జిరాక్సులను చిత్తు కాగితాల్లాగా బయట పడేసారు. చేసేదేమిలేక అధికారులు నిర్లక్ష్యంగా బయట పడేసిన కాగితాల్లో తమ జిరాక్స్ కాపీలను రైతులు వెతుక్కున్నారు. యూరియా ఇవ్వకుండా,తీసుకున్న జిరాక్సులను బయట పడేసి రైతులను అవమానపరుస్తారా అంటూ తీవ్ర ఆగ్రహవేశాలతో రైతులు రగిలిపోయారు. అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు.

## నిమజ్జనంలో అపశృతి..ఒకరు మృతి

పాడేరు పాడేరు మండలం చింతలవీధి జంక్షన్ వద్ద ఆదివారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. గ్రామంలోని వినాయకుని నిమజ్జనం కోసం స్థానికులు ఊరేగింపుగా వెళ్తుండగా అతి వేగంగా వచ్చిన స్కార్పియో వారి పైనుంచి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో సీతారామ్ అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. మరో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉందని స్థానికులు తెలిపారు. పోలీసులు ఘటనా స్థలికి చేరుకొని పరిశీలిస్తున్నారు.

## టాస్క్ రీజనల్ సెంటర్ లో పలు టెక్నికల్ కోర్సులకు ఉచిత శిక్షణ

– డిగ్రీ పాసైన అభ్యర్థులు ఈ నెల 2 లోపు రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

– టాస్క్ రీజినల్ సెంటర్ ఇంచార్జీ టీ.కౌసల్య

పెద్దపల్లి

టాస్క్ రీజనల్ సెంటర్లో పలు టెక్నికల్ కోర్సులకు శిక్షణ అందిస్తున్నామని టాస్క్ రీజినల్ సెంటర్ ఇంచార్జీ టి.కౌసల్య తెలిపారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని పాత ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణంలో ఉన్న టాస్క్ రీజనల్ సెంటర్ లో పలు టెక్నికల్ కోర్సులకు ఉచితంగా శిక్షణ అందిస్తున్నామని తెలిపారు. జావా వెబ్ డెవలప్మెంట్ పైతాన్ సి ,సి ++ ,హెచ్ టి ఎం ఎల్ , సి ఎస్ ఎస్ ,జావా స్క్రిప్ట్, టాలీ విత్ జిఎస్టి, ఆప్టిట్యూడ్ రీజనింగ్ సాఫ్ట్ స్కిల్స్ పై కోచింగ్ అందిస్తామని అన్నారు. జి ల్లాలో ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణత సాధించిన ఆసక్తి గల నిరుద్యోగ యువతీ, యువకు లు సెప్టెంబర్ 2 లోపు టాస్క్ సెంటర్ లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, ఇక్కడ శిక్షణ పొందిన అభ్యర్థులకు మంచి ప్యాకేజీలతో ఉపాధి అవకాశా లు లభిస్తున్నాయని నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాలని ఆమె తెలిపారు. మరిన్ని వివరాలకు 9059506807 నెంబర్ లో సంప్రదించాలన్నారు.

# 14 క్వాడ్ సమావేశానికి దూరంగా ట్రంప్

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 1,

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఈ సంవత్సరం చివరలో భారతదేశంలో జరగాల్సిన క్వాడ్ సదస్సుకు హాజరు కావడం లేదని ది న్యూయార్క్ టైమ్స్ నివేదించింది. గత కొన్ని నెలలుగా ట్రంప్‌నకు, భారత ప్రధాని నరేంద్ర మోదీకి మధ్య సంబంధాలు క్షీణించాయని ఈ నివేదికలో పేర్కొన్నారు. ముఖ్యంగా ట్రంప్ 2025లో భారత పర్యటనకు వెళ్తానని చెప్పినప్పటికీ.. తాజాగా వాటిని విరమించుకున్నారని పేర్కొంది. అయితే రెండు దేశాల నుంచి ఇందుకు సంబంధించి ఎలాంటి అధికారిక ప్రకటనా రాలేదు.ట్రంప్ రెండోసారి అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేసిన ఒక్క రోజు తర్వాతనే క్వాడ్ విదేశాంగ మంత్రులతో సమావేశం నిర్వహిచారు. ఇందుకు మోదీ కూడా హాజరయ్యారు. అయితే ఇక ఈ ఏడాది చివరలోనూ భారత్‌లో క్వాడ్ సదస్సు జరగాల్సి ఉంది. ఇందుకు ట్రంప్ హాజరు కాబోతున్నట్లు గతంలోనే ప్రకటించారు. కానీ తాజాగా ఆయన ఈ సమావేశానికి డుమ్మా కొట్టబోతున్నట్లు తెలుస్తోంది. ఇందుకు ట్రంప్, మోదీల మధ్య సంబంధాలు దెబ్బతినడమే కారణం అని నివేదిక వెల్లడించింది. ముఖ్యంగా భారత్–పాకిస్థాన్ మధ్య మే నెలలో జరిగి నాలుగు రోజుల ఘర్షణను తానే ఆపానని ట్రంప్ పలుమార్లు ప్రకటించారు. ఈ వాదనలను ఢిల్లీ తీవ్రంగా ఖండించింది. భారత్–పాక్ కాల్పుల విరమణ ఒప్పందంలో మూడో దేశం పాత్ర లేదని తేల్చి చెప్పింది.కానీ ట్రంప్ మాత్రం దాదాపు 40 సార్లకు పైనే తాను యుద్ధాన్ని ఆపినట్లు ప్రకటించారు. ట్రంప్ చేస్తున్న ఈ వ్యాఖ్యలపై మోదీ సహనం కోల్పోతున్నట్లు నివేదిక వివరించింది. అలాగే ట్రంప్ చేసిన ఈ వ్యాఖ్యలపై మోదీ స్పందించకపోవడం, అందులోనూ నోబెల్ శాంతి బహుమతికి చతన పేరును నామినేట్ చేయకపోవడంతో మోదీపై కోపం పెంచుకున్నారని కూడా చెప్పింది. ట్రంప్ మొదటి సారి అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహించినప్పుడు మోదీతో స్నేహం బలంగా ఉందని.. కానీ ఇప్పుడు మాత్రం ఆ బంధం పూర్తిగా క్షీణించిందని తెలిపింది. ముఖ్యంగా సుంకాల విషయంలో కూడా ట్రంప్ భారత్‌పై పక్షపాతం చూపిస్తుండడంతో.. ఆయనకు ముఖం చెల్లడం లేదని అంతా భావిస్తున్నారు.కెనడాలో జరిగిన ఉ7 సదస్సుకు హాజరై తిరిగి వస్తున్నప్పుడు ట్రంప్.. ప్రధాని మోదీతో 35 నిమిషాల పాటు ఫోన్‌లో మాట్లాడారు. ఈ సదస్సుకు మోదీ కూడా హాజరయ్యారు. ఈ ఇద్దరు నాయకులు సదస్సులో నేరుగా కలుసుకోవాల్సి ఉండగా.. ట్రంప్ ముందుగానే వెళ్లిపోవడంతో.. మోదీ ఆయనతో ఫోన్‌లో మాట్లాడారు. ఆ కాల్‌లో ట్రంప్, వాషింగ్టన్‌లో ఆగి వెళ్లాలని మోదీని కోరారు. కానీ మోదీ క్రొయేషియాకు షెడ్యూల్ చేసిన పర్యటన



ఉన్నందున ఆ అభ్యర్థనను తిరస్కరించారు. ఇక ఆ తర్వాత నుంచి అమెరికా భారత్‌పై సుంకాల విషయంలో గొడవ చేస్తూనే వచ్చింది. చివరకు 50 శాతం సుంకాలు విధించి కక్ష్య సాధిస్తోంది. అలాగే నాలుగు రోజుల క్రితం ట్రంప్ మోదీకి నాలుగు సార్లు ఫోన్ చేయగా.. లిఫ్ట్ చేయడం లేదంటూ వార్తలు వచ్చాయి. దీంతో కూడా ట్రంప్ ముఖం మార్చుకున్నట్లు తెలుస్తోంది. ఈ సమస్యలన్నింటితో భారత్‌తో బంధం క్షీణించగా.. ట్రంప్ ఇండియాకు రావడానికి ఇష్టపడడం లేదని నివేదిక వివరించింది.

# డ్రైవింగ్ సమయంలో సెల్ ఫోన్ నిషేధం



హైదరాబాద్, సెప్టెంబర్ 1, (న్యూస్ పల్స్) ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చడం ప్రధాన లక్ష్యంగా, ఆర్టీసీ సంస్థ నూతన చర్యలు చేపడుతోంది. డ్రైవర్లు సెల్‌ఫోన్ వాడకంతో ప్రమాదాలు సంభవిస్తున్న ఘటనలను దృష్టిలో ఉంచుకుని, వాటిని నిరోధించేందుకు సంస్థ కఠిన నిర్ణయం తీసుకుంది. ఈ క్రమంలో విధుల్లో ఉన్న ఆర్టీసీ డ్రైవర్లు సెల్‌ఫోన్‌ను వాడకూడదని ఆదేశాలు జారీ చేసింది. తాజా నిబంధనలు రాష్ట్రవ్యాప్తంగా నేటి నుంచి అమలులోకి రానున్నాయి. ప్రాథమికంగా, రాష్ట్రంలోని 11 రీజియన్లలో ఒక్కో డిపోను పైలట్ ప్రాజెక్ట్ కింద ఎంపిక చేశారు. ప్రాజెక్ట్ ఫలితాల ఆధారంగా, దశల వారీగా మిగిలిన అన్ని డిపోల్లో డ్రైవర్లకు సెల్‌ఫోన్ వాడకంపై నిషేధం అమలు చేయనున్నారు. డ్రైవర్ విధుల్లో చేరేముందు, తన సెల్‌ఫోన్‌ను స్విచ్ ఆఫ్ చేసి, డిపోలోని సెక్యూరిటీ అధికారికి ఆఫీస్ వద్ద డిపాజిట్ చేయాలి. విధులు ముగిసిన తర్వాత మాత్రమే తిరిగి తీసుకోవాల్సి ఉంటుంది. అత్యవసర సందర్భాల్లో డ్రైవర్‌ను సంప్రదిం చడానికి, ప్రతి డిపోలో ప్రత్యేక సెల్‌ఫోన్ నంబర్‌ను ఏర్పాటు చేస్తారు. ఆ నంబరుకు కాల్ చేసి సమాచారం అందిస్తే, సంబంధిత బస్సు కండక్టర్ ద్వారా డ్రైవర్‌తో సంప్రదించే వీలుంటుంది. ఉట్నూర్ (ఆదిలాబాద్), కామారెడ్డి (నిజామాబాద్), జగిత్యాల (కరీంనగర్), పరకాల (వరంగల్) ఖమ్మం (ఖమ్మం), కూకట్‌పల్లి (సికింద్రాబాద్), ఫరూక్‌నగర్ (హైదరాబాద్), వికారాబాద్ (రంగారెడ్డి), కొల్లాపూర్ (మహబూబ్‌నగర్), సంగారెడ్డి (మెదక్), మిర్యాలగూడ (నల్గొండ).

## 2050 నాటికి మరింత గ్రేటర్‌గా హైదరాబాద్

హైదరాబాద్, సెప్టెంబర్ 1,
హైదరాబాద్ భవిష్యత్ వృద్ధిని దృష్టిలో పెట్టుకొని.. దాదాపు 30 వేల ఎకరాల భూమి అవసరమని హెచ్ఎండీఏ కమిషనర్, హైదరాబాద్ గ్రోత్ కారిడార్ లిమిటెడ్ ఎండీ సర్ఫరాజ్ అహ్మద్ ఇటీవల వెల్లడించారు. ఆయన ఢిల్లీలో జరిగిన నరెడ్కో సదస్సులో మాట్లాడుతూ.. నగరాన్ని దీర్ఘకాలికంగా విస్తరించేందుకు పక్కా ప్రణాళికలతో ముందుకు వెళున్నామని వివరించారు. మాస్టర్ ప్లాన్?2050 రూపకల్పన ప్రస్తుతం జరుగుతోందని.. ఇందులో నగర అభివృద్ధి, పారిశ్రామిక జోన్లు, నివాస అవసరాలు, రవాణా సదుపాయాలు అన్నీ సమగ్రంగా చేర్చుతున్నట్లు ఆయన తెలిపారు. తొలి దశలోనే వెయ్యి ఎకరాల భూసేకరణ అవసరమని.. ఇప్పటికే సంబంధిత నోటిఫికేషన్లు జారీ చేశామని చెప్పారు. హైదరాబాద్ రవాణా వ్యవస్థను మరింత సులభతరం చేసేందుకు రీజినల్ రింగ్ రోడ్డు అత్యంత కీలకం కానుంది. ఇది 350 కిలోమీటర్ల పరిధిలో నిర్మించబడి, ఎన్‌హెచ్‌లను అనుసంధానించి, బయటి జిల్లాలకు వేగవంతమైన రాకపోకలు కల్పిస్తుంది. ఈ రోడ్డు పూర్తయితే రాజధాని నగరంపై ఉన్న ట్రాఫిక్ ఒత్తిడి తగ్గడమే కాకుండా, పరిశ్రమల స్థాపన, గోదాములు, లాజిస్టిక్స్ హబ్‌ల అభివృద్ధికి పెద్ద ఊతమిస్తుంది. మల్టీమోడల్ ట్రాన్స్‌పోర్ట్ సిస్టమ్‌తో ఈ ప్రాజెక్ట్ సమన్వయం చేయబడుతుందని అధికారులు చెబుతున్నారు. హైదరాబాద్ ఇప్పటికే ఐటీ హబ్‌గా గ్లోబల్ స్థాయిలో గుర్తింపు పొందిన విషయం తెలిసిందే. అయితే ఈ వృద్ధి మరింత విస్తరించేందుకు 'ఫోర్త్ సిటీ'(ఫ్యూచర్ సిటీ) అనే కాన్సెప్ట్‌పై ప్రభుత్వం దృష్టి సారించింది. ఇప్పటి వరకు హైదరాబాద్ పరిధిలో హైటెక్ సిటీ, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, ఫార్మా సిటీ ప్రధాన కేంద్రాలుగా ఉన్నాయి. ఇకపై ఫోర్త్ సిటీ రూపకల్పన ద్వారా ఐటీ, బయోటెక్, ఎడ్యుకేషన్, స్టార్ట్-అప్ లాబ్‌లు, గ్రీన్ ఎనర్జీ హబ్‌లను ఒకేచోట కలిపే ప్రణాళిక ఉందని సమాచారం. ఇది పూర్తయితే.. లక్షలాది ఉద్యోగ అవకాశాలు సృష్టించబడటమే కాకుండా.. హైదరాబాద్‌ను సస్టైనబుల్ స్మార్ట్ సిటీ మోడల్గా నిలబెట్టనుంది. హైదరాబాద్ విస్తరణలో రోడ్లతో పాటు పర్యావరణ పరిరక్షణ, తాగునీరు, డ్రైనేజీ వ్యవస్థ, మెట్రో కనెక్టివిటీ కూడా మాస్టర్ ప్లాన్‌లో భాగమని అధికారులు పేర్కొన్నారు. భవిష్యత్తులో జనాభా పెరుగుదలను దృష్టిలో పెట్టుకొని, ఆధునిక పార్కులు, ఆవాస సముదాయాలు, పారిశ్రామిక హబ్‌లు, విద్యా సంస్థలు సమన్వయంతో ఏర్పాటు చేయనున్నారు.

## కోర్టు మెట్లెక్కిన కార్పొరేషన్

ఖమ్మం, సెప్టెంబర్ 1,
:భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం కార్పొరేషన్ వివాదం కోర్టు మెట్లెక్కింది. గిరిజన చట్టాలను, రాజ్యాంగాన్ని అతిక్రమించి ఏకపక్షంగా పాల్వంచ మున్సిపా లిటీ, కొత్తగూడెం మున్సిపాలిటీ, సుజాతనగర్ మండలంలోని 7పంచాయతీలను విలీ నం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం కొత్తగూడెం ము న్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటు చేస్తూ జీవో జారీ చేశారుదీంతో సమస్యలు సందేహాలు తీర్చకుండా కార్పొరేషన్ ఏర్పాటు పై ఉత్కం ఠ నెలకొంది. ఒకవైపు గత 25 సంవత్సరాలుగా ఏజెన్సీ వివాదంతో పాల్వంచ మున్సి పాలిటీకి ఎన్నికలు నిలిచిపోయాయి. మరోవైపు పూర్తిస్థాయిలో అర్బన్ స్వభావం రానే సుజాతనగర్ మండలాన్ని కార్పొరేషన్ లో కలపడం, ఆ ప్రాంత ప్రజలపై పన్నుల భా రం మోపడమే తప్ప మరొకటి కాదని రాజకీయ విశ్లేషకులు వాదించారు. భౌగోళికంగా చూస్తే పాల్వంచ పట్టణాన్ని ఆనుకొని ఉన్న కేశం పెట్రోల్ బంకు నుంచి కొత్తగూడెంలోని మొర్రేడు బ్రిడ్జి వరకు లక్ష్మీదేవి పల్లి మండల పరిధిలో ఇరువైపులా రిజర్వ్‌ఫారెస్ట్ ఉండ టం.
ఆ ప్రాంతమంతా ఏజెన్సీ పరిధిలో ఉంది. ఆ తర్వాత కొత్తగూడెం మొర్రేడు బ్రిడ్జి అవతలి వైపు నుంచి పోస్ట్ ఆఫీస్ సెంటర్ వరకు కొత్తగూడెం మున్సిపాలిటీగా, పోస్ట్ ఆఫీస్ సెంట ర్ దాటిన తర్వాత చుంచుపల్లి మండ లం ప్రారంభమవుతుంది.
ఆ తర్వాత సుజాతనగర్ మండలం లోని సుజాతనగర్ లక్ష్మీదేవి పల్లి మంగపేట తదితర ఏడు పం చాయతీలతో కార్పొరేషన్ ఏర్పాటు కావడం ఏజెన్సీ చట్టాలు అడ్డంకుగా ఉంటాయని నిపుణులు హెచ్చరించారు. వివా దం కోర్టుకు చేరితే పాల్వంచ ము న్సిపాలిటీకి ఎన్నికలు ఎలా దూరమయ్యాయి, కొత్తగూడెం మున్సిపాలిటీకి అదే పరిస్థితి ఉత్పన్నమవుతుందని అభిప్రా యం వ్యక్తం చేశారు. అనుకున్న ప్రకారమే గిరిజన సంఘాల ద్వారా వ్యవహారం కోర్టు కు చేరుతుందని భావించిన తరుణంలో తా జాగా కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ గా మారుస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో విడుదల చేయటం చట్ట విరుద్ధమని, తక్షణమే నిలిపివేయాలంటూ పాల్వంచకు చెందిన ప్ర ముఖ న్యాయవాది సామాజిక కార్యకర్త జె శివరాం ప్రసాద్ హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్) దాఖలు చేశారు. కొత్తగూడెం కార్పొరేషన్ లో ప్రధానంగా గిరిజన, గ్రామీణ ప్రాంతాల చేర్చడంతో స్థానిక గ్రామస్తులు రాజ్యాంగ, జీవనోపాధి హక్కులను కోల్పోతారని పేర్కొన్నారు. విలీనం రా జ్యాంగ ఉల్లంఘన, చట్ట విరుద్ధం ఏకపక్షం అన్నారు. 74వ రాజ్యాంగ సవరణ వర్తించని షెడ్యూల్ ప్రాంతాలు కూడా విలీనంలో ఉన్నాయని వివరించారు. రాజ్యాంగంలోని ఐదవ షెడ్యూల్ పంచాయతీ చట్టం 1996 తో పాటు గిరిజనుల హక్కులను పరిరక్షించే అనేక సుప్రీంకోర్టు తీర్పులను ఉల్లంఘిస్తుందని వాదించారు. విలీనం ముందు గ్రామ సభలతో ముందస్తు సంప్రదింపులు నిర్వహించలేదని ప్రజల అభ్యంతరాలను కోరలే దని సహజ న్యాయ సూత్రాలను ఉల్లంఘించారని కోర్టుకు నివేదించారు. రిజిస్ట్రీ లేవ నెత్తిన అభ్యంతరాలను తోసిపుచ్చుతూ పి ల్కు నెంబర్ కేటాయించాలని ఆదేశించారు. దీంతో కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ వివాదం కోర్టు పరిధిలో చేరింది. ఫలితంగా పాల్వంచతో పాటు కొత్తగూడ మున్సిపాలిటీకి, సుజాతనగర్ మండలంలోని ఏడు పంచాయతీలకు ఎన్నికలు దూరమయ్యే ప్రమాదం పొంచి ఉంది. ఈ అంశాన్ని విజ య క్రాంతి ఆనాడే వెలుగులోకి తెచ్చింది.

# జాతీయ రాజకీయాల్లోకి జనసేన



విజయవాడ సెప్టెంబర్ 1,
ఈమధ్య కాలం లో పవన్ కళ్యాణ్ ఎక్కువగా నేషనల్ సమస్యలపై మాట్లాడడం మనం గమనిస్తూనే ఉన్నాం. మన రాష్ట్రంలో ఇప్పుడు సనాతన ధర్మం అంశం గురించి ఇంతమంది సీరియస్ గా చర్చించుకుంటున్నారంటే అందుకు కారణం పవన్ కళ్యాణే. ఈ అంశం ఆయనకు బోలెడంత పాజిటివిటీ తో పాటు, భారీ నెగిటివిటీ ని కూడా తెచ్చిపెట్టింది. అవసరమా మనకి ఇలాంటి సున్నితమైన అంశాల గురించి మాట్లాడుకోవడం అంటూ పవన్ కళ్యాణ్ అభిమానులకు కూడా ఎన్నోసార్లు అనిపించిన సందర్భాలు ఉన్నాయి. ఇది కాసేపు పక్కన పెడితే మహారాష్ట్ర ఎన్నికల ప్రచారం లో ఆయన బీజేపీ పార్టీ కి ఏ రేంజ్ లో ప్రచారం చేసాడో మనమంతా చూసాము. వచ్చే ఏడాది తమిళనాడు లో జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో కూడా ఆయన బీజేపీ తరుపున ప్రచారం చేయ-ంబోతున్నాడు. ఇవన్నీ చూస్తుంటే పవన్ కళ్యాణ్ జాతీయ రాజకీయాలపై ఈమధ్య ఆసక్తి కలిగినట్టు ఉంది, త్వరలోనే కేంద్ర క్యాబినెట్ లోకి ఆయన అడుగుపెట్టే ఆలోచనలో ఉన్నాడా అనే సందేహాలు వ్యక్తం చేస్తూ గతం లో కొంతమంది విశ్లేషకులు కామెంట్స్ చేశారు. జనసేన పార్టీ ఇంకా తెలుగు రాష్ట్రాల్లోనే పూర్తిగా విస్తరించలేదు. టీడీపీ, వైసీపీ పార్టీలకు ఉన్నట్టుగా క్షేత్రస్థాయిలో జనసేన కి బలమైన నిర్మాణం ఇంకా జరగలేదు, ఇక్కడే పార్టీ పరిస్థితి ఇలా ఉంటే, ఇక నేషనల్ పాలిటిక్స్ వైపు ఆలోచించడం ఏంటి?, ఇవన్నీ కేవలం పుకార్లు మాత్రమే, ఔఆం లో ఉన్నాడు కాబట్టి ఃఏఖ కి ఇతర రాష్ట్రాల్లో ప్రచారం చేసి ఉంటాడు. అంతకు మించి ఏమి లేదంటూ సోషల్ మీడియా లో పవన్ కళ్యాణ్ అభిమానులు అభిప్రాయపడ్డారు. అయితే నిన్న పవన్ కళ్యాణ్ వైజాగ్ లో తన పార్టీ కార్యకర్తలను ఉద్దేశిస్తూ దిశా నిర్దేశం చేసాడు. మూడు రోజుల పాటు పాటు సాగిన ఈ సమావేశాలు నిన్నటి భారీ బహిరంగ సభతో ముగిసింది. రాబోయే రోజుల్లో జనసేన పార్టీ ని ఎలా బలోపేతం చెయ్యాలి అనే దానిపై ఆయన తన కార్యకర్తలకు కీలకంగా సందేశం అందించాడు. సభ్యత్వం ఉన్న కొంతమంది కీలకమైన కార్యకర్తలకు నేరుగా జనసేన పార్టీ పెద్దనాయకులతో అందుబాటులోకి ఉండే వ్యవస్థ ని తీసుకొని రాబోతున్నట్టుగా ఆయన చెప్పుకొచ్చాడు. ఇక ఆ తర్వాత భవిష్యత్తులో జనసేన పార్టీ ఎలా ఎదగబోతుందో చెప్తూ, చాలా మంది ఇతర రాష్ట్రాలకు సంబందించిన వాళ్ళు నన్ను కలిసి పార్టీలో చేరుతామని, సభ్యత్వం తీసుకుంటామని చెప్పారని, కానీ కేవలం పార్టీ లో చేరడం మాత్రమే కాదు, సమస్యలపై బలంగా జనం లో నిలబడి పోరాడే శక్తి ఇతర రాష్ట్రాల్లో నన్ను అభిమానించే అభిమానుల్లో వచ్చిన రోజు కచ్చితంగా జనసేన పార్టీ గుర్తిస్తుందని, జాతీయ రాజకీయాల వైపు అప్పుడు మాత్రమే ఆలోచిస్తుందని ఆయన చెప్పుకొచ్చాడు. పవన్ కళ్యాణ్ మాట్లాడిన ఈ మాటలను చూస్తుంటే, నేషనల్ లెవెల్ లో జనసేన పార్టీ ని తీసుకెళ్లాలి అనే ఆలోచన ఆయన లో కూడా ఉన్నట్లు తెలుస్తుంది. కానీ అందుకు చాలా సమయం ఉంది. బహుశా మరో దశాబ్దం సమయం పట్టొచ్చు అంటూ సోషల్ మీడియా లో నెటిజన్స్ మాట్లాడుకుంటున్నారు.

# కూటమికి కేజ్రీవాల్ షాక్...



న్యూఢిల్లీ, సెప్టెంబర్ 1,
బీహార్ రాష్ట్రానికి జరిగే శాసనసభ ఎన్నికలు దేశ రాజకీయాలను ప్రభావితం చేస్తున్నాయి. ఈ ఎన్నికలు అన్ని రాజకీయ పార్టీలకు అత్యంత ముఖ్యంగా మారిపోయాయి. కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ ఏకంగా బీహార్ లో తిష్ట వేశారు. ఆయన అక్కడ తన సోదరి ప్రియాంక గాంధీ తో కలిసి ప్రదర్శనలు నిర్వహిస్తున్నారు.. ప్రధానమంత్రి నరేంద్ర మోడీపై ఓటు దొంగ అంటూ తీవ్రస్థాయిలో విమర్శలు చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రాల మ-ంఖ్యమంత్రులను బీహార్ కు పిలిపించుకొని.. రాహుల్ ఎన్నికల ప్రచారం చేపడుతున్నారు.. ఇది ఎంతవరకు విజయవంతం అవుతుందో తెలియదు గానీ.. జాతీయ మీడియాలో మాత్రం రాహుల్ చేస్తున్న యాత్ర విస్తృతమైన ప్రచారంలో ఉంటున్నది. బీహార్ ఎన్నికల్లో సానుకూల ఫలితాలు సాధించాలని రాహుల్ గాంధీ ప్రయత్నిస్తున్న క్రమంలో.. ఆయనకు గండి కొట్టడానికి ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ సిద్ధమైనట్టు కనిపిస్తోంది. అరవింద్ కేజ్రీవాల్ ఆమ్ ఆద్మీ పార్టీ మొన్నటిదాకా ఇండియా కూటమిలోనే ఉండేది. ఎప్పుడైతే ఢిల్లీ శాసనసభ ఎన్నికల్లో తేడాలు వచ్చాయో.. అప్పటినుంచి ఆప్ ఇండియా కూటమి నుంచి బయటికి వచ్చేసింది. ఢిల్లీ ఎన్నికల్లో ఆప్ కాంగ్రెస్ పార్టీని కార్నర్ చేసింది. తీవ్ర స్థాయిలో విమర్శలు చేసింది. అయితే ఇప్పుడు దీనికి కొనసాగింపుగా బీహార్ ఎన్నికల్లో అరవింద్ కేజ్రీవాల్ రాహుల్ మీద తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడిన మాటలు దేశ రాజకీయాలలో సంచలనం కలిగిస్తున్నాయి.. పరిస్థితులు చూడబోతే బిజెపి కాంగ్రెస్ మధ్య పొత్తు ఉన్నట్టుగా కనిపిస్తున్నాయి. నేషనల్ హెరాల్డ్ కేసు మూతపడింద నిపిస్తోంది. గాంధీ కుటుంబం నుంచి ఒకరు కూడా జైలుకు వెళ్లలేదు. ఫేక్ కేసులలో మేము జైలు శిక్ష అనుభవించాం. 2 జి, బొగ్గు కుంభకోణాల కథ దాదాపు ముగిసినట్టే. కాంగ్రెస్ చాలా విషయాలలో కాంప్రమైజ్ అయిపోయింది. ఏం జరుగుతుందో అర్థం కావడం లేదు. ప్రజాస్వామ్య పరిరక్షణ కేవలం వారి వ్యక్తిగత రక్షణకు మాత్రమే తోడ్పడుతోంది. ఇదంతా కూడా ప్రజలు గమనిస్తూనే ఉన్నారు. కచ్చితంగా వారు న్యాయమైన తీర్పు ఇస్తారని" అరవింద్ వ్యాఖ్యానించారు.. అరవింద్ చేసిన వ్యాఖ్యలు ఒక్కసారిగా దేశవ్యాప్తంగా చర్చకు దారితీసాయి. వాస్తవానికి ఇటీవల కాలంలో రాహుల్ బిజెపిని ఒక ఆట ఆడుకుంటున్నారు. తీవ్రస్థాయిలో విమర్శలు చేస్తూ దేశవ్యాప్తంగా చర్చకు కారణమవుతున్నారు. ఇలాంటి క్రమంలో రాహుల్ గాంధీని కార్నర్ చేసి అరవింద్ విమర్శలు చేయడం.. అది కూడా కీలక విషయాలను ప్రస్తావించడంతో కాంగ్రెస్ పార్టీకి సమాధానం చెప్పుకోలేని పరిస్థితి ఏర్పడింది. అయితే అరవింద్ చేసిన వ్యాఖ్యలు బీహార్ ఎన్నికల్లో ఏ మేరకు ప్రభావం చూపిస్తాయో చూడాల్సి ఉంది. అన్నట్టు అరవింద్ పార్టీ బీహార్ ఎన్నికల్లో పోటీ చేయడం లేదు.

## ఇక ఆరుకిలోల బియ్యం...

నిజామాబాద్, సెప్టెంబర్ 1
తెలంగాణ ప్రభుత్వం త్వరితగతిన కొత్త రేషన్ కార్డులు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈక్రమంలో రేషన్ పంపిణీ ప్రక్రియను సెప్టెంబర్ 1వ తేదీ నుంచి తిరిగి ప్రారంభించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. ప్రతి ఒక్కరికి నెలకు 6 కిలోల చొప్పున నిత్యావసర వస్తువులు అందించనున్నారు. ఇదివరకే జూన్ నెలలో మూడు నెలల రేషన్ పంపిణీ పూర్తయినందున.. మళ్లీ సెప్టెంబరు నుంచి సరఫరా షురూ అవుతోంది. అయితే.. ఈ-కేవైసీ ప్రక్రియ పూర్తి చేయని లబ్ధిదారులకు రేషన్ సదుపాయం తాత్కాలికంగా నిలిపివేయనున్నట్లు ప్రభుత్వ వర్గాలు ప్రకటించాయి. మేడ్చల్?మల్కాజిగిరి జిల్లాలో ఈ అంశంపై జిల్లా పౌర సరఫరా అధికారి శ్రీనివాస్ రెడ్డి ఒక ప్రకటన రిలీజ్ చేశారు. అందులోని వివరాల ప్రకారం.. జిల్లాలో 5.37 లక్షల రేషన్ కార్డులు ఉన్నాయి. వీటికి అనుబంధంగా దాదాపు 18.65 లక్షల లబ్ధిదారులు ఉన్నారు. అయితే ఇప్పటి వరకు ఈ-కేవైసీ ప్రక్రియను 13.19 లక్షల మంది మాత్రమే పూర్తిచేశారు. మిగిలిన వారు సెప్టెంబర్ నెల లోపు తప్పనిసరిగా ఈ ప్రక్రియను పూర్తి చేయాలని ఆయన సూచించారు. చిన్నపిల్లలను (ఐదు సంవత్సరాల లోపు) ఈ ప్రక్రియ నుండి మినహాయించినట్లు తెలిపారు. రేషన్ కార్డు లబ్ధిదారులు ఎటువంటి ప్రయాణం అవసరం లేకుండా, తమ సమీప రేషన్ షాప్ నుండే బయోమెట్రిక్ ఆధారంగా ఈ-కేవైసీ ప్రక్రియను పూర్తి చేసుకునే అవకాశం కల్పించనట్లు స్పష్టం చేశారు. కేవైసీ చేయడం ద్వారా నకిలీ లబ్ధిదారులని గుర్తించి తొలగించడం, నిజమైన అర్హులకు న్యాయం చేయగలమని అధికారులు చెబుతున్నారు. అలాగే రేషన్ పంపిణీలో పారదర్శకతను పెంపొందించవచ్చని చెప్పారు. డిజిటల్ ఫింగర్ ప్రింట్ ఆధారంగా స్టోర్ చేసే డేటా ద్వారా భవిష్యత్తులో రేషన్‌తో పాటు ఇతర పథకాల ప్రయోజనాలు సులభంగా అందించవచ్చని వివరించారు. ఈ-కేవైసీ పూర్తి చేయని కుటుంబాలకు రేషన్ సౌకర్యం నిలిపివేసే అవకాశం ఉందని హెచ్చరిస్తూ.. అర్హులైన ప్రతి ఒక్కరూ త్వరలోనే నమోదు ప్రక్రియను పూర్తి చేసుకోవాలని శ్రీనివాస్ రెడ్డి సూచించారు.

# మంచిర్యాల ఎస్‌బీఐ బ్యాంకులో భారీ కుంభకోణం

## ఏకంగా రూ.13 కోట్లు కాజేసిన సిబ్బంది! 44 మంది అరెస్ట్

అదిలాబాద్, సెప్టెంబర్ 1,
మంచిర్యాల జిల్లా చెన్నూరు పట్టణంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) బ్రాంచ్ 2లో జరిగిన భారీ మోసం స్థానికంగా సంచలనం సృష్టించింది. బ్రాంక్ క్యాషియర్‌గా పనిచేస్తున్న నరిగె రవీందర్ అనే వ్యక్తి ఏకంగా రూ.13 కోట్లకు పైగా బంగారు ఆభరణాలు, రూ.1.1 కోట్ల నగదు కాజేసి పరారయ్యాడు. ఆగస్టు 22న జరిగిన అంతర్గత ఆడిట్‌లో ఈ విషయం తేటతెల్లమైంది. ఇది జిల్లాలో ఇప్పటివరకు జరిగిన అతిపెద్ద బ్యాంకు దోపిడీల్లో ఒకటిగా నిలిచింది. ఈ వ్యవహారం వెలుగులోకి రావడంతో చెన్నూరు పట్టణంలో ఒక్కసారిగా హై టెన్షన్ వాతావరణం నెలకొంది. ఎస్‌బీఐ బ్రాంచ్ 2లో 402 మంది ఖాతాదారులకు చెందిన 20.496 కిలోగ్రాముల బంగారు ఆభరణాలు మాయమైనట్టు ఇటీవల జరిగిన ఆడిట్‌లో తేలింది. ఈ బంగారం విలువ రూ.12.61 కోట్లు. అంతేకాకుండా రూ.1.10 కోట్ల నగదు కూడా ఆగమైంది. దీంతో మొత్తం మోసం రూ.13.71 కోట్లకు చేరింది. క్యాషియర్ రవీందర్ ఈ మోసాన్ని చివరి 10 నెలల్లో విడతలవారీగా చేపట్టినట్టు పోలీసుల దర్యాప్తులో తేలింది. ఖాతాదారులు బంగారం లోన్‌ల కోసం ఇచ్చిన ఆభరణాలు, నగదు డిపాజిట్‌లను రవీందర్ బ్యాంకు రికార్డుల్లో సరిగ్గా చూపించినా.. గుట్టుచప్పుడుకాకుండా వాటిని తన జేబులోకి మళ్లించుకున్నాడు. ఆ ఆభరణాలను వేరే ప్రైవేటు బ్యాంకుల్లో మళ్లీ తాకట్టు పెట్టి, డబ్బులు దారి మళ్లించినట్టు పోలీసుల విచారణలో తేలింది. ఇలా రోజువారీగా కొంచెం, కొంచెం బంగారు తీసుకెళ్లడం వల్ల ఎవరికీ అనుమానం కలగలేదని పోలీసులు చెబుతున్నారు. రవీందర్ జైపూర్ మండల్‌లోని శెట్ పెల్లి గ్రామానికి చెందినవాడు. బ్రాంచ్‌లో క్యాషియర్‌గా పనిచేస్తూ, ఖాతాదారుల నమ్మకాన్ని దుర్వినియోగం చేశాడు. ఆడిట్ ప్రారంభమైన ఆగస్టు 22నే అతడు ఫోన్‌ను ఆఫ్ చేసి, పరారయ్యాడు. చెన్నూరు పోలీస్ స్టేషన్‌లో బ్యాంకు మేనేజర్ ఫిర్యాదు చేసిన అనంతరం తదితర సెక్షన్‌ల కింద పోలీసులు కేసు నమోదు చేశారు. మొత్తం తొమ్మిది మంది నిందితులపై కేసు దాఖలైంది. ఇందులో రవీందర్ ప్రధాన నిందితుడు. రామగుండం కమిషనర్ ఆంబర్ కిషోర్ ఝా, పోలీస్ బృందాలు సీసీటీవీ ఫుటేజ్‌లు, ట్రాన్సాక్షన్ లాగ్‌లు, ఫింగర్‌ప్రింట్ ట్రైల్స్‌ను సేకరించించారు. చెన్నూరు పట్టణంలోని చాలా మంది రైతులు, చిన్న వ్యాపారులు ఈ బ్రాంచ్‌లో బంగారం లోన్‌లు తీసుకున్నారు.




రామగుండంలో తీవ్ర దుమారం రేపిన చెన్నూరు ఎస్ బీఐ బ్రాంచ్ అధికారుల కుంభకోణం కేసును పోలీసులు ఎట్టకేలకు చేధించారు. కేసులో కీలక నిందితుడిగా ఉన్న బ్యాంక్ క్యాషియర్ రవీందర్ సహా 44 మందిని పోలీసులు అరెస్టు చేశారు. నిందితులలో బ్యాంక్ మేనేజర్, ఔట్సోర్సింగ్ ఎంప్లాయ్ తో పాటు పలువురు ప్రైవేట్ గోల్డ్ లోన్ కంపెనీ ఉద్యోగులు ఉన్నారు. నిందితుల నుండి మొత్తం 15.237 గ్రాములు బంగారు ఆభరణాలు, ఒక లక్ష 61 వేల 730 రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నారు. ఆ తర్వాత వారిని మీడియా ముందు హాజరుపర్చారు రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ.. ఆన్లైన్ బెట్టింగ్ కు అలవాటు పడిన ప్రధాన నిందితుడు రవీందర్, తాను పనిచేస్తున్నఎస్ బీఐ లోని 402 గోల్డ్ లోన్ ఖాతాలకు చెందిన 21 కిలోల బంగారు ఆభరణాలను దొంగిలించి వాటిని ప్రైవేటు గోల్డ్ లోన్ కంపెనీలలో తాకట్టు పెట్టినట్లు సీపీ తెలిపారు. ఈ ఆభరణాల తాకట్టుకు పెట్టగా వచ్చిన సొమ్మును రవీందర్.. వారి బంధువులైన 60 మందికి పైగా అకౌంట్లకు బదిలీ చేసినట్టు తెలిపారు. తర్వాత అదే డబ్బును అతను బెట్టింగ్ కోసం వినియోగించినట్టు తెలిపారు. అంతేకాకుండా రవీందర్ మరికొన్ని ఫేక్‌లోన్ అకౌంట్లను కూడా క్రియేట్ చేసి.. సుమారు. 1.58 కోట్లు బ్యాంకు నుండి కాజేసినట్లు గుర్తించారు. నిందితుల నుండి పూర్తిస్థాయి రికవరీ కోసం ప్రయత్నం చేస్తున్నామని.. బాధితులందరికీ న్యాయం చేసేలా కృషి చేస్తామని సిపి భరోసా ఇచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఈ కేసును చేధించేందుకు ప్రత్యేక బృందాలను నియమించి.. నిందితులను పట్టుకున్నట్టు పోలీసులు తెలిపారు.

# డెంగ్యూ పై అధికారులు డోర్ టు డోర్ సర్వే చేయాలి

సిద్ధిపేటజిల్లాలో డెంగ్యూ కేసులు అధికంగా నమోదవుతున్నాయని జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో జిల్లా అదనపు కలెక్టర్లు గరిమా అగ్రవాల్, అబ్దుల్ హమీద్ లతో కలిసి జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. డెంగ్యూ కేసులు ఎక్కువ నమోదుఔతున్నాయి. డోర్ టు డోర్ అవేర్నెస్ తీసుకురావాలనీ ఫీవర్ సర్వే నిర్వహించాలని సీరియస్ గా పని చెయ్యాలనీ ప్లేట్ లెట్స్ తగ్గకుండా జాగ్రత్త చర్యలు అలాగే ఎక్కువ మొత్తం లో బ్లడ్ యూనిట్ కోసం మెడికల్ క్యాంపు ఇతరత్ర విద్యా సంస్థలలో బ్లడ్ క్యాంపు నిర్వహించాలని, జిల్లాలోని అర్ఎంపి పైన ల కఠినంగా వ్యవహరించి ఫస్ట్ ఎయిడ్ వైద్యం తప్ప అసాధారణ వైద్యం చేయకుండా నోటీస్ జారీ చెయ్యాలని డి ఎం అండ్ ఎచ్ ఓ నీ ఆదేశించారు.
తరుచు చెత్త బండి ద్వారా చెత్త సేకరణ చెయ్యాలని ప్రతి ఇంట్లో నీటి నిల్వలు ఉండకుండా డ్రైడే సక్రమంగా నిర్వహించాలని, డెంగ్యూ సోకకుండా దండోరా వేయించాలనీ అలాగే ఫామ్ ప్లేట్ ముద్రించి గ్రామాల్లో ప్రతి ఇంటింటికీ ప్రచారం చేసి ప్రజల్లో అవేర్నెస్ తీసుకురావాలని డిపిఓ నీ ఆదేశించారు. డెంగ్యూ బారిన పడకుండా అధికారుల సూచనలు పాటించడం ప్రతి పౌరుని బాధ్యతగా భావించాలనీ జిల్లా ప్రజలకు పిలుపునిచ్చారు. గ్రామాల్లో పంచాయతీ అధికారులు, మున్సిపాలిటీలో మున్సిపల్, ప్రభుత్వ విద్యాసంస్థలలో వారానికి రెండు సార్లు ఫ్యాగింగ్ చెయ్యాలని తెలిపారు.
జిల్లాలోని అన్ని వాటర్ ట్యాంక్ లు 15 రోజులకొకసారి తప్పనిసరిగా శుభ్రం చెయ్యాలని మిషన్ భగీరథ డిఈ, ఏఈ సూపర్ చెకప్ చెయ్యాలని ఆదేశించారు. అలాగే మిషన్ భగీరథ పంపు హౌస్ లను నీటి శుభ్రతను మానిటర్ చెయ్యాలని ఆదేశించారు.
జిల్లాలో వర్షాలు విస్తారంగా కురిసి ఇప్పటికే చెరువులు, కుంటలు నిండాయి. రాబోయే రోజుల్లో సైతం వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అన్ని చెరువులు, కుంటల కట్టల పరిస్థితిని చెక్ చెయ్యాలనీ గండ్లు పడే ప్రమాదం ఉన్న ప్రాంతాల్లో ఇసుక సంచులు అందుబాటులో ఉంచుకునేలా చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ మరియు మండల ప్రత్యేక అధికారులను ఆదేశించారు. అన్ని తహసీల్దార్ కార్యాలయంలో జెసిబి, ఇసుక సంచులు అందుబాటులో ఉంచుకొని ఎలాంటి ప్రమాదం ఎదురైన వెంటనే అప్రమత్తం కావాలని ఆదేశించారు. అర్ అండ్ బి, పంచాయతీ రాజ్ ఇంజనీర్ అధికారులు లో- లెవెల్ వంతేనలను, పురాతన వంతెనలు పర్యవేక్షణ చేసి వంతెన కింద చెట్లు పొదలు తొలగింపు చర్యలు తీసుకోవాలి. వనమహోత్సవ కార్యక్రమంలో అన్ని మున్సిపల్ పరిధిలో వేగం పెంచి వారం రోజుల్లో పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్ లను ఆదేశించారు.

# మా డాడీని బతికించండి.

మా కుటుంబానికి ఆర్థిక సహాయం అందించండి
కన్నీళ్లతో వేడుకుంటున్నా ఇద్దరు ఆడబిడ్డలు
మానవత్వం ఉన్నవాళ్లు ఆర్థిక సాయం అందించండి అంటూ వేడుకుంటున్నారు



గోదావరిఖని :
మా డాడీని బతికించండి మానవత్వం ఉన్నవాళ్లు ఆర్థికంగా సహాయం అందించి మా డాడీని బతికించి మా కుటుంబానికి భరోసా కల్పించాలని పుట్టేడు దుఃఖంతో మామిడి సంపత్ ఇద్దరు బిడ్డలు చేతులు మొక్కుతు వేడుకుంటున్నారు. గోదావరిఖని హనుమాన్ నగర్ ప్రాంతానికి చెందిన మామిడి సంపత్ కూలి పని చేసుకునేవాడు కొన్ని రోజుల క్రితం ఎవరో చేసిన తప్పుకు బలి అవుతున్నాడు. గుర్తుతెలవని వాహనము ఎదురుగా వచ్చి మామిడి సంపత్ కి యాక్సిడెంట్ చేశారు. యాక్సిడెంట్ కారణంగా మెదడులో రక్తం గడ్డకట్టుకోవడంతో అత్యవసర నిమిత్తం చికిత్స అందించడం జరిగినది. చికిత్స కోసం ఇప్పటికే 10 లక్షలు భార్యా పిల్లలు అప్పుచేసి తమ తండ్రిని కాపాడుకున్నారు. అయినప్పటికీ రోజువారి మందుల కొరకు నెలకు పదివేల రూపాయలు ఖర్చవుతున్నాయని మ తండ్రి ప్రాణాలు కాపాడాలంటూ ఆడపిల్లలు ఆర్థిక సహాయం కోసం వేడుకుంటున్నారు. మానవత్వం చాటుకునేవారు మంచి మనసున్న వారు మా తండ్రికి ఆర్థిక సహాయం చేసి మా కుటుంబాన్ని ఆదుకోవాల్సిందిగా వేడుకుంటున్నారు. అమ్మ ఆరోగ్య పరిస్థితి అంతంత.
మామిడి సంపత్ భార్య సావిత్రి ఆరోగ్య పరిస్థితి అంతంత మాత్రమే సావిత్రి కి హైదరాబాద్ నిమ్స్ లో బ్రెయిన్ ఆపరేషన్ కావడంతో కుటుంబం ఇబ్బంది పడుతున్న తరుణంలో తమ తండ్రికి ( మామిడి సంపత్ )కి ఇలా కావడం బాధాకరంగా ఉందని కూతుర్లు మనోవేదన గురి అవుతున్నారు. వానవత్వం చాటుకున్న నీడ.
గోదావరిఖని నీడ స్వచ్ఛంద సంస్థ గ్రూప్ సభ్యులు ప్రతినెల 100 రూపాలు జమ చేసిన వాటితో విషయం తెలిసిన వెంటనే నీడ సభ్యులు పల్లెర్ల రమేష్, రఘు బాధితుని ఇంటికి వెళ్లి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందించారు. రాజకీయ నాయకులు, స్వచ్ఛంద సంస్థలు, వ్యాపారస్తులు విద్యావంతులు మా డాడీ ని రక్షించండి అంటూ సహాయం చేయాలనుకున్నవారు 8374895243 నంబర్కు పంపించాలంటూ
ఆడబిడ్డలు వేడుకుంటున్నారు.

# అంతా గోప్యమే...

హైదరాబాద్, సెప్టెంబర్ 1,
తెలంగాణ బిజెపి లో షోకాజ్ నోటీసులు ఇష్యూ హాట్ టాపిక్ గా మారింది. షోకాస్ నోటీసులు పంచాయతీ బిజెపి రాష్ట్ర కార్యాలయానికి చేరింది. బిజెపి రాష్ట్ర అధ్యక్ష జిల్లా పర్యటనలో నేతల మధ్య విభేదాలు బయటపడ్డాయి. అధ్యక్షుడి ముందే బాహా బాహీకి దిగుతున్న జిల్లా నేతలను కంట్రోల్ చేసే పనిలో పడింది రాష్ట్ర నాయకత్వం. ఆ క్రమంలో నోటీసులు ఇచ్చి వివరం తీసుకునే తెలిసే ప్రక్రియకు తెరలేపారు. అలా బిజెపీలో గుట్టు చప్పుడు కాకుండా షోకాస్ నోటీసులు ఇచ్చేసి వివరణలు తీసుకోవటం పార్టీలో తీవ్ర చర్చనియాంశంగా మారింది. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి సమక్షంలో నేతల బాహాబాహీకి దిగుతున్న నేతలు. తెలంగాణ కాషాయ పార్టీలో వర్గపోరు రోజురోజుకు పెరిగిపోతోంది. ఆఖరికి కొత్త రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రామచంద్రరావు సమక్షంలోనే జిల్లా పార్టీ నేతలు బాహాబాహీకి దిగుతున్నారు. ఈ పరిస్థితి చినికి చినికి గాలివానగా మారేలా పరిస్థితి దాపురించిందనే టాక్ నేతల మధ్య నడుస్తోందట. అధ్యక్షుడిగా రామచంద్రరావు బాధ్యతలు స్వీకరించిన తర్వాత జిల్లాలో పర్యటిస్తున్నారు. ఈ పర్యటనలోనే నేతల మధ్య వర్గ విభేదాలు బయటపడడంతో పార్టీలో చర్చనీయ అంశంగా మారిందట. వర్గపోరును కట్టడి చేసేందుకు సిద్ధమైన పార్టీ నాయకత్వం. రాష్ట్ర బిజెపీ చీఫ్ పర్యటనలో బయటపడ్డ వం-గ్గపోరును కట్టడి చేసేందుకు పార్టీ నాయకత్వం నడుము బిగించిందట. వర్గపోరుకు కారణమవుతున్న నేతలకు మూడో కంటికి తెలియకుండా షోకాజ్ నోటీసులను పంపించిందట రాష్ట్ర బిజెపి నాయకత్వం. వారికి సంజాయిషి ఇవ్వాలని రాష్ట్ర నాయకత్వం ఆదేశించింది. ఈ నేపథ్యంలో జిల్లాల నుంచి పలువురు నేతలు హైదరాబాద్ లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయానికి క్యూ కట్టారు. నాయకత్వం రాతపూర్వకంగా వారి వివరణ తీసుకుందట. అయితే ఈ ప్రక్రియ మొత్తం గుట్టు చప్పుడు కాకుండా చేపడుతూ ఉండడం గమనార్హం. కాగా వివరణ ఇచ్చేందుకు పలువురు నాయకులు కార్యకర్తలు స్టేట్ ఆఫీస్ కు క్యూ కట్టడంతో ఈ విషయం బహిర్గతమైంది. పార్టీలో రచ్చకెక్కుతున్న కమిటీ నియామకాల అంశం. కమలం పార్టీలో కమిటీల అంశంపై రచ్చకెక్కుతూ ఉండడం హాట్ టాపిక్ గా మారింది. త్వరలో తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు జిల్లాల పర్యటనలు చేపడుతున్నారు. శ్రేణుల్లో




జోష్ నింపాలని భావించి ఆయన ఈ టూర్లు వేస్తున్నారు. ఎందుకంటే కొత్త కమిటీలు ఏర్పాటు చేసిన నేపథ్యంలో వారికి ఈ టూర్లతో బూస్ట్ ఇచ్చినట్లు అవుతుందని భావించి ఆయన పర్యటనను కొనసాగిస్తూ ఉండగా పలు జిల్లాల్లో వర్గపోరు బహిర్గతమైంది. రామచంద్రరావు ఎదుటే బాహాబాహికి దిగుతున్నారు. సొంత పార్టీ అయి ఉండి ఒక వర్గం నాయకుడిపై మరో వర్గం నాయకులు విమర్శలు చేస్తూ ఉండడంతో పార్టీ ప్రతిష్ట దిగజారిపోతుంది. అందుకే దీనికి చెక్ పెట్టడంపై రాష్ట్ర నాయకత్వం సమాలోచనలు చేసి నోటీసులు పంపి వారి వివరణ కోరినట్లు తెలుస్తుంది. పెద్దపల్లిలో బహాబాహీకి దిగిన ప్రదీప్ రావు, రామకృష్ణారెడ్డి వర్గీయులు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు ఇటీవల పెద్దపల్లి జిల్లా పర్యటనకు వెళ్ళారు. అక్కడ దుగ్యాల ప్రదీప్ రావు గుజ్జుల రామకృష్ణ రెడ్డి వర్గీయులు ఒకరిపై ఒకరు పరస్పరం విమర్శలు చేసుకుంటూ బాహాబాహికి దిగారు. అలాగే మహబూబ్ నగర్ పర్యటనలోను రామచంద్ర రావుకు ఇదే తరహా అనుభవం ఎదురైంది. ఎంపిడికే అరుణకు వ్యతిరేకంగా సొంత పార్టీ వారు నినాదాలు చేశారు. దానికి తోడు కరీంనగర్లో కేంద్ర మంత్రి బండి సంజయ్ ఎంపి ఈటల రాజేందర్ నడుమ వర్కపోరు. రంగారెడ్డి జిల్లా నేతలపై ఎంపి కొండ విశ్వేశ్వర్ రెడ్డి అసహనం నిజామాబాద్లో కమిటీల ఇష్యూ పై ఎంపి ధర్మపురి అరవింద్ అసహనం వ్యక్తం చేయడంతో సదరు వివాదాలకు చెక్ పెట్టే దిశగా రాష్ట్ర నాయకత్వం ప్రయత్నాలు మొదలు పెట్టింది నోటీసులు అందుకున్న పెద్దపల్లి బీజేపీ నాయకులు కార్యకర్తలు నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయానికి వచ్చి తమ వివం-ణను పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు ఆర్గనైజింగ్ సెక్రటరీలకు లిఖితపూర్వకంగా అందచేశారు. పెద్దపల్లి జిల్లాకు చెందిన దాదాపు ఏడుగురికి ఈ నోటీసులు అందాయి. ఇదిలా ఉండగా పాలమూరు జిల్లా నాయకుడు పార్టీ రాష్ట్ర కోషాధికారి శాంతి కుమార్ సైతం ఇప్పటికే తన వివరణను రాష్ట్ర నాయకత్వానికి రాథపూర్వకంగా అందించినట్లు తెలిసింది. రాష్ట్ర కార్యాలయానికి పలు జిల్లాల పంచాయితీ చేయడంతో గుట్టు చప్పుడు కాకుండా నోటీసులు అందించిన అంశం బయటకు పొక్కింది. ఇంత సైలెంట్ గా షో కాజ్ నోటీసులు ఇచ్చి వారి వివరణ కోరడంతో పార్టీలో తీవ్ర చర్చనీయా అంశంగా మారింది. కాగా త్వరలో మరికొంతమందికి సైతం నోటీసులు అందించే అవకాశాలు ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం.

# ఎమ్మెల్యే పేరుతోనే దందాలు

వరంగల్, సెప్టెంబర్ 1,
ఉమ్మడి వరంగల్ జిల్లా వర్ధన్నపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే నాగరాజు ఇప్పుడు అదే పరిస్థితి ఎదుర్కొంటున్నారంట. ఆ ఎమ్మెల్యే చుట్టూ చేరిన అనుచరగణం తీరుతో ఆయన అభాసుపాలవుతున్నారట. ఇంతకీ ఎవరు ఎమ్మెల్యే నాగరాజుకి ఆ పరిస్థితి ఎందుకొచ్చింది? ఆయన చుట్టూ జరుగుతున్న గూడుపుఠాణి ఏంటి..? వర్ధన్నపేటలో ఆరూరి రమేష్‌పై విజయం సాధించిన నాగరాజు. వరంగల్ జిల్లాలోని వర్ధన్నపేట కాంగ్రెస్ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు తన తొలి ప్రయత్నంలోనే బలమైన బీఆర్ఎస్ అభ్యర్థి ఆరూరు రమేష్‌తో తలపడి గెలిచారు. దాంతో తర్వాత చాలామంది ద్వితీయ శ్రేణి బీఆర్ఎస్ నాయకులు నాగరాజు చెంతన చేరారు. ఎన్నికల ముందు నుంచి నాగరాజు గెలుపు కోసం పని చేసిన నేతలను కాదని తామే అన్నింటా ఆధిపత్యం చూపించే ప్రయత్నం చేస్తున్నారు. దీంతో రాజకీయంగా తొలి అడుగులు వేస్తున్న నాగరాజును వలస నేతలు తమకు అనుకూలంగా మార్చుకునే ప్రయత్నం చేస్తున్నారని కాంగ్రెస్ శ్రేణుల్లో చర్చ జరుగుతోంది. అంతేకాదు, ఎమ్మెల్యే తమ మాట జవదాటడని చెప్తూ.. ఇష్టారీతిన సెటిల్మెంట్లకు పాల్పడుతున్నారనే ఆరోపణలు గుప్పమంటున్నాయట. పర్వతగిరి మండలానికి చెందిన ఓ నాయకుడు తన గ్రామంలోని సివిల్ పంచాయతీలలో తల దూర్చి ఇరువర్గాల నుండి లక్షల రూపాయలను సెక్యూరిటీ డిపాజిట్ల పేరుతో వసూలు చేస్తున్నారట. మరోవైపు నియోజకవర్గ పరిధిలో పనిచేస్తున్న ఎస్సైలు సైతం నిబంధనలను అతిక్రమించి ఇష్టారీతిన వ్యవహరిస్తున్నారని ఆరోపణలో వినిపిస్తున్నాయట. వర్ధన్నపేటలో ఓ ఎస్ఐపై కమిషనర్‌కు ఫిర్యాదు. ఎమ్మెల్యే నాగరాజు పోలీస్ కమిషనర్ గా రిటైర్ కావడం, పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో సంబంధాలు ఉండడంతో? తాము ఏం చేసినా చెల్లుతుందనే ధీమాతో కొంతమంది ఎస్ఐలు అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నారట. వర్ధన్నపేటలో ఓ ఎస్ ఐ, తన పరిధిని అతిక్రమించి స్టేషన్‌కు వచ్చిన బాధితులను బెదిరించడం, ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు నమోదు చేయడంతో పోలీస్ కమిషనర్ కి వరుస ఫిర్యాదులు వెళ్లాయట. దీంతో కొద్ది రోజుల క్రితమే ఆ ఎస్సైపై వరంగల్ పోలీస్ కమిషనర్ బదిలీ వేటు వేశారు. పర్వతగిరి సర్కిల్ పరిధిలో పనిచేస్తున్న మరో ఎస్సై అక్రమ ఇసుక రవాణాకి వంత పాడుతూ.. నెలవారి వసూళ్లు చేపడుతున్నారనే ఆరోపణలు ఉన్నాయట. ఎమ్మెల్యే నాగరాజు తమ డిపార్ట్‌మెంట్ నుండే వచ్చారు కాబట్టి?తాము ఏం చేసినా, అడిగేవారు లేరని ప్రచారం చేసుకుంటుండడంతో బాధితులు ఎవరు ఎమ్మెల్యేకు పోలీసుల తీరుపై ఫిర్యాదు చేసేందుకు సాహసించడం లేదనే టాక్ వినిస్తోంది. నాగరాజు గూటికి చేరిన మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్ అనుచరులు. గతంలో కాంగ్రెస్ పార్టీ నుండి ఎమ్మెల్యేగా గెలిచిన కొండేటి శ్రీధర్ అనుచరులుగా పనిచేసిన హసన్పర్తి, పర్వతగిరి, మడికొండ మండలాలకు చెందిన కొత్తపల్లి నాయకులు ఇప్పుడు ఎమ్మెల్యే నాగరాజు అనుచరులుగా మారిపోయారు. కొండేటి శ్రీధర్ వెనకే ఉంటూ అక్రమాలకు పాల్పడి కోట్లల్లో వెనకేసుకున్న ఆ నేతలు ఐదేళ్లలో.. కొండేటి శ్రీధర్ రాజకీయ భవిష్యత్తుకు సమాధి కట్టారనే టాక్ నియోజకవర్గంలో ఉందట. ప్రస్తుతం ఆ నాయకులే ఇప్పుడు నాగరాజు చెంతన చేరారని కాంగ్రెస్ పార్టీ అభిమానులు గుసగుసలాడుకుంటున్నారు. పర్వతగిరి మండలానికి చెందిన ఓ నాయకుడు సెటిల్మెంట్ల దందాకు తెరలేపి, ఎమ్మెల్యేని కూడా పంచాయతీలు చేయమంటురని స్థానికంగా ప్రచారం జరుగుతోంది. పంచాయతీ సెటిల్ కావాలంటే? తాను చెప్పినన్ని డబ్బులు ముట్ట చెప్పాలని బెదిరింపులకు దిగుతున్నారట. ఓ నాయకుడు గత ఆరు నెలల కాలంలోనే పంచాయతీ జమానత్ పేరుమీద బాధితుల వద్ద 80 లక్షలకు పైగా వసూలు చేశారట. మరో నాయకుడు, అమాయకుల ఇండ్ల స్థలాలను అసైన్డ్ భూములు అని బెదిరిస్తూ లక్షల్లో డబ్బులు డిమాండ్ చేస్తున్నాడట. ఈ విషయంపై కొంతమంది బాధితులు స్వయంగా జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదులు సైతం చేశారు. అయితే ఇలాంటి వారు ఎమ్మెల్యే సపోర్టుతోనే ఇలా బరితెగించారని గ్రామాలలో చర్చ జరుగుతుంది. అక్రమాలు ఎమ్మెల్యేకి తెలియదంటున్న కాంగ్రెస్ శ్రేణులు. నియోజకవర్గ వ్యాప్తంగా ద్వితీయ శ్రేణి నాయకులు చేస్తున్న సెటిల్మెంట్లు, ఎమ్మెల్యే నాగరాజు దృష్టికి రావట్లేదని.. బాధితులు నేరుగా ఎమ్మెల్యే వద్దకు వస్తే, ఆ నాయకులను పార్టీలోంచి వెళ్లగొడతారని కొంతమంది కాంగ్రెస్ శ్రేణులు చెప్పుకుంటున్నారు. కానీ, తన పేరు బదనాం చేస్తున్న నాయకుల గురించి ఎమ్మెల్యే నాగరాజుకు చెప్పేందుకు మాత్రం నాయకులు ససేమిరా అంటున్నారట. క్షేత్రస్థాయిలో జరుగుతున్న విషయాలు ఎమ్మెల్యే దృష్టికి రాకపోవడంతోనే కొంతమంది జాదూగాళ్లు గ్రామాలలో రెచ్చిపోతున్నారని సీనియర్ కాంగ్రెస్ శ్రేణుల్లో చర్చ జరుగుతోంది.తొలిసారి ఎమ్మెల్యే కావడంతోనే ఎవరిని నమ్మాలో, ఎవరిని తన అనుచరులుగా చేర్చుకోవాలో తెలియక ఎమ్మెల్యే సతమతమవుతున్నారని రాజకీయ పండితులు భావిస్తున్నారు. ఇదే అదనుగా కొంతమంది ద్వితీయ శ్రేణి నాయకులు, అధికారులు తమ ఇష్టా రీతిన ప్రవర్తిస్తూ.. ఎమ్మెల్యే నాగరాజు పేరును డీ-ఫేం చేస్తున్నారని అంటున్నారు
. ఆ క్రమంలో ఇటీవల ఓ నాయకుని అక్రమ వసూళ్ల దందాపై బాధితులు ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేయడంతో? అతనిని దూరం పెట్టినట్లుగా తెలుస్తోంది. జనహిత పాదయాత్ర కార్యక్రమానికి సైతం ఆ నాయకుని దూరంగా పెట్టారట. ఈ ఘటనతో నియోజకవర్గంలోని గ్రామాలలో జరుగుతున్న విషయాలు ఎమ్మెల్యే దృష్టికి వెళ్లట్లేదని అందుకే కొంతమంది నేతలు గ్రామాలపై పడి దోచుకుంటున్నారని తాజాగా చర్చ జరుగుతోంది. ఏది ఏమైనా నియోజకవర్గ ప్రజలకు ప్రతినిధిగా ఉన్న ఎమ్మెల్యే తన చుట్టూ ఉన్న నాయకుల వ్యవహార శైలిపై నిఘా ఉంచాల్సిన అవసరం ఉందని ప్రజలు సూచిస్తున్నారు. లేకుంటే అవినీతి అక్రమాలకు పాల్పడుతూ ఎమ్మెల్యే పేరుని బదనాం చేసి, ఆయన పొలిటికల్ కెరీర్ ని డామేజ్ చేస్తారని రాజకీయ విశ్లేషకులు సలహాలిస్తున్నారు

# నాంపల్లి బిజెపి రాష్ట్ర కార్యాలయం వద్ద ఉద్రిక్తత

హైదరాబాద్
నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయం వద్ద ఉద్రిక్తత నెలకొంది. మహిళా మోర్చా నేతలు రాహుల్ గాంధీకి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ఆందోళనకు దిగారు. రాహుల్ గాంధీ దిష్టి బొమ్మ దహనం చేయడానికి ప్రయత్నించిన మహిళా మోర్చా కార్యకర్తలను పోలీసులు అడ్డుకున్నారు. దాంతో పోలీసులకు కార్యకర్తలకు వాగ్వాదం జరిగింది. బిజెపి కార్యాలయం నుండి నిరసనకారులు బయటకు రానివ్వకుండా పోలీసులు పెద్దఎతున్న మోహరించారు. బీజెపి పరహరి గోడలపైకి ఎక్కి మహిళా మోర్చా నేతలు నినాదాలు చేసారు.

# ఎల్బీ నగర్ లో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం

ఎల్బీనగర్ప్రధాని నరేంద్రమోడి తల్లి గురించి బీహార్ లో కాంగ్రెస్ పార్టీ నాయకులు రాహుల్ గాంధీ చేసిన అవమాన కరమైన వాక్యాలను తీవ్రంగా కండిస్తు ఎల్బీనగర్ నియోజకవర్గ బిజెపి పార్టీ ఇన్చార్జ్ సామ రంగారెడ్డి ఆధ్వర్యంలో ఎల్బీనగర్ చౌరస్తాలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దహనం చేశారు.. ఈ సందర్భంగా సామ రంగారెడ్డి మాట్లాడుతూ రాహుల్ గాంధీకి ప్రజాస్వామ్యం మీద రాజ్యాంగం మీద నమ్మకం లేదని అన్నారు.. వచ్చే 30 సంవత్సరాల కాలం పాటు బిజెపి పార్టీ కేంద్రంలో అధికారంలో ఉంటుందని అనేక సర్వేలు చెప్తున్నాయి అని అన్నారు..
నరేంద్ర మోడీని ప్రపంచ దేశాలు సైతం నరేంద్ర మోడీ పాలనను మెచ్చుకుంటున్నాయని తెలిపారు.. నరేంద్ర మోడీకి ప్రపంచవ్యాప్తంగా వస్తున్న ఆదరణ చూడలేక నరేంద్ర మోడీ కుటుంబం పై ఇలాంటి అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని అన్నారు.. ఖబర్దార్ కాంగ్రెస్ పార్టీ నాయాకులంటూ హెచ్చరించారు.. రాబోయే రోజుల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్పుతారన్నారు..

# మహిళల రక్షణే షీటీమ్ ముఖ్య ఉద్దేశం

## పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ

సిద్దిపేట మహిళల రక్షణే షీటీమ్ ముఖ్య ఉద్దేశమని పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ అన్నారు. మహిళల రక్షణకు పెద్దపీట ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలందిస్తాం.మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి స్కూల్ లలో కాలేజీలలో మరియు గ్రామాలకు వెళ్లి మహిళలు పనిచేస్తున్న ప్రదేశానికి వెళ్లి అవగాహన కల్పిస్తున్న సిద్దిపేట జిల్లా షీటీమ్ బృందాలు:బాలికలు, మహిళలు మౌనం వీడితే విజయం సాధించినట్లే.ర్యాగింగ్, ఇవిటిజింగ్, ఏదైనా అవమానానికి గురి అయినట్లయితే వెంటనే జిల్లా షీటీమ్ వాట్సాప్ నెంబర్ 8712667434 కాల్ చేయాలి.సిద్దిపేట జిల్లాలోని షీటీమ్స్, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్స్ అధికారులు సిబ్బంది 8/2025) ఆగష్టు నెలలో వివిధ ప్రదేశాలలో కాలేజీలలో నిర్వహించిన అవేర్నెస్ కార్యక్రమాల వివరాలు:సిద్దిపేట జిల్లాలో షీటీమ్స్ తో మహిళలకు, బాలికలకు భద్రత, భరోసా.జిల్లాలోని హాట్స్పాట్ వద్ద షీటీమ్స్ తో నిరంతరం నిఘా?ఈవిటీజర్స్ 40 మందిని పట్టుకొని కౌన్సెలింగ్ నిర్వహించి, 40 ఈ పెట్టి కేసులు నమోదు చేయడం జరిగింది.హాట్స్పాట్ 55,షీటీమ్స్ బృందాలు హాట్స్పాట్ 310 సార్లు సందర్శించడం జరిగింది.షీ టీమ్స్ 61,వివిధ ప్రదేశాలలో కాలేజీలలో అవేర్నెస్ కల్పించడం జరిగింది.సిద్దిపేట జిల్లాలో సిద్దిపేట, గజ్వేల్, హుస్నాబాద్, డివిజన్ల వారీగా షీటీమ్స్ పనిచేయడం జరుగుతుంది. సిద్దిపేట జిల్లాలో ఉన్న షీ టీమ్స్ బృందాలు ప్రభుత్వ కళాశాలలో, ప్రభుత్వ పాఠశాలల్లో, తెలంగాణ మోడల్ స్కూళ్లలో, రెసిడెన్షియల్ స్కూల్ లలో కేజీబీవీ స్కూళ్లలో ప్రైవేట్ స్కూల్, ప్రైవేట్ కళాశాలలో విద్యార్థిని విద్యార్థులకు ర్యాగింగ్, ఇవిటీజింగ్, పోక్సో, షీ టీమ్స్, యాంటీ హ్యుమెన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలపై నూతన చట్టాలపై అవగాహన కల్పించడం జరుగుతుంది.పోలీస్ కమిషనర్ డాక్టర్ బి.అనురాధ.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ. మహిళలకు పిల్లలకు నూతన చట్టాలు అండగా మరియు రక్షణగా నిలుస్తాయని తెలిపారు. నూతన చట్టాలలో నేరస్తులకు కఠిన శిక్షలు అమలు చేయడం జరుగుతుంది. మహిళలు బాలికల రక్షణ గురించి తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యేకంగా షీటీమ్స్ ఏర్పాటు చేయడం జరిగింది. మహిళల, బాలబాలికల, విద్యార్థిని, విద్యార్థులకు, రక్షణగా నిలుస్తూ సేవలు అందించడం జరుగుతుంది, ఏదైనా ఫోన్ వస్తే వెంటనే సంఘటన స్థలానికి చేయుచున్నారు, గుర్తించిన హాట్స్పాట్ వద్ద మరింత నిఘా ఉంచడం జరుగుతుంది. హాట్స్పాట్స్ ప్రదేశాలలో సీసీ కెమెరాలు పనితీరును ఎప్పటికప్పుడు సమీక్షించాలని, పనిచేయకపోతే వెంటనే సంబంధిత పోలీస్ అధికారులకు రిపేర్ చేయాలని సూచించడం జరుగుతుంది. తెలంగాణ రాష్ట్రంలో షీ టీమ్స్ ప్రత్యేక గుర్తింపు పొందిందని తెలిపారు. మహిళలు బాలికలు విద్యార్థినిలు షీటీమ్స్ సేవలు వినియోగించుకోవాలని సూచించారు. ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలు అందిస్తామని తెలిపారు. మహిళలు అత్యవసర పరిస్థితుల్లో డయల్-100 కు కాల్ చేసి తక్షణ పోలీస్ సహాయం పొందాలని సూచించారు. ఎవరైనా వేధించిన రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేలనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే 100 లేదా షీటీమ్ వాట్సప్ నెంబర్ 8712667434, సిద్దిపేట పోలీస్ కంట్రోల్ రూమ్ 8712667100 ఫోన్ చేయాలని సూచించారు.పోక్సో, లైంగిక వేధింపులకు గురైన మహిళలకు బాలికలకు భరోసానిస్తున్న సిద్దిపేట భరోసా సెంటర్.మహిళలకు అండగా స్నేహిత మహిళా సపోర్ట్ సెంటర్లైంగిక దాడులకు గురి అయి-ఎన బాధ్యతలకు భరోసా కల్పించడంతోపాటు వారికి భరోసా కేంద్రము స్నేహిత మహిళా సపోర్ట్ సెంటర్ పూర్తి సహయ సహకారాలను అందిస్తుంది.భరోసా సెంటర్ సేవల గురించి సంబంధిత బాధితులు భరోసా సెంటర్ నెంబర్ 08457-293098, డయల్ 100, నెంబర్ కు ఫోన్ చేసి సహాయ సహకారాలు పొందవచ్చని సూచించారు.స్నేహిత మహిళా సపోర్ట్ సెంటర్లో గృహహింసకు వివిధ వేధింపులకు గురి అవుతున్న మహిళలు సంబంధించిన దరఖాస్తులు జులై నెలలో 19 ఫిర్యాదులు వచ్చాయి వాటిలో నుండి భార్యాభర్తలను మరియు కుటుంబ సభ్యులను పిలిపించి 15, కౌన్సెలింగ్ నిర్వహించడం జరిగింది. ఎవరైనా మహిళలు గృహహింసకు మరియు కట్నం తదితర అంశాల గురించి వేధింపులకు గురి చేస్తే వెంటనే స్నేహిత మహిళా సపోర్ట్ సెంటర్ 9494639498 నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం అందించాలని సూచించారు. మరియు స్నేహిత మహిళా సపోర్ట్ సెంటర్ సేవలు వినియోగించ44?కోవాలని మహిళలకు సూచించారు.

## మాదాపూర్ లోని ఫిజిక్స్ వాలా కాలేజీ లో విద్యార్థుల ఆందోళన

హైదరాబాద్ సెప్టెంబర్ 1,
మాదాపూర్ లోని ఫిజిక్స్ వాలా కాలేజీ లో విద్యార్థులు ఆందోళనకు దిగారు. గత నెల రోజులుగా ఫుడ్ పాయిజాన్ అయిన పట్టించుకోవడం లేదని విద్యార్థుల ఆవేదన. ఇప్పటికే పలువురికి హాస్పిటల్ లో ట్రీట్మెంట్ తీసుకుంటున్నారు. ఈ విషయాల్నీ కాలేజీ యాజమాన్యం గొప్యంగా ఉంచుతోంది. మాదాపూర్ లోని హాస్టల్ క్యాంపస్ లో నవ తెలంగాణ విద్యార్థి సంఘం ఆందోళనకు దిగింది. ఆగష్టు 13న సెకండ్ ఇయర్ విద్యార్థి వీరేందర్ వాంతులు, వీరేచనలతో ట్రీట్మెంట్ పొందెతూ మృతి చెందాడు. విరేందర్ మహారాష్ట్ర కు చెందిన విద్యార్థి. మ-రో విద్యార్థి సూర్య సైతం సూసైడ్ చేసుకొని మృతి చెందాడు. ఫుడ్ లో జంతువుల దంతాలువచ్చిన పట్టించివడం లేదని విద్యార్థుల ఆవేదన. ఫిజిక్స్ వాలా కాలేజీ పై వెంటనే చర్యలు తీసుకోవాలి విద్యార్థుల, విద్యార్థి సంఘాల డిమాండ్. ఒక రోజు వండిన ఆహారం మరో రోజు కూడా వడ్డిస్తున్నారని ఆరోపించారు.

## మృత్యువును జయించిన కూలీ

నిర్మల్
ఖానాపూర్ మండలంలోని గోదావరి పరిసర ప్రాంతలోకి ఎవరు వెళ్ళకూడదని జిల్లా కలెక్టర్ అభిలాష్ అభినవ్, జిల్లా ఎస్పీ జానకి షర్మిల ఆదేశాల మేరకు ఖానాపూర్ సి ఐ అజయ్ ప్రజలకు హెచ్చరికలు జారిచేసిన అవి ఏమాత్రం పట్టించుకోవడం లేదు.. ఖానాపూర్ మండలం బాదన్ కుర్తి గ్రామానికి చెందిన ఓ కూలి ఉగ్రరూపంలో ఉన్న గోదావరి నదిలో పడి కొట్టుకపోయినా, చివరికి ఎలాగోలా బయట పడ్డాడు.. ×నిర్మల్ జిల్లా కడెం మండలం లోని ధర్మాజిపేట్ గ్రామానికి× చెందిన మాదస్తు మల్లయ్య గత 20 సంవత్సరాల క్రితం ఖానాపూర్ మండలం లోని బాధనకుర్తి గ్రామానికి కూలి పనికోసం వలస వచ్చి ఈ గ్రామంలో నివాసం వుంటున్నాడు. మల్లయ్య గ్రామానికి పక్కన ఉన్న గోదావరి మేకల రేవు, స్మశాన వాటిక ప్రాంతంలో గోదావరి నదిని చూడటానికి వెళ్లిన ఆయన ప్రమాదవస్తు ఉదృతంగా ప్రవహిస్తున్న నదిలో పడి ఆ ప్రవాహానికి కొట్టుకు పోయాడు.. అక్కడే వున్న కొందరు ఆయనను ఒడ్డుక రా అని కేకలు వేయగా, గోదావరి ప్రవాహానికి కొట్టుకపోతున్న ఆయన నది మలుపు ప్రాంతంలో ఒడ్డు ప్రాంతానికి చేరుకున్నాడు. ఎట్టకేలకు ఒడ్డుకు చేరుకొని మృత్యువుని జయించాడు....

## వికారాబాద్ లోకాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం

వికారాబాద్
బీహార్ ఎన్నికల ప్రచారంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ మాతృమూర్తి పై రాహుల్ గాంధీ చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా వికారాబాద్ పట్టణం లోని ఎన్టీఆర్ చౌరస్తా వద్ద వికారాబాద్ బిజెపి జిల్లా అధ్యక్షులు కొప్పుల రాజశేఖర్ రెడ్డి అధ్వర్యంలో రాహుల్ గాంధీ దిష్టి బొమ్మను బీజేపీ నాయకులు కార్యకర్తలు దహనం చేసారు.

## ఏడు పాయల అమ్మవారి ఆలయం ఎదుట మంజీరా నది ఉధృతి

మెదక్ ఏడుపాలయ అమ్మవారి అలయం గత 19 రోజులుగా జలదిగ్బంధంలోనే వుంది. రాజగోపురంలో అమ్మవారి ఉత్సవ విగ్రహానికి పూజలు కొనసాగుతున్నాయి. సింగూరు ప్రాజెక్టు 7 గేట్లు ఎత్తడంతో ఆలయం ఎదుట ప్రమాదకర స్థాయిలో మంజీరా నది ప్రవహిస్తోంది. అమ్మవారి గర్భగుడిలోకి ప్రవేశించి ఆలయంపై కప్పుని తాకి పరవళ్లు తొక్కుతోంది.

## తిప్పర్తిలో యూరియా కష్టాలు

నల్లగొండ తిప్పర్తి మండల కేంద్రంలోని ఎన్డీసిఎంఎస్ వద్ద యూరియా కోసం రైతులు భారీగా వచ్చారు. తెల్లవారుజామున నాలుగు గంటల నుంచి ఆధార్ కార్డు జిరాక్సు, పాస్బుక్ జిరాక్సులు, రాళ్లు క్యూ లైన్ లో పెట్టారున రైతులు. ఎన్డీసిఎంఎస్ తిప్పర్తి కేంద్రానికి 200 బస్సుల యూరియా వస్తే.. దాదాపు 400 మంది రైతులు క్యూ లైన్ లలో ఉన్నారు. రైతుల తాకిడి ఎక్కువ అవడంతో యూరియా ఇవ్వలేక షాపు యాజమానులు చేతులెత్తేసారు. వ్యవసాయ అధికారులు పత్తాలేకుండా పోయారు. పోలీసులు పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చే ప్రయత్నం చేసారు.

## సందీపని గురుకులన్నీ ప్రారంభించిన కేంద్రమంత్రి

వికారాబాద్
మన దేశం స్వరజ్య దేశంగా ఎదగాలని ప్రపంచ దేశలకే ఆదర్శంగా నిలవాలంటే అందుకు ఏకలవ్య గురుకులాల ద్వారానే సాధ్యమవుతుందని కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ అన్నారు. వికారాబాద్ జిల్లా తాండూరు మండలం జిన్ గుర్తి గ్రామంలో ఉన్న ఏకలవ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సందీపని గురుకులనీ నూతన భవన ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ మ-ఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... రాబోయే 100 సంవత్సరాల దేశ స్వరాజ్యంలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయఉత్సవాలు నిర్వహించాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాద్ అభివృద్ధి చెందుతున్న నగరం అని కొనియాడారు. అనేక ఇన్స్టిట్యూట్లో ల్యాబ్లో ముంబై తరహా లో ఉన్నాయని అన్నారు.

అలాగే దేశం అభివృద్ధి చెందాలంటే దేశ వ్యవస్థ ఇతరుల పై ఆధారపడకుండా దేశంలోనే సమృద్ధి అయ్యేలా స్వరాజ్యం ఏర్పాటు చేసుకోవాలని అన్నారు.

# అడ్డగోలుగా మెడికల్.. వ్యాపారం

నిజామాబాద్, సెప్టెంబర్ 1,
ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో మెడికల్ వ్యాపారం మేత మేస్తుంది .పల్లె పట్టణాల్లో యదేచ్చగా విస్తరిస్తూ నిరుపేదలను నిండా ముంచుతుంది. నిబంధనలకు విరుద్ధంగా విచ్చలవిడిగా మెడికల్ షాపులను ఏర్పాటు చేసుకుంటూ అర్హత లేని సిబ్బందితో ఫార్మసీలను నడుపుతూ ప్రజల ప్రాణాల మీదకు తెస్తున్నారు. వారు చెప్పిందే వేధంగా నిరుపేదలను నమ్మబల్కుతూ వేళల్లో డబ్బులు దండుకుంటున్నారు. నిర్వాహకులు వీరిని చనువుగా చేసుకొని భారీ ఆఫర్లు ఇవ్వడం జరుగుతుంది ఇటు నిరుపేదల నుండి కార్పొరేట్ ఆసుపత్రుల నుండి కమిషన్లు దండుకుంటూ వీరికి పనిగా మారింది ఇదంతా జరుగుతున్న ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో ఉన్న వైద్యశాఖ తనిఖీ అధికారులు తమకేమీా పట్టించుకోనట్లుగా వ్యవహరిస్తున్నారు. డ్రగ్ ఇన్స్పెక్టర్లు ప్రతిపక్షం రోజులకు ఒకసారి మెడికల్ షాపులను తనిఖీ చేస్తూ ఎక్స్పైరీ డేట్ ఉన్న మందులను కనుక్కోవడమే కాకుండా వారు నిర్వహిస్తున్న మెడికల్ షాపుల విషయంలో సూక్ష్మంగా పరిశీలించాల్సి ఉంటుంది ఇదేమి పట్టనట్టుగా మెడికల్ షాపు నిర్వాహకులు అందజేసే మామూళ్లకు అలవాటయ్యారు. పలు ప్రైవేట్ ఆస్పత్రి యజమానాలు ధనార్జన దేంగా పెట్టుకుని ఆర్ఎంపి పిఎంపి లను తమ చేతుల్లో ఉంచుకుంటున్నారు. చిన్న పెద్ద ఆస్పత్రుల్లోని తేడా లేకుండా ముందే ధరలను నిర్ణయించుకుని అవసరం లేని పరీక్షలను రాస్తూ ఇటు డాక్టర్లు అటు ఆర్ఎంపి పిఎంపీలు రోగుల బాధితులను నుండి పెద్ద మె-త్తంలో దండుకునే పరిస్థితి నెలకొంటుంది. ఆస్పత్రి లో మెడికల్ షాపుల బిల్లు కట్టాలంటే మెడలో ఉన్న బంగారు ఆభరణాలను అమ్ముకోవాల్సిన దుస్థితి ఏర్పడుతుంది రోజురోజుకు శుద్ధిమిరూస్తున్న వీరీ వ్యాపారం కాస్త నిరుపేదలకు శాపంగా మారుతుంది. నిజాంబాద్ జిల్లాలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పల్లెలు పట్టణాల్లో ఇష్ట రాజ్యాంగ మెడికల్ షాపులు వెలుస్తున్నాయి. ఫార్మా సి చేసిన వారే మెడికల్ షాపులు నిర్వహించాల్సి ఉన్నప్పటికీ ఫార్మాసిస్టులు లేకుండానే ఎవరు పడితే వారి మెడికల్ షాపులో నిర్వహిస్తూ నిబంధనలను తుంగలో తొక్కుతున్నారు అంతేకా కుండా రిసెప్షన్ లేకుండా మందులు ఇవ్వకూడదని నిబంధనలు ఉన్నప్పటికీ నేరుగానే మందులు విక్రయిస్తున్నారు పేద ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. ఇంత జరుగుతున్న డ్రగ్ ఇన్స్పెక్టర్లు మాత్రం తనిఖీలు చేసిన పాపాన పోలేదు ఇప్పటికైనా అధికారులు ప్రత్యేక తనిఖీలు చేపట్టి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఏ మందు లు ఇవ్వాలన్న ఏ మందులు వాడాలన్న ఆర్ఎంపి పిఎం పిలదే ఇష్ట రాజ్యాంగ మారింది పల్లెల్లో పట్టణాల్లో ఎక్కడ చూసినా ఆర్ఎంపీ పి ఏం పిలు చెప్పిన మందులే మెడికల్ షాప్ నిర్వాహకులు ప్రజలకు ఇస్తూ దండుకుంటున్నారు అంతేకాకుండా తక్కువ ధర మందులను కూడా ఎక్కువ ధరకు విక్రయించాలంటూ మెడికల్ షాప్ నిర్వాహకులకు ఆర్ఎంపి పి.ఎం.పి వైద్యులు తెలపడంతో ఎక్కువ ధరలకు విక్రయిస్తూ వచ్చిన కమిషన్ ఆర్ఎంపీ పి.ఎం.పి లకు అందజేస్తూ ధనార్జన దేంగా పనిచేస్తున్నారు ఇప్పటికైనా



మెడికల్ షాప్ నిర్వాహకులు పేద ప్రజలను దృష్టిలో పెట్టుకొని నిబంధనలను పాటిస్తూ మందులు విక్రయించాలని పలువురు కోరుతున్నారు. జిల్లాలోని ప్రైవేట్ ఆసుపత్రుల నిర్వాహకులు వైద్యులు ఆర్ఎంపి పిఎంపీలను గాలం వేసి వారి గుప్పిట్లో ఉంచుతున్నారు పేద ప్రజలను ఆసరాగా చేసుకుని ప్రైవేట్ ఆసుపత్రిలోకి చేర్పిస్తూ కమిషన్ దందా మీద పనిచేసేలా ప్రవేట్ ఆసుపత్రి కార్పొరేట్ ఆసుపత్రుల వైద్యులు దందాను కొనసాగిస్తున్నారు . అంతేకాకుండా ప్రైవేట్ ఆసుపత్రిలో రాసిన మందులను ఆసుపత్రిలోని మెడికల్ లోని కొనుగోలు చేసేలా నిబంధనలు పెడుతూ ధనార్జన ధ్యేయంగా మందులను విక్రయిస్తూ పేద ప్రజల పోట్టగొడుతున్నారని పలువురు మండి పడుతున్నారు. అంతేగాకుండా ఆర్ఎంపీపీ ఎంపీలతో ఒక్కొక్క రోగిని ఆసుపత్రిలో చేర్పిస్తే కమిషన్ దందా మీద ప్రతిరోజు వందల సంఖ్యలో ఆసుపత్రులకు పంపిస్తూ దండుకుంటున్నారు ఎప్పటికైనా వీరిపై జిల్లా ఉన్నతాధికారులు ప్రత్యేక తనిఖీలు చేపట్టి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. విచ్చలవిడిగా నిబంధనలకు విరుద్ధంగా మెడికల్ షాపులు వెలుస్తున్న పట్టినట్టు వ్యవహరిస్తున్నారు జిల్లా డ్రగ్స్ ఇన్స్పెక్టర్లు అధికారులు పల్లెల్లో పట్టణాల్లో ఎక్కడ చూసినా ఫార్మసిస్టులు లేకుండా విశిష్టను లేకుండా మందులు విక్రయిస్తూ దండుకుంటున్నారు దీంతో జిల్లాలోని అన్ని మెడికల్ షాప్ నిర్వాహకులు మామూలు మత్తులిస్తూ అధికారులు తనిఖీలు చేయకుండా ప్రత్యేక ప్యాకేజీలతో ముడుపులు అందజేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. దీంతో తనిఖీలు నిర్వహించాల్సిన అధికారులు మాత్రం నిద్రమత్తులో జరుగుతున్నారని పలువురు పేర్కొంటున్నారు ఇప్పటికైనా మామూల మత్తును వదిలి ఉమ్మడి జిల్లాలో నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్న మెడికల్ షాప్ లపై దాడులు చేపట్టి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

### నరసాపురం జిల్లా కేంద్రం కోసం
# ఒక్కటై పోరాడదాం- అఖిల పక్ష జేఏసి

నరసాపురంరాష్ట్ర ప్రభుత్వం జిల్లా కేంద్రాల పునః పరిశీలన పక్రియలో భాగంగా నరసాపురం జిల్లా కేంద్రంగా మార్పు కోసం అందరూ కలిసి కట్టుగా పోరాటం చేద్దామని అఖిల పక్ష జేఏసి నాయకులు అన్నారు. స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ అధ్వర్యం లో సీనియర్ నాయకులు నెక్కంటి సుబ్బారావు అధ్యక్షతన అఖిల పక్ష జేఏసి సమావేశం నిర్వహిం చారు. మాజీ ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు మాట్లాడుతూ విభజన చట్టం హామీల మేరకు సబ్ డివిజన్ కేంద్రాలను జిల్లా కేంద్రాలు గా మార్పు చేస్తామన్నారు. రాష్ట్రం లో సబ్ డివిజన్ కేంద్రాలను, జిల్లా కేంద్రాలుగా మార్చారు. నరసాపు రం కు రావలసిన జిల్లా కేంద్రం భీమవరం కి తరలించి వైసీపీ ప్రభుత్వం నియోజకవర్గ ప్రజలను ద్రోహం చేశారు. దీంతో నరసాపురం నియోజకవర్గం అప్పటి ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు కేబినెట్ హోదా కోసం జిల్లా కేంద్రం ను అమ్మేసుకున్నారని అన్నారు. భీమవరం ఎమ్మెల్యే నాకు మంత్రి పదవి వద్దు జిల్లా కేంద్రం కావాలని అడిగారని అప్పటి ముఖ్యమంత్రి జగన్ స్వయంగా తెలిపిన విషయం అందరికీ తెలుసని మాజీ ఎమ్మెల్యే మాధవ నాయుడు అన్నారు. భీమవరం లో ఉన్న కలెక్టరేట్ ను ఉండి కి తరలించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు. భౌగోళిక అర్హతలు లేవని కుంతి సాకులు చెప్పి జిల్లా కేంద్రం తరలించారు. నరసాపురం పట్టణం బ్రిటిష్ కాలం నుంచి సబ్ డివిజన్ కేంద్రంగా ఉందని అన్నారు. పార్లమెంట్ స్థానాలు ఏర్పడ్డ కాలం నుంచి నరసాపురం పార్లమెంట్ స్థానం గా ఉందని గుర్తు చేశారు. నియోజకవర్గాన్ని కలుపుతూ మూడు జిల్లాలు వెళుతున్నాయని అన్నారు. జాతీయ రహదారి 216, కోటిపల్లి రైల్వే లైను ఈ ప్రాంతం నుండి కొనసాగుతున్నాయని అన్నారు. సబ్ డివిజన్ కేంద్రంగా ఉన్న ప్రభుత్వ కార్యాలయాలు జిల్లా కార్యాలయాలుగా వియోగించుకోవచ్చని అన్నారు. అన్ని భౌగోళిక అర్హతలు ఉన్న నరసాపురం జిల్లా కేంద్రం కోసం ప్రభుత్వ దృష్టిలో పెట్టేందుకు అందరం కలిసి పోరాడదామని అన్నారు. బొమ్మిడి నాయకర్ మాట్లాడుతూ ఆనాడు వైసీపీ ప్రభుత్వం ఎమ్మెల్యే జిల్లా కేంద్రం రాకుండా అడ్డుపడ్డారని అన్నారు. మన నరసాపురం జిల్లా కేంద్రం కావాలని దాని కోసం అందరం కలిసి పోరాడదామని ఆయన పిలుపునిచ్చారు. అఖిల పక్షం ఒక కమిటీ ని నియమిస్తే కార్యాచరణ ప్రకారం ముందుకు వెళ్లదమన్నారు. ఇప్పటికే జిల్లా కేంద్రాల పునః పరిశీలన కమిటీ సభ్యులు రెవిన్యూ, పౌర సరఫరాల శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, నాదెండ్ల మనోహర్ దృష్టిలో పెట్టానని అన్నారు. అందరం కలిసి కమిటీ సభ్యులను జిల్లా ఎమ్మెల్యేలను కలిసి నరసాపురం జిల్లా కేంద్రం ఆవశ్యకతను వివరించి జిల్లా కేంద్రం సాధిద్దామని అన్నారు.

# జాతీయ అవార్డు అందుకున్న జన్నె యుగేందర్

### చిట్యాల వాసి జాతీయస్థాయి అవార్డు తీసుకోవడంతో అభినందిస్తున్న మండల ప్రజలు

జయశంకర్ భూపాలపల్లి. జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రానికి చెందిన జన్నె యుగేందర్ భారతీయ స్ఫూర్తి సేవ రత్న నేషనల్ అవార్డును ఆసియా వేదిక్ ఇంటర్నేషనల్ కల్చర్ అండ్ రీసెర్చ్ స్ఫూర్తి అకాడమీ ఫౌండర్, చైర్మన్ ఆకుల రమేష్, సినిమా రంగానికి చెందిన సీనియర్ హాస్యనటులు జనార్దన్ రావు (జెన్నీ) చేతుల మీదుగా సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం హైదరాబాదులో జరిగిన జాతీయ సమావేశంలో ఈ అవార్డు అందుకున్నట్లు జన్నె యుగేందర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత జన్నె యుగేందర్ మాట్లాడుతూ కళా రంగంలో విశిష్ట సేవలు అందించడం, అంటరానితనం, కుటుంబ నియంత్రణ, విద్య వైద్యం, సేంద్రియ వ్యవసాయం, నిరక్షరాస్యత, ఆడపిల్లల పైన వివక్ష,, బృహనా హత్యలు, ఆశ, ఎయిడ్స్ మొదలగు అంశాల మీద పాటలు ,నాటకాల ద్వారా ప్రజలను చైతన్యపరిచే కళాజాత కార్యక్రమాలు చేయడం జరిగింది కరోనా సమయంలో స్వచ్ఛందంగా యుగేందర్ కళాబృందం ద్వారా కరోనా పైన అవగాహన కల్పించడం జరిగింది రవీంద్రభారతిలో నాటకాల ప్రదర్శలు షార్ట్ ఫిలిమ్స్ అలాగే మలిదశ తెలంగాణ ఉద్యమంలో ఆట పాటలతో ప్రజలను



చైతన్యపరిచి తెలంగాణ రావడం కోసం తన వంతు పాత్ర పోషించడం జరిగింది అలాగే అంబేద్కర్ అడుగుజాడల్లో నడుస్తూ అంబేద్కర్ ఆశయాలను, భావ జాలాన్ని , ముందుకు తీసుకుపోవడంలో చేసిన కృషి ఎనలేనిది వివిధ సామాజిక కార్యక్రమాలను గుర్తించడంతో పాటు, నాడు తెలంగాణ ఉద్యమంలో చురుగ్గ పాల్గోని రాష్ట్ర సాధనలో తనదైన ప్రతిభ కనపర్చడం, గుర్తించి భారతీ-య స్ఫూర్తి సేవారత్న నేషనల్ అవార్డును ప్రధానం చేయడం జరిగిందన్నారు ఈ అవార్డుతో నాపై మరింత బాధ్యత పెరిగిందన్నారు మారుమూల చిట్యాల మండలం నుండి జాతీయ స్థాయి అవార్డును తీసుకోవడం పట్ల మండల ప్రజలు జన్నె యుగేందర్ కి శుభకాంక్షలు తెలిపి అభినందిస్తున్నారు.=

## కాలేశ్వరం జలాలతో అమరవీరుల స్తూపానికి జలాభిషేకం



కరీంనగర్ సెప్టెంబర్ 01
కాంగ్రెస్ ప్రభుత్వం అబద్దాల పాలనను ఆపేసి, ప్రజలకు ఇచ్చిన హామీలపై దృష్టి పెట్టి, ప్రజల సంక్షేమం కోసం పనిచేయాలని, కక్షపూరిత రాజకీయాలతో ప్రజలకు మేలు జరగదఅన్నారు మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు. బిఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు మాజీ మంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ఆదేశాల ప్రకారం.. నేడు మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు, బిఆర్ఎస్వి జిల్లా కోఆర్డినేటర్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలసి కరీంనగర్ లోయర్ మానేరు నది నుండి కాళేశ్వరం జలాలను సేకరించారు. అనంతరం అక్కడనుండి నేరుగా మార్కెట్ రోడ్ లో గల అమరవీరుల స్తూపం వద్దకు చేరుకొని అమరవీరుల స్థూపానికి జలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా జై కేసీఆర్ జై జై కేసీఆర్.. కెసిఆర్ నాయకత్వం వర్ధిల్లాలి. అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు.. మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పున్నమ్మ అనిల్ కుమార్ లు మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాలేశ్వరం ప్రాజెక్టు తెలంగాణకు వరదాయనని తెలంగాణ ప్రజల రైతాంగానికి అన్నపూర్ణగా నిలిచిందన్నారు. అలాంటి కాళేశ్వరం ప్రాజెక్టును రాజకీయ దు-రుద్దేశంతోనే కెసిఆర్ పేరును అప్రతిష్టపాలు చేసే విధంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం వ్యవహరిస్తుందన్నారు. కేవలం రెండు పిల్లల్లో మాత్రమే పగుళ్లు వచ్చాయని.. వాటిని మరమ్మతులు చేపట్టకుండా.. ఒకసారి విజిలెన్స్ కమిషన్ ఇంకోసారి ఎన్డిఎస్ఏ అని, ఘోష కమిటీలని.. అనేక కమిటీల కమిషన్ల పేరుతో విచారణకు ఆదేశించి కాళేశ్వరం ప్రాజెక్టును అపవిత్రం చేశారని.. ఇలాంటి చర్యల ద్వారా తెలంగాణ అమ-రవీరుల ఆత్మలు గోషిస్తున్నాయని.. వారి ఆత్మలు శాంతించాలని తెలంగాణ అమరవీరుల స్థూపాలకు .కాళేశ్వరం నీళ్లతో జిల్లా అభిషేకం చేసినట్టు తెలిపారు. ప్రభువు కాలంలో కేసీఆర్ నాయకత్వంలో టిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం అధికారులకు వస్తుందని. వచ్చిన వెంటనే ప్రాజెక్టును మ-రమ్మతులు చేసి తెలంగాణ రైతన్న గారికి నీళ్ల అందిస్తామన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కక్షపూరిత రాజకీయాలను ఆపి.. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా కృషి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ బి.ఆర్.ఎస్.వి జిల్లా అధ్యక్షులు పొన్నం అనిల్ కుమార్ గౌడ్, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఏనుగు రవీందర్ రెడ్డి,మాజీ ఎంపీపీ పిల్లి శ్రీలత – మహేష్ గౌడ్ , కొత్తపల్లి మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు కాసారపు శ్రీనివాస్ గౌడ్ , మాజీ కార్పొరేటర్ లు జంగిలి ఐలెందర్ యాదవ్ , గందె మాధవి – మహేష్ , కోల సంపత్ రెడ్డి, దిండిగాల మహేష్, కర్ర సూర్య శేఖర్ , నేతి రవివర్మ,చీటీ రాజేందర్ రావు ,మైనారిటీ నగర అధ్యక్షులు మీర్ షౌకత్ ఆలీ , బిఆర్ఎస్ నాయకులు నయీం, నారదాసు వసంత రావు ,శాతవాహన యూనివర్సిటీ విద్యార్థి ఇంచార్జ్ చుక్కా శ్రీనివాస్ , నగర విద్యార్థి అధ్యక్షులు బొంకూరి మోహన్, ఆరె రవి గౌడ్, గంటల రేణుక, కర్రె పావని,చేతి చంద్ర శేఖర్ ,ఒడ్నాల రాజు, అఫ్రోజ్, ఒడ్నాల శ్రీహర31? తదితరులు పాల్గొన్నారు .

## వాగులో చిక్కుకున్న గేదెలు రక్షించిన గంగపుత్రులు

నిర్మల్ భారీ వర్షాల నేపథ్యంలో గోదావరి కుర్రులో చిక్కుకున్న గేదెలను నది దాటించి సురక్షితంగా గ్రామానికి తీసుకొచ్చిన ఘటన నిర్మల్ జిల్లాలో చోటు చేసుకుంది.. లక్ష్మణ్ చందా మండలం మునిపెల్లి గ్రామం వద్ద గోదావరినది అవతలి వైపు చిక్కుకున్న తమ గేదెలను గంగపుత్రులు కాపాడి కుర్రు నుంచి బయటకు దాటించారు. దీంతో గ్రామస్తులు గంగపుత్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మేత కోసం తమ గేదెలను గోదావరి అవతలి వైపు తీసుకెళ్లమని, భారీ వర్షం కారణంగా గోదావరి నది ఉధృతంగా ప్రవహించడంతో తమ గేదెలు ఐదు రోజులుగా అందులోనే చిక్కుకుపోగ నేడు గంగపుత్రుల సహకారంతో తమ గేదెలు బయటకు రావడంతో అటు పశువుల యజమానులు, ఇటు గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు.'గ్గాన్ని రోజుల క్రితం యధావిధిగా మేత కోసం గేదెలను గోదావరి నది ఆవలి వైపు తీసుకెళ్లగా శ్రీరాంసాగర్ ప్రాజెక్టు గేట్లు ఎత్తడంతో పశువులతో సహా కాపరులు అటువైపు చిక్కుకుపోయారు.. ఎప్పటికప్పుడు ఇద్దరు పశువుల కాపరులు నదిని ఈది బయట పడ్డారు.. శంకర్ నాయక్ అనే పశువుల కాపరిని మరుసటి రోజు ఎస్డీఆర్ఎఫ్ బృందం నది దాటించగా, గేదెలు అటువైపే ఉండిపోయాయి.. కాగా నేడు గంగపుత్రులు వాటిని నదిని దాటించడంతో పశువుల యజమానులు, గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు..

# నేడు పరకాల నెత్తుటి చరిత్రకు 78 ఏళ్లు

( పెండ్యాల రామ్ కుమార్, మంథని )
చరిత్ర మరచిన రోజు... 78 సంవత్సరాల క్రితం సరిగ్గా ఇదే రోజు అంటే1947 సెప్టెంబరు 2న వరంగల్ జిల్లా పరకాలలో జలియన్ వాలా బాగ్ దుర్ఘటనను తలపించే సంఘటన జరిగిన దుర్దినం. భారత యూనియన్ లో హైదరాబాదు సంస్థానం విలీనం చేయాలని విమోచనోద్యమకారులు ఆందోళనకు దిగారు. సెప్టెంబరు 2, 1947న పరకాల పట్టణ సమీపంలో ఉన్న పైడిపల్లి తాల్ల నుంచి విమోచనోద్యమకారులు భారత జాతీయ జెండా ఎగురవేయడానికి పరకాలకు వస్తున్నారు. రజాకార్లు ఈ విషయం పసిగట్టి నిజాం విమోచనొద్యకారులు జాతీయజెండాను ఎగువరవేయకుండా అడ్డుకోమని ఆదేశం జారీచేయించారు. కాశీంరజ్వీ నేతృత్వంలోని రజాకార్లు విమోచనోద్యమకారులను ఊచకోత కోశారు. పరకాల చాపలబండ వద్ద గుమిగూడిన విమోచనోద్యమకారులపై దాడిచేశారు. కత్తులు, బళ్ళాలు, బరిశెలతో మారణకాండ కొనసాగించగా 14 మంది అక్కడికక్కడే అమరులయ్యారు. ఉద్యమకారులు ఆకుతోట మల్లయ్య, వడ్డెపల్లి వీరయ్య, రాజామహ్మద్లను రంగాపురంలో చెట్టుకు కట్టి ఊచకోత కోసి కాల్చి చంపేశారు. తర్వాత మరో పదిమంది మరణించారు. 200 మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారు. 1947, సెప్టెంబర్ 2న జరిగిన ఈ దురాఘాతం అప్పట్లో దేశవ్యాప్తంగా సంచలనమైంది.

నిజాం నిరంకుశపాలన కూల్చివేయడానికి ఈ సంఘటన నాంది పలికింది. అమరధామం : మహారాష్ట్ర మాజీ గవర్నర్ చెన్నమనేని విద్యాసాగర్ రావు తన తల్లి గారైన చంద్రమ్మ స్మారకార్థం పరకాలలో అమరవీరులకు గుర్తుగా అమరధామం" 2003 లో నిర్మించారు. అమరధామంలో ఆనాటి యోధుల సజీవ శిల్పాలు, చెట్టుకు కట్టేసి చంపిన తీరు వివరించబడ్డాయి. స్మారక చిహ్నం చుట్టూ జాతీయ జెండా చేతబట్టిన 135 మంది స్త్రీ పురుషుల విగ్రహాలను నిర్మించారు. నరికిన శరీర భాగాలు, అవయవాలు, చిందిన రక్తం, ధారలుగా కారుతున్న రక్తం చూస్తే, ఇప్పుడే జరిగిన సంఘటనగా అనిపించేటట్లు ఉంటుంది. ప్రతి తెలంగాణ బిడ్డ తప్పక చూడాల్సిన ప్రదేశం.

# వినాయక నిమజ్జన ఊరేగింపులకు డీజేకీ అనుమతులు లేవు..



ఖమ్మం బ్యూరో, (భారత శక్తి)సెప్టెంబర్ 1: చట్టాన్ని అతిక్రమిస్తే చర్యలు తప్పవని బోనకల్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పొదిల వెంకన్న అన్నారు. బోనకల్ మండల పరిధిలోని గ్రామాల్లో వినాయక నిమజ్జనానికి డీజేకి ఎటువంటి అనుమతులు లేవని ఎవరైనా చట్టాన్ని వ్యతిరేకించి డీజేను పెడితే చట్టపరమైన చర్యలు తప్పవని బోనకల్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పొదిలి వెంకన్న హెచ్చరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... వినాయకుని నిమజ్జన ఊరేగింపులో రాజకీయాలకు సంబంధించిన పాటలుగాని, పెద్ద పెద్ద సౌండ్ బాక్సులతో ప్రజలకు ఇబ్బంది కలిగించినా, గొడవలు పెట్టుకున్న చట్టపరంగా తీసుకుంటామన్నారు. నిమజ్జనానికి కేటాయించిన సమయంలోనే మాత్రమే ఊరేగింపును ముగించుకుని నిమజ్జనాన్ని ప్రశాంతంగా పూర్తి చేయాలని కోరారు. అత్యుత్సాహంతో అల్లర్లకు పాల్పడిన, బైకులతో రేసులు చేసిన, డీజే లను ఉపయోగించిన వెంటనే ఆ వాహనాలను సీజ్ చేసి కేసు నమోదు చేస్తామని తెలిపారు. ప్రశాంత వాతావరణంలో గణేష్ నిమజ్జన ఊరేగింపు కొనసాగాలని మండలం మొత్తం పోలీస్ శాఖ పరిరక్షణలో ఉందని ప్రతి ఒక్కరూ దీనికి సహకరించాలని ఎస్ఐ పొదిల వెంకన్న కోరారు. కొంతమంది వ్యక్తులు పోలీసు అధికారులు డిజె అనుమతి ఇచ్చారు అని తప్పుడు ప్రచారం జరుగుతోంది డీజే యజమానులు గమని%శీ%చగలరు.

# బొంతపల్లి పాఠశాల విద్యార్థులకు క్రీడా దుస్తుల పంపిణీ.

సంగారెడ్డి జిల్లా,( భారత శక్తి ప్రతినిధి) సెప్టెంబర్ 1: గుమ్మడిదల



మున్సిపాలిటీ పరిధిలోని బొంతపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు క్రీడా దుస్తులను సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి స్వయంగా పంపిణీ చేశారు. విద్యార్థులు క్రీడా రంగంలో ప్రతిభ కనబరచాలని, ఆరోగ్యంగా ఉండేందుకు క్రీడలు ఎంతో ఉపయోగకరమని ఈ సందర్భంగా ఆయన సూచించారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు కూడా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించగల సామర్థ్యం కలిగి ఉన్నారని పేర్కొంటూ, వారికి కావలసిన సదుపాయాలను అందించేందుకు సిజిఆర్ ట్రస్ట్ ఎల్లప్పుడూ ముందుంటుందని హామీ ఇచ్చారుఈ కార్యక్రమంలో ఎంఈఓ రాంబాబు, మాజీ జెడ్పిటిసి కుమార్ గౌడ్, విజయభాస్కర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, తుపాకుల రాజు, ఏ. కృష్ణ,గోపాల్, చక్రపాణి, వెంకట్ రెడ్డి, గణేష్, రమేష్, శ్రీనివాస్ రెడ్డి, ఆంజనేయులు, సత్యనారాయణ, చంద్రారెడ్డి, సుధాకర్ రెడ్డి, జయపాల్ రెడ్డి, రాజు ,మహేష్, చంద్రశేఖర్, దాసు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు

# కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు..



ములుగు జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 01(భారత శక్తి) : ప్రతిష్టాత్మకమైన బీసీ రిజర్వేషన్ బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టి పాస్ అయ్యేలా చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి, పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖల మంత్రి దానసరి అనసూయ సీతక్ కు ములుగు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చింత నిప్పుల బిక్షపతి సోమవారం ఒక ప్రకటనలో ప్రత్యేక ధన్యవాదాలుతెలిపారు.
చట్ట సభలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసేందుకు ప్రవేశపెట్టిన 2025 బీసీ రిజర్వేషన్ బిల్లును ఆదివారం శాసనసభలో ప్రవేశపెట్టిన మంత్రి సీతక్క కు బిల్లు పాస్ కావడానికి సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, మంత్రి మండలి సభ్యులు, శాసనసభ్యులు శాసనమండలి సభ్యులు అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు కాంగ్రెస్ పార్టీ అంటేనే ఎప్పుడు బడుగు బలహీన వర్గాలకు అండగా ఉంటుందని దానికి నిదర్శనమే ఈ బీసీ బిల్లు బీసీలు రాజకీయంగా ఎదుగుదలకు ఈ బిల్లు ఎంతగానో ఉపయోగపడుతుందని కేంద్ర ప్రభుత్వం బీసీలపై ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్న బీసీ రిజర్వేషన్ బిల్లును తొందరగా పాస్ అయ్యే విధంగా చూడాలని ఈ సందర్భంగా బిక్షపతి కేంద్ర ప్రభుత్వాన్ని రాష్ట్రపతిని ఆయన కోరారు. బడుగు బలహీన వర్గాలు బీసీలు ఎప్పుడు కాంగ్రెస్ పార్టీకి అండగా ఉంటామని అన్నారు.

# ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి జిల్లా కలెక్టర్ పిప్రావీణ్య

సంగారెడ్డి, (భారత శక్తి ప్రతినిధి)సెప్టెంబర్ 1సంగారెడ్డి జిల్లా ,కలెక్టరేట్ కార్యాలయం సమావేశమందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి ప్రజలు ,పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలను, జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య, నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి ,అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్ , మాధురి ,డి ఆర్ ఓ పద్మజారాణి లకు విన్నవిస్తూ ఫిర్యాదులను సమర్పించారు. ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికివచ్చిన ఫిర్యాదులకు ప్రాధాన్యతనిస్తూ వెంటనే పరిష్కరించాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. కాగా రెవిన్యూ -16 , పౌరసరఫరాల శాఖ 03, డి ఆర్ డి ఓ 04, వివిధ శాఖలకు సంబంధించి 21 మొత్తంగా 44 ఫిర్యాదులు అందాయి. ప్రతి దరఖాస్తును జాగ్రత్తగా పరిశీలించి, సంబంధిత శాఖల అధికారి వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. సమస్యల పరిష్కా రానికి గడువులు నిర్దేశించి, ప్రజలకు త్వరితగతినస్పందించాలన్నారు. ప్రజలకు అండగా నిలబడటం ప్రజావాణి ఉద్దేశమని, ప్రజల సమస్యలను తీర్చడమే పరమ కర్తవ్యమని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# పల్వంచ గ్రామంలో అధిక వర్షాల వలన కూలిన ఇండ్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులు..

కామారెడ్డి జిల్లా, (భారత శక్తి ప్రతినిధి) సెప్టెంబర్ 01: గత ఐదు రోజుల నుంచి కురుస్తున్న వర్షాల వలన కామారెడ్డి నుంచి సిరిసిల్ల వెళ్లే బ్రిడ్జి పై నుంచి అధిక వరద వెళ్ళి బ్రిడ్జి చెడిపోయి రాకపోకలు ఆగిపోయినందున ఈ బ్రిడ్జిని సోమవారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వన్ క్షేత్రస్థాయిలో పరిశీలించి తాత్కాలిక రోడ్డు నుండి రాకపోకలు ప్రారంభించేలా త్వరగా మరమ్మతులు పనులు పూర్తి చేయాలనీ, తదుపరి రానున్న రెండు, మూడు రోజులు జిల్లాలో అధిక వర్ష సూచన ఉన్నది, కావున ఇట్టి రోడ్డుకు సంబంధించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆర్ అండ్ బి ఈఈ మోహన్ ను ఆదేశించారు. తదుపరి పల్వంచ గ్రామంలో సానిటేషన్ ను పరిశీలించి ఎక్కడ అపరిశుభ్ర పరిస్థితులు లేకుండా పగడ్బందిగా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో ను ఆదేశించారు. పల్వంచ గ్రామంలో అధిక వర్షాల వలన కూలిన ఇండ్లను పరిశీలించడం జరిగింది వాటికి సంబంధించిన ఆర్థిక సహాయం మంజూరుకు సంబంధించి బిల్లులు త్వరగా పంపాలని తహసీల్దార్ ని ఆదేశించారు. జిల్లాలో రేపటి నుంచి అధిక వర్షం పడే అవకాశం ఉన్నందున సిబ్బంది అందరూ కూడా నిరంతరం అప్రమత్తంగా ఉండి ఎటువంటి ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరగకుండా చూడాలనీ తాసిల్దార్ ని ఆదేశించారు. ఏదైనా



అత్యవసరమైతే తప్ప బయటకి వెళ్ళొద్దని ప్రజలకు సూచించారు.
అలాగే అంగన్వాడీ కేంద్రంను సందర్శించి వంట గదిని పరిశీలించి పిల్లలకు పరిశుభ్రంగా వండి వేడి పౌష్టికాహారం అందించాలని సూచించారు. అంగన్వాడీ చిన్నారులను ఎత్తుకొని ముద్దుచేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ తో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ చేస్తున్న తప్పుడు ప్రచారాలను తిప్పి కొట్టాలి..





ములుగు జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 01 (భారత శక్తి) : రేవంత్ రెడ్డి నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా అసెంబ్లీలో కాళేశ్వరంపైన కాంగ్రెస్ నాయకులు చేస్తున్న తప్పుడు ప్రచారాలను తెలంగాణ ప్రజలు తిప్పి కొట్టాలని బీఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జి బడే నాగజ్యోతి అన్నారు. సోమవారం ములుగు జిల్లా కేంద్రంలోని 163 వ జాతీయ రహదారిపై బి ఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి దిష్టిబొమ్మ దగ్ధం చేసి ధర్నా రాస్తారోకో నిర్వహించారు.
నాగజ్యోతి మాట్లాడుతూ కెసిఆర్ సారథ్యంలో ప్రాణాలకు తెగించి కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రం అత్యున్నత చట్టం సభ ఆయన తెలంగాణ అసెంబ్లీలోని నాలుగు కోట్ల ప్రజల హక్కులను రేవంత్ రెడ్డి కాలరాచాడని ఆమె తెలిపారు. పోరాటాలతో సాధించిన తెలంగాణ గడ్డపై ముఖ్యమంత్రిగా ఉండి ఆంధ్ర ప్రయోజనాల కోసం రేవంత్ రెడ్డి ఆరాటపడడం అత్యంత దుర్మార్గమైన చర్య అని పేర్కొన్నారు.
తెలంగాణకు వెన్నుపోటు పొడిచి ఏపీకి గోదావరి జిల్లాలను రాసి ఇచ్చేందుకు రేవంత్ రెడ్డి చేస్తున్న కుట్రలు అసెంబ్లీ సాక్షిగా బట్టబయలు అయ్యాయని అన్నారు. నిన్న అసెంబ్లీలో జరిగిందంతా తెలంగాణను బలిపెట్టి బనకచర్ల కోసం రేవంత్ ఆడిన బాగోతం తప్ప ఇంకోటి కాదని దియపట్టారు. కాళేశ్వరంపై సిబిఐ విచారణ అనేది ఒక పార్టీ పైన జరుగుతున్న దాడి కాదు మొత్తంగా తెలంగాణను ఏడారిగా మార్చే విద్రోహ చర్యగా భావిస్తున్నామని అన్నారు, ఒక వైపు రేవంత్ మరోవైపు బాబు ఇంకోవైపు మోడీ ముగ్గురు కలిసి తెలంగాణను శాశ్వతంగా దెబ్బతీసే దుర్మార్గమైన కుట్రలు తెరతీశారని ఆరోపించారు.
పాత బాస్ కు రిటర్న్ గిఫ్ట్ ఇచ్చేందుకు నమ్మి ఓటేసిన తెలంగాణ ప్రజలకు బలి చేసేందుకేనని అన్నారు.
తెలంగాణ వరప్రదాయని కాళేశ్వరం ప్రాజెక్టును బలి చేసేందుకు బాబు తెరపైకి తెచ్చిన బనకచర్ల తోనే ఈ మొత్తం కుట్రలకు బీజం పడిందని తెలిపారు. ఒకవైపు బనకచర్ల ముప్పుతో పాటు ఇచ్చంపల్లి ని తెరపైకి తెచ్చి మొత్తంగా మేడిగడ్డను ముంచే కుతంత్రం చేస్తున్నారు. తెలంగాణ రైతుకు మరణ శాసనం రాయాలన్నది ముగ్గురు కలిసి ఆడుతున్న పన్నాగమని ఆమె అన్నారు.
కాళేశ్వరం కమిషన్ నుంచి సిబిఐ విచారణ దాకా ప్రతి దాని వెనక మోడీ చంద్రబాబు రేవంత్ ఈ ముగ్గురు హస్తం ఉందని ఆమె తెలిపారు.
ప్రియాంక గాంధీ సిబిఐ ఈడీలను ప్రతిపక్ష పార్టీల ప్రభుత్వాలను కూల్చడానికి వారిని వేదించడానికి మోడీకి వాడుకుంటున్నారని నిలదీయలేదా..
అప్పుడు సిబిఐ తప్పు అయినప్పుడు ఇప్పుడు ఉప్పు ఎలా అవుతుందని, న్యాయస్థానాలపై నమ్మకం ఉందని కోర్టులో నిలబడి గోష్ నివేదిక రుచిగా చూపెట్టి బిఆర్ఎస్ ను దెబ్బతీయాలని చూస్తే పార్టీ శ్రేణులే కాదు తెలంగాణ ప్రజలు ఊరుకోరని ఆమె తెలిపారు.
ఈ కార్యక్రమంలో ములుగు మండల అధ్యక్షుడు సానికొమ్ము రమేష్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసే కాళేశ్వరంపై కుట్రలు..


ములుగు జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 01 (భారత శక్తి) : తెలంగాణకు వరప్రధాయని లాంటి కాళేశ్వరం ప్రాజెక్టు మీద జరుగుతున్న తతంగం అంతా మోడీ, రేవంత్ రెడ్డి కలిసి చేస్తున్న కుట్ర లని బీఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ వై.సతీష్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో ఆరోపించారు. సంక్షేమ ఫలాలతో దేశానికే తెలంగాణను రోల్ మోడల్ గా నిలిపిన బీఆర్ఎస్ పార్టీని ఖతం చేయాలని రేవంత్ రెడ్డి ద్వారా మోడీ కుట్ర చేస్తున్నారని అన్నారు. కమిషన్ రిపోర్ట్ చూస్తే ఈ విషయం తేటతెల్లమవుతోందని తెలిపారు.
కాళేశ్వరంపై అంతా కమిషన్ చూసుకుంటుందని మొదట రేవంత్ రెడ్డి చెప్పారన్నారు. కానీ చర్యలకు సంబంధించి ప్రభుత్వానిదే నిర్ణయం అని ఘోష్ చెప్పారని వివరించారు. రేవంత్ రెడ్డి దీనిని తీసుకెళ్లి మోడీ పెంపుడు చిలుక అయిన సిబిఐ చేతిలో పెడుతున్నారని విమర్శించారు. మోడీ చెప్పినట్టు సీబీఐ ఆడుతుందన్నరు. దీనికితోడు.. అర్థరాత్రి అసెంబ్లీలో చర్చించి.. రెండు గంటలకు సభ ముగించి.. అప్పుడే అసెంబ్లీ ప్రతులు తయారు చేశారని.. ఉదయం 10 గంటల లోపే సీబీఐకి అప్పగించారన్నారు. ఇంత ఆగమేఘాల మీద సభ పెట్టి.. అర్థరాత్రి



సమయంలో చర్చించి.. తెల్లవార గానే సీబీఐకి అప్పగిం చాల్సిన అవసరం ఏంటని ప్రశ్నించారు. ఏ కుట్రా లేకపోతే.. సర్కారుకు, రేవంత్ రెడ్డికి ఎలాంటి దురుద్దేశం లేకపోతే అంత ఆగమాగం చేయాల్సిన అవసరం ఏంటన్నారు. గతంలో కాళేశ్వరం ప్రాజెక్టుకు వ్యతిరేకంగా ఇచ్చిన ఎన్డీఎస్ఏ మోడీ చేతిలో తోలుబొమ్మ అని.. ఇప్పుడు సీబీఐ కూడా తోలుబొమ్మేనని ఆయన అన్నారు. రేవంత్ రెడ్డి తాను కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రినని చెప్పుకుంటూ.. పూర్తిగా మోడీ చేత.. మోడీ కొరకు.. మోడీ వలన పనిచేస్తున్నారని సతీష్ రెడ్డి ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా తెలంగాణకు కేసీఆర్ చేసిన మంచి ఏంటో ప్రజలందరికి తెలునన్నారు. అలాగే.. రేవంత్ రెడ్డి, బీజేపీ కలిసి ఆడుతున్న నాటకమని ప్రజలకు తెలిసిపోయిందని పేర్కొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ డిసిసి అధ్యక్షులు కైలాస్ శ్రీనివాసరావు మీడియా సమావేశం..

కామారెడ్డి జిల్లా, (భారత శక్తి ప్రతినిధి) సెప్టెంబర్ 01: కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డిసిసి అధ్యక్షులు కైలాస్ శ్రీనివాసరావు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బిఆర్ఎస్ హయాంలో 10 సంవత్సరాల కాలంలో ఎన్నో విపత్తులు జరిగాయి. ఏ రోజు కూడా స్పందించలేదు, నష్టపరిహారం అందించలేదు, వారిని పరామర్శించిన పాపాన కూడా పోలేదని, తెలిపారు.



ఆదివారం బిఆర్ఎస్. నాయకులు మీడియా సమావేశం పెట్టి మంత్రులు తూతూ మంత్రంగా తిరుగుతున్నారని మాట్లాడుతున్నారని అన్నారు.
ప్రభుత్వం, ప్రభుత్వ అధికార యంత్రాంగం సకాలంలో స్పందించి చర్యలు చేపట్టడం ద్వారా ప్రాణా నష్టం జరగలేదు. విపత్తు సమయంలో రాజకీయాలు చేయకుండా సహాయం చేయాలనే ఇంగిత జ్ఞానం కూడా లేకుండా పోయింది.
ముఖ్యమంత్రి స్వయంగా వచ్చి పర్యవేక్షించి రివ్యూ చేయాలనుకున్నారు, వాతావరణం అనుకూలం లేనందున కామారెడ్డిలో దిగలేకపోయారు.
హెలికాప్టర్ లో వచ్చి ఏరియల్ సర్వే చేశారు.
హుటాహుటిన మంత్రులను అధికారులను అప్రమత్తం చేసి జరిగిన నష్టాన్ని అంచనా వేయడానికి ప్రయత్నం చేస్తున్నారు.
ఎస్ డి ఆర్ ఎఫ్, ఎన్ డి ఆర్ ఎఫ్, బృందాలు పోలీస్ శాఖ, రెవెన్యూ శాఖ, విద్యుత్ శాఖ, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, షబ్బీర్ ఆలీ ఫౌండేషన్ వారు, యుద్ధ ప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టి ప్రాణ నష్టం జరగకుండా కష్టపడ్డారు.
నివాసం కోల్పోయిన వారికి కళ్యాణ మండపాల్లో నివాసం ఏర్పాటు చేశారు.
ప్రతిరోజు పట్టణంలో 3,000 మందికి మండలాల్లో 2000 మందికి అన్నదానం చేయడం జరిగిందని తెలిపారు.
తక్షణ సహాయం కింద 11,500 ప్రకటించి విడుదల చేశారు. షబ్బీర్ ఆలీ అభ్యర్థన మేరకు ఎమ్మెల్సీల బృందం పర్యటించి అధికారులు, నాయకులు, మంత్రులు పర్యటించిసర్వేలు నిర్వహించి జరిగిన నష్ట అంచనాలు ప్రభుత్వానికి పంపించడం జరిగింది. త్వరలో నష్టపోయిన వారందరికీ ప్రభుత్వం ఆదుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.


# చరిత్ర సృష్టించిన ఏరియా హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ సునీల్..



మణుగూరు,సెప్టెంబర్ 01 (భారతశక్తి): మొట్ట మొదటిసారిగా ఆగష్టు నెలలో 100 కాన్పులు చేసి చరిత్ర సృష్టించిందని ఏరియా హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ సునీల్ హర్షం వ్యక్తం చేశారు. సోమవారం ఏరియా హాస్పిటల్ నందు సూపరిండెంట్ విలేకరులతో మాట్లాడుతూ 2023 సెప్టెంబర్ నెలలో 87 ప్రసవాలు జరిగాయని తెలిపారు. అప్పటి నుండి ఇప్పటి వరకు ఇలాంటి రికార్డు చేరుకోవడానికి రెండు సంవత్సరాల కాలం పట్టిందన్నారు. గైనకాలజిస్ట్ డాక్టర్లు లేకపోవడంతో ప్రసవాల కోసం భద్రాచలం ఏరియా హాస్పిటల్ కు తరలించేవారన్నారు. అలాంటిది నేడు ఒక్క నెలలో 100 ప్రసవాలు చేసి రికార్డు సాధించడం పట్ల ఏరియా హాస్పిటల్ వైద్య నిపుణులు హర్షం వ్యక్తం చేశారు. దీనికి కారణం స్పెషలిస్ట్ వైద్య నిపుణుల్ని నియమించి వారికి అదనపు ఇన్సెంటివ్స్ లను అందించి ప్రోత్సహించిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఏరియా హాస్పిటల్ అభివృద్ధికి వెన్నంటే ఉండి నిరంతరం ప్రోత్సహిస్తున్న స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, జిల్లాలోని వైద్య విధాన పరిషత్ ఆసుపత్రులను ఉన్నత స్థాయిలో ఉంచేందుకు నిరంతరం కృషి చేస్తూ ఎప్పటికప్పుడు మార్గ నిర్దేశం చేస్తున్న డిసిహెచ్ఎస్ డాక్టర్ రవి బాబులకు సూపరిండెంట్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ ఘనత సాధించడంలో కృషి చేసిన గైనకాలజిస్ట్ వైద్యులు డాక్టర్ పద్మ, డాక్టర్ అజంతా, అనస్థీసియా డాక్టర్ ప్రసాద్ రావు, పిల్లల వైద్యులు డాక్టర్ శ్రీదేవి,డాక్టర్ సుప్రియాలను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఆర్.యం.ఓ జనరల్ మెడిసిన్ డాక్టర్ మూర్తి సాయి మోహన్, రేడియోలాజిస్ట్ డాక్టర్ ప్రణవ్, మిడ్ వైఫ్, హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ

## నివేదిక ఆధారంగా నిధులు మంజూరు..



కామారెడ్డి జిల్లా (భారత శక్తి ప్రతినిధి) సెప్టెంబర్ 01: కామారెడ్డి పట్టణంలోని జి.ఆర్. కాలనీలో 45 కుటుంబాలకు కౌండిన్య కాలనీలో 22 కుటుంబాలకు మొత్తం 67 ఇండ్ల మరమ్మతుకు ఒక్కొక్క ఇంటికి ప్రభుత్వం తరఫున 11,500 వారి అకౌంట్లో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. ఇదే కాకుండా కామారెడ్డి పట్టణంలో పాక్షికంగా దెబ్బతిన్న ఇండ్లకు తక్షణ సహాయం కింద 67 కుటుంబాలకు 4000 రూపాయల చొప్పున వారి ఖాతాలో జమ చేయడం జరుగుతుంది. కామారెడ్డి నియోజకవర్గంలోని గ్రామాల్లో దాదాపు 60 ఇండ్లు పాక్షికంగా దెబ్బతిన్నాయి వారికి కూడా 4000 చొప్పున వారి ఖాతాలో జమ చేయడం జరుగుతుంది. అలాగే ప్రభుత్వ శాసనమండలి కమిటీ, ప్రభుత్వ అధికారులు సర్వే చేసి పూర్తి వివరాలు పంపించిన తర్వాత నష్టపోయిన కుటుంబాలకు పూర్తిస్థాయిలో నష్టపరిహారం అందించి వారి కుటుంబాలను ఆదుకుంటామని షబ్బీర్ అలీ పేర్కొన్నారు.


# ప్రజావాణి దరఖాస్తులకు పరిష్కారం చూపాలి..



ములుగు జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 1 (భారత శక్తి) : ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులకు వెంటనే పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు.
సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 50 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు కు విన్నవిస్తూ అర్జీలను అందించారు. దరఖాస్తుల లో పేర్కొన్న సమస్యల పై క్షుణ్ణంగా పరిశీలించి, వెంటనే పరిష్కరించుటకు తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖ అధికారులకు కలెక్టర్సూచించారు. ప్రజావాణిలో 50 దరఖాస్తులు రాగా అత్యధికంగా గృహ నిర్మాణ శాఖకు 09, భూ సమస్యలు 08, ఉపాధి కల్పనకు 05, పెన్షన్ 05, ఇతర శాఖలకు సంబంధించినవి 23 దరఖాస్తులను కలెక్టర్ సంబంధిత అధికారులకు సరఫరా చేశారు.
అనంతరం కలెక్టర్ మాట్లాడుతూగోదావరి పరివాహక ప్రాంతంలో వాజేడు, వెంకటాపురం, ఏటూరు నాగారం, కన్నాయిగూడెం, మంగపేట మండలాల పరిధిలోని గ్రామాల అధికారులు, ప్రజలు నిత్యం అప్రమత్తంగా ఉండాలని, ఉధృతంగా పారుతున్న గోదావరి కారణంగా ఇప్పటికే మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేశామని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ నెల 6 వరకు జిల్లా లో వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు అందరు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. జిల్లా లో చెరువులు, కుంటల వద్దకు ప్రజలు పశువులను మేతకు తీసుకుపోవద్దని, చేపల వేటకు వెళ్ళవద్దని, ప్రవహిస్తున్న నీటిలోఈత కొట్టరాదని అన్నారు.
జిల్లాలోని లోతట్టు గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, జిల్లా యంత్రాంగం తీసుకుంటున్న ముందస్తు చర్యలకు ప్రజలు సహకరించాలని కోరారు. వర్షాకాలం, వరదల దృష్ట్యా తక్షణ సహాయం కొరకు కలెక్టరేట్ టోల్ ఫ్రీ నెంబర్ 18004257109 కు కంట్రోల్ రూమ్లో 24 గంటలు అధికారులు, సిబ్బంది షిఫ్టుల వారిగా అందుబాటులో ఉంటూ, వర్షానికి, జలమాయమైయ్యే ప్రాంతాల సమస్య కు సంబంధించిన ఫిర్యాదులు అందిన వెంటనే సంబంధిత శాఖల అధికారులను తక్షణ పరిష్కార నిమిత్తం పంపడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.
ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్, వివిధ జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి, పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ తో ఎంతో మంది పేదలకు లబ్ది ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి..

ఎల్బీనగర్, సెప్టెంబర్ 01( భారత శక్తి):



బాధితురాలి కుమారుడు హరీష్ కి 2,50,000 రూపాయల ఎల్ఓసీ అందజేస్తున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి.చైతన్యపురి డివిజన్ పరిధిలోని భవాని నగర్ నందు నివాసం ఉండే తిరుమల మైథిలి గుండెకు సంబంధించిన పలు సమస్యలతో బాధపడుతున్న నేపథ్యంలో అయితే వారి యొక్క ఆర్థికస్థితులు బాగలేక వారు వారి యొక్క కుటుంబసభ్యులు ఎల్బీ నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డిని సంప్రదించారు.వెంటనే స్పందించిన సుధీర్ రెడ్డి ఆపరేషన్ కు కావలసిన డబ్బుల వివరాలను ముఖ్యమంత్రి సహాయనిదికి దరఖాస్తు చేయడం జరిగింది.దానికి గాను వారికి 2,50,000(రెండు లక్షల యాబై వేల రూపాయలు) ఎల్ఓసీ చెక్కు మంజూరు అయినది.ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ, పేదల ఆరోగ్య పరిరక్షణకు సీయం సహాయనిధి దోహదపడుతుందని అన్నారు.ఈ పథకం పేదలకు ఓ వరం లాంటిదని అన్నారు.పేద ప్రజలకు నాణ్యమైన అధునాతన వైద్య సేవలను పొందేందుకు సీ.ఎం.సహాయనిధి అండగా ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో భారాస నాయకులు సదానంద్ రెడ్డి,పల్లం శ్రీనివాస్,ఫనిష్ పాల్గొన్నారు.

# విఘ్నేశ్వరుని ఆశీస్సులు అందరిపై ఉండాలి


మహిళా కమిషన్ చైర్ పర్సన్ నేరెళ్ల శారద..



ఎల్బీనగర్, సెప్టెంబర్ 01 (భారత శక్తి):మహేశ్వరం నియోజకవర్గం ఆర్కే పురం డివిజన్ పరిధిలోని వాసవి కాలనీ నివాసుల సంక్షేమ సంఘము అధ్యక్షుడు గౌరీశెట్టి చంద్రశేఖర్ గుప్త ఆధ్వర్యంలో మహా గణపతి 38వ నవరాత్రి మహోత్సవాలలో భాగంగా ఐదవ రోజు నిర్వహించిన పూజా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్ పర్సన్ నేరెళ్ళ శారద, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించి వారికి బహుమతులను ప్రధానం చేశారు..ఈ కార్యక్రమంలో వాసవి కాలనీ మహిళలు చిలుక మధుర రెడ్డి, అయిత ధనలక్ష్మీ, బచ్చు రత్నమాల, వెంపటి జ్యోతి, వనం విజయ, తమన్నా సుజాత, లక్ష్మీ సుబ్రమణ్యం, మేఘమాల, భ్రమరాంబ, హైమావతి, శిరీష, చంద్రకళ, రాధా, సుచిత్ర, కమల కుమారి, విజయలక్ష్మి,పద్మ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి కలెక్టర్ సందీప్ కుమార్ ఝా..

రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 01 (భారత శక్తి) : ప్రతి విద్యార్థి



పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఉపాధ్యాయులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు.రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సోమవారం ఉదయం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజనం సిద్ధం చేసే గదికి వెళ్లారు. ఆహార పదార్థాలు సిద్ధం చేస్తుండగా,పరిశీలించారు. అనంతరం 6 నుంచి 10 తరగతి గదుల్లోని విద్యార్థుల ను పలు ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు.విద్యార్థులకు ఉపాధ్యాయులు పాఠ్యాంశాలు బోధిస్తుండగా, పరిశీలించారు. 10 వ తరగతి విద్యార్థులకు ఫిజిక్స్ పాఠాలు బోధించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడారు. ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని,అన్ని సబ్జెక్టుల పాఠ్యాంశాలు నిత్యం చదివించాలని,రాయించాలని సాధన చేయించాలని సూచించారు.విద్యాలయం ఆవరణ నిత్యం పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని ఆదేశించారు. ఆవరణ అంతా మున్సిపల్ సిబ్బందితో శుభ్రం చేయించాలని సూచించారు.

# ఐఐఐడీ ఐ3 సిరీస్-6లో పాల్గొన్న గీతం ఆర్కిటెక్చర్ విద్యార్థులు..




సంగారెడ్డి, (భారతశక్తి ప్రతినిధి)సెప్టెంబర్ 1 ఇండియన్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ ఇంటీరియర్ డిజైనర్స్ (ఐఐఐడీ) ఇటీవల జవహర్ లాల్ నెహ్రూ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ విశ్వవిద్యాలయం (జేఎన్ఏఎఫ్ఏయూ) హైదరాబాదులో నిర్వహించిన ప్రతిష్టాత్మక ఐ3 సిరీస్-6లో గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ ఏడో సెమిస్టర్ విద్యార్థులు పాల్గొన్నారు. హైదరాబాదు చుట్టుపక్కలున్న ఆర్కిటెక్చర్ విద్యార్థులు, నిపుణులను ఓ వేదిక మీదకు తీసుకొచ్చి, వారి అనుభవాలను ఇతరులతో పంచుకోవడానికి ఈ వేదిక దోహదపడింది. ప్రముఖ అభ్యాసకులతో ప్రత్యక్ష పరస్పర చర్య ద్వారా వర్ధమాన ఆర్కిటెక్టులు, డిజైనర్లలోని డిజైన్ ప్రక్రియ యొక్క సూక్ష్మ నైపుణ్యాలను బహిర్గతం చేయడం లక్ష్యంగా ఐ3 సిరిస్-6ను నిర్వహించారు.బొమ్మారెడ్డి శ్రీధర్ రెడ్డి, మేఘనా దులాని గెహెన్వర్, మానస దేవభక్తునితో సహా ప్రముఖ ఆర్కిటెక్టులు ఈ కార్యక్రమంలో పాల్గొని, స్ఫూర్తిదాయకమైన ప్రసంగాలు చేశారు. సమకాలీన డిజైన్ సవాళ్లు, వినూత్న పరిష్కారాలపై విలువైన అంతర్దృష్టులను అందించారు. ఆకర్షణీయమైన ప్రశ్నోత్తరాలతో ముగిసిన ఈ కార్యక్రమం, వక్తలతో విద్యార్థులు సన్నిహితంగా సంభాషించడానికి, వృత్తిపై లోతైన దృక్పథాలను పొందేందుకు వీలు కల్పించింది. గీతం తరపున అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆర్. స్నిగ్ధ రాయ్ విద్యార్థులను సమన్వయం చేశారు.ఈ కార్యక్రమంలో దాదాపు 10-12 ఆర్కిటెక్చర్, డిజైన్ కళాశాలలకు చెందిన 300 మందికి పైగా విద్యార్థులు పాల్గొన్నారు. విభిన్న ఆలోచనలు, అభ్యాసాలకు ఇదో వేదికగా తోడ్పడడమే గాక, ఔత్సాహిక ఆర్కిటెక్టులలో ప్రొఫెషనల్ నెట్ వర్కింగ్, సహకార అభ్యాసానికి బాటలు వేసిన ఓ సుసంపన్నమైన అనుభవంగా మిగిలింది.

# ప్రభుత్వం కల్పిస్తున్న ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి: జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



సంగారెడ్డి, ( భారత శక్తి ప్రతినిధి)సెప్టెంబర్ 1ప్రభుత్వం వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అందజేస్తున్న ఉచిత శిక్షణను అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య , సోమవారం సంగారెడ్డి లో జిల్లా బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలోవెనుకబడిన తరగతుల కు చెందిన నిరుపేద కుటుంబాలకు చెందిన యువకులకు ఉన్నత ఉద్యోగుల సాధన కోసం ప్రారంభించిన టీజీపీఎస్సీ గ్రూప్ ఎగ్జామ్ లు ఆర్ఆర్బి , స్టాప్ సెలక్షన్ కమిషన్ పరీక్షలు, బ్యాంకింగ్ పరీక్షల శిక్షణ తరగతులను కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా అభ్యర్థుల నిర్దేశించి ఆమె మాట్లాడారు. ప్రభుత్వం వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో టీజీపీఎస్సీ గ్రూప్స్ పరీక్షలు, ఆర్ ఆర్ బి బ్యాంకింగ్, పరీక్షల కు పోటీపడే నిరుపేదల కోసం ఉచితంగా శిక్ష ఆనందిస్తున్నది. అన్నారు. నైపుణ్యం గల శిక్షకుల సహాయంతో నాణ్యమైన స్టడీ మెటీరియల్ సైతం అభ్యర్థులకు ఉచితంగా అందజేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ పోటీ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు తమ అధ్యాపకులు చెప్పే విషయాల పై పూర్తి పట్టు సాధించాలన్నారు. ప్రతి విషయాన్ని నిశితంగా పరిశీలించే అలవాటుతో పాటు తమ జ్ఞాపకశక్తిని పెంపొందించుకోవాలని సూచించారు. ప్రతి విషయంపై అవగాహన కలిగి ఉన్నప్పుడే పోటీ పరీక్షల్లో రాణించగలుగుతారని ఏదైనా విషయాలలో సందేహాలు ఉంటే వాటిని వెంటనే నివృత్తి చేసుకోవాలని అభ్యర్థులకు సూచించారు. అన్ని పోటీ పరీక్షలకు కామన్ గా ఉండే జర్నల్ నాలెడ్జ్, కరెంట్ అఫైర్స్ పై అభ్యర్థులు పట్టు సాధించాల్సిన అవసరం ఉందన్నారు. ఇండియన్ ఎకనామి ,పోలిటి, మెంటల్ ఎబిలిటీ టి అంశాలను క్షుణ్ణంగా చదవాలని అభ్యర్థులకు సూచించారు. ఈ శిక్షణలో అభ్యర్థులు అన్ని రంగాలలో నైపుణ్యం సాధించి ప్రభుత్వ ఉద్యోగాలు పొందాలని ఈ సందర్భంగా కలెక్టర్ ఆకాంక్షించారు. పోటీ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులకు ప్రభుత్వపరంగా అన్ని రకాల సహాయ సహకారాలు అందించనున్నట్లు కలెక్టర్ తెలిపారు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాన్ని అభ్యర్థులు సద్వినియోగం చేసుకొని జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ అధికారి ఆకారపు జగదీష్, స్టడీ సర్కిల్ డైరెక్టర్ ప్రవీణ్, ఆఫీస్ స్టాఫ్ పాల్గొన్నారు.

# ప్రజావాణితో సమస్యల పరిష్కారం-కలెక్టర్ సందీప్ కుమార్ ఝా..



రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 01 (భారత శక్తి) : ప్రజావాణితో సమస్యలకు పరిష్కారం లభిస్తుందని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం ప్రజావాణి నిర్వహించి ప్రజల నుంచి కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సోవ-ంవారం అర్జీలు స్వీకరించారు. అనంతరం ఆయా సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు ప్రజావాణికి మొత్తం 126 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు.రెవెన్యూ శాఖకు 37, హౌసింగ్ శాఖకు 20, డీఆర్డీఓకు 10, 2జిల్లా విద్యాధికారికి 9, మున్సిపల్ కమిషనర్ సిరిసిల్ల, జిల్లా ఉపాధి కల్పన అధికారికి 7 చొప్పున, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి 5, ఎస్డీసీ, ఎస్పీ ఆఫీస్ కు 4 చొప్పున, జిల్లా పంచాయతీ అధికారి, సెస్ కార్యాలయానికి 3 చొప్పున, జిల్లా వ్యవసాయ అధికారి, జిల్లా నీటి పారుదల శాఖ అధికారి, ఎస్సీ కార్పొరేషన్, ఏ డీ ఎస్ ఎల్ ఆర్, జిల్లా ఉద్యానవన అధికారికి రెండు చొప్పున, జిల్లా వైద్యాధికారి, ఈఈ మిషన్ భగీరథ, సబ్ రిజిస్టర్ సిరిసిల్ల, ఈఈ పీఆర్, డిస్ట్రిక్ట్ మైనార్టీ ఆఫీస్, ఎంపీడీఓ తంగళ్ళపల్లి, ఇల్లంతకుంటకు ఒకటి చొప్పున వచ్చాయి.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) గడ్డం నగేష్, సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు, వేములవాడ ఆర్డీవో రాధాభాయ్, జడ్పీ సీఈవో వినోద్ కుమార్, డీఆర్డీఓ శేషాద్రి, జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో,సెప్టెంబర్ 01 (భారత శక్తి ) :జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని, ప్రజల ఫిర్యాదులను స్వయంగా స్వీకరించారు. ప్రతి ప్రజావాణి దరఖాస్తును పరిశీలించి తక్షణమే పరిష్కరించాలన్నారు. మండలాల వారీగా పెండింగ్‌లో ఉన్న ప్రజల సమస్యలను సంబంధిత శాఖలు సమన్వయంతో పరిష్కరించాలి అని కలెక్టర్ ఆదేశించారు.

ప్రజావాణి అనంతరం కలెక్టర్ సమీక్షిస్తూ, అధికారులు వరద సమయంలో తీసుకున్న తగు చర్యలను ప్రశంసిస్తూ, ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలకు అనారోగ్య సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. అదనంగా, వరద నష్ట నివేదికలు సిద్ధం చేయడం, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో వేగం పెంచడం, ప్రధానమంత్రి ఆవాస్ యోజనకు సంబంధించిన లబ్ధిదారుల ఎంపిక సర్వేను త్వరితగతిన పూర్తి చేయడం, వనమహోత్సవంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని పూర్తి చేయడం, ప్రభుత్వ బడులను ఎప్పటికప్పుడు పరిశీలించి తక్షణ చర్యలు ఈ ప్రజావాణి లో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# బాసర శ్రీ జ్ఞాన సరస్వతి దేవస్థానానికి ప్రత్యేక అధికారిగా బైంసా సబ్ కలెక్టర్ సంకేత్ కుమార్



ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, (భారత శక్తి) సెప్టెంబర్ 01: బాసరలోని శ్రీ జ్ఞాన సరస్వతి దేవస్థానానికి గత రెండేళ్లుగా రెగ్యులర్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ లేని నేపథ్యంలో ఆలయ పరిశుభ్రత, నిర్వహణపై ఫిర్యాదులు ఉన్నాయని, ఈ నేపథ్యంలో ఆలయ వ్యవస్థను బలోపేతం చేసి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు భైంసా సబ్ కలెక్టర్ సంకేత్ కుమార్ ను ప్రత్యేక అధికారిగా నియమించినట్లు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు.

సబ్ కలెక్టర్ దేవస్థానం యాజమాన్యంతో సమన్వయం చేస్తూ ఆలయ పరిశుభ్రత, భద్రత, ప్రజా సౌకర్యాలను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. ముఖ్య పండుగలు, భక్తుల రద్దీ సందర్భాలలో జిల్లా కలెక్టర్ ప్రతినిధిగా సమన్వయంతో పనిచేస్తూ ఆలయ పరిపాలనలో అభివృద్ధి తీసుకురావాలని కలెక్టర్ ఆదేశించారు.

# ప్రముఖ కవి, పండితుడు చౌడూరి నరసింహారావుకు మహాకవి దాశరథి కృష్ణమాచార్యుల పురస్కార ప్రదానం




హైదరాబాద్, (భారత్ శక్తి )సెప్టెంబర్ 1 :
నా తెలంగాణ కోటి రతనాల వీణ అని సగర్వంగా ఎలుగెత్తి చాటి తెలంగాణ ప్రజలను జాగృతం చేసిన కలం యోధుడు కవితా పయోనిధి మహాకవి దాశరథి కృష్ణమాచార్యుల శత జయంతి సందర్భంగా ఆదివారం నాడు బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలోని సమావేశ మందిరంలో న్యూ నాగోలుకు చెందిన ప్రఖ్యాత కవి, సంస్కృతాంధ్ర భాష పండితుడు, పత్రికా రచయిత, విమర్శకుడు, కవితా కళా ప్రపూర్ణ చౌడూరి నరసింహారావు కు మహాకవి దాశరధథి కృష్ణమాచార్యుల పురస్కార ప్రదానం అతిథుల చేతుల మీదుగా ఘనంగా నిర్వహించబడింది.

ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ అపూర్వ అధ్యక్షుడు లయన్ డాక్టర్ ఇ. ఎస్. సూర్యనారాయణ సర్వే జనాః సుఖినోభవంతు ఉపాధ్యక్షుడు లయన్ ఇ. సూర్య తేజ సుబ్రాంత్ మాట్లాడుతూ ఇప్పటికే ఎన్నో పురస్కారాలను అందుకున్న బహుముఖ ప్రజ్ఞాశాలి, విద్యావేత్త చౌడూరి నరసింహారావు ని మహాకవి దాశరధి కృష్ణమాచార్యుల పురస్కారంతో గౌరవించడం ఎంతో సముచితమని మేము భావిస్తున్నామని అన్నారు.

మహాకవి దాశరధి పురస్కార గ్రహీత చౌడూరి నరసింహారావు మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజల స్వాభిమాన సంకేతమైన మహాకవి దాశరధి కృష్ణమాచార్యుల పురస్కారం అందుకోవడం తనకు పూర్వజన్మ సుకృతమని, ఈ పురస్కారం లభించడం పట్ల తనకు ఎంతో సంతోషంగా ఉందని, ఆనందాన్ని వ్యక్తం చేస్తూ.. ఈ పురస్కారం నాకు ఇంకా బాధ్యతను పెంచిందని భావిస్తున్నానని తెలియజేశారు.

ఈ పురస్కారాన్ని ప్రధానం చేసిన లైన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ అపూర్వ మరియు సర్వే జనాః సుఖినోభవంతు సంస్థల అధ్యక్షులకు కార్యవర్గ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు.లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ అపూర్వ సర్వేజనా సుఖినోభవంతు సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించబడిన ఈ ఘన సన్మాన సభకు కేంద్ర ప్రభుత్వ సంస్థ జాతీయ వినియోగదారుల మండలి అధ్యక్షులు
మందడి కృష్ణారెడ్డి అధ్యక్షత వహించగా, డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ డాక్టర్ జి. మహేంద్ర కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేశారు.

ఇంకా ఈ సభలో లయన్ డాక్టర్ జి. శశికాంత్, లయిన్ జి. చెన్నకేశవరెడ్డి, లయన్ జూలూరి రఘు, లయన్ బండారు ప్రభాకర్, లయిన్ డాక్టర్ కే. యాదయ్య గౌడ్, లయిన్ డాక్టర్ బండారు సుజాత శేఖర్, లయిన్ పి ఆర్ కె నాగరాజు లైన్ జి రఘుపతి రెడ్డి, లయిన్ ఉమా శంకర్ రెడ్డి, లయిన్ డాక్టర్ ఎల్. మహేష్, లయిన్ ఎస్. పవన్ కుమార్ తదితరులు వివిధ హోదాలలో పాల్గొన్నారు.

ఉభయ తెలుగు రాష్ట్రాల నుండి విచ్చేసిన కవులు, కవయి-ంత్రులు, రచయితలు, రచయిత్రులు, విద్యావేత్తలు, కళాకారులు అధిక సంఖ్యలో పాల్గొన్న ఈ సభను ఆద్యంతం లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ అపూర్వ అధ్యక్షుడు లయిన్ డాక్టర్ ఇ. ఎస్ సూర్యనారాయణ, సర్వే జనాః సుఖినోభవంతు ఉపాధ్యక్షుడు సూర్యతేజ సుబ్రాంత్ సంయుక్తంగా పర్యవేక్షించారు.

సభకు ముందు చిన్నారులు ప్రదర్శించిన పలు నృత్య ప్రదర్శనలు అత్యంత అద్భుతంగా ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశాయి. సభా అద్యంతం ఉత్సాహభరితంగా జరిగింది.




# వివాహ వేడుకలకూ వెళ్లడం లేదు

అనుష్క- రానా ఫోన్ ఇంటర్వ్యూ

ఎలాంటి పాత్రలోనైనా తనదైన శైలిలో నటించి మెప్పిస్తారు అనుష్క . ఇప్పుడు 'ఘాటీ' అంటూ భిన్నమైన కథతో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమయ్యారు. ఆమె ప్రధానపాత్రలో క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా సెప్టెంబర్ 5న ప్రేక్షకుల ముందుకు రానుంది. చింతకింది శ్రీనివాసరావు కథ అందించారు. ఈ చిత్రం ప్రమోషన్స్‌లో అనుష్క ఆఫ్‌స్క్రీన్‌లో పాల్గొంటున్నారు. తాజాగా నటుడు రానా ఆమెతో ఫోన్‌లో ఓ ఇంటర్వ్యూ చేశారు. అందులో అనుష్క 'ఘాటీ' విశేషాలను పంచుకున్నారు.

"ఆంధ్రా- ఒడిశా బార్డర్‌లో ఈ సినిమా చిత్రీకరణ జరిగింది. 'బాహుబలి', 'అరుంధతి' తర్వాత వరుసలో 'ఘాటీ' నిలుస్తుంది. ఇందులోని వయోలెన్స్‌ను పక్కన పెడితే.. ఈ కథ ఇప్పటి సమాజంలోని పరిస్థితులకు సరిపోతుంది. క్రిష్ నాకెప్పుడూ గొప్ప పాత్రలు ఇస్తారు. 'వేదం'లో సరోజ కూడా చాలా సున్నితమైన పాత్ర. దాన్ని ఆయన గొప్పగా చూపించారు. నా కెరీర్‌లో గుర్తిండిపోయే పాత్రల్లో అదీ ఒకటి. ఇప్పుడు 'ఘాటీ'లో 'షీలావతి' కూడా అలాంటి గుర్తింపునే ఇస్తుంది" అని చెప్పారు.'ఇకపై ఇలానే మూడేళ్లకు ఒక సినిమా చేస్తావా, నిన్ను కలిసి సుమారు 10 ఏళ్లు అవుతోంది' అని రానా అడగ్గా దానికి స్వీటీ నవ్వుతూ బదులిచ్చారు. "మంచి స్క్రిప్ట్‌లు ఎంపిక చేసుకుంటున్నాను. వచ్చే ఏడాది నుంచి వరుస సినిమాలు చేస్తా. అలాగే అందరి ముందుకు కూడా వస్తాను. మా ఇళ్లలో జరిగే పెళ్లిలకు కూడా వెళ్లడం లేదు. అందరూ ఎప్పుడు కనిపిస్తావ్ అని అడుగుతున్నారు. త్వరలోనే కనిపిస్తాను" అని చెప్పారు. ఇక 'ఘాటీ'ని అంగీకరించినప్పుడే ఆమె ఈ సినిమా ప్రచారంలో భాగం కానని చెప్పినట్లు నిర్మాత ఇటీవలే చెప్పిన విషయం తెలిసిందే.

# టాలీవుడ్ సినిమాలు అందుకే రూ.1000 కోట్లు వసూలు చేస్తాయి: శివకార్తికేయన్



శివకార్తికేయన్ హీరోగా మురుగదాస్ తెరకెక్కించిన చిత్రం 'మదరాసి'. సెప్టెంబర్ 5న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈనేపథ్యంలో హైదరాబాద్ వేదికగా ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. అందులో శివకార్తికేయన్ మాట్లాడుతూ.. టాలీవుడ్‌పై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కంటెంట్ బాగుంటే నిర్మాతలు ఖర్చు విషయంలో రాజీ పడరని అన్నారు.

"చిరంజీవి, మహేశ్‌బాబు లాంటి స్టార్స్‌ను డైరెక్ట్ చేసిన మురుగదాస్ దర్శకత్వంలో సినిమా చేయడం చాలా ఆనందంగా ఉంది. ఈ సినిమాకు నా ప్రాణస్నేహితుడు అనిరుధ్ సంగీతం ఇచ్చారు. ఆ మ్యూజిక్‌లో ఫైర్ ఉంటుంది. ఆయన సంగీతం అందిస్తే సినిమా కచ్చితంగా హిట్ అవుతుంది. నిర్మాత ప్రసాద్ గురించి ప్రత్యేకంగా చెప్పాలి. ఆయన చాలా పెద్ద సినిమాలను నిర్మించారు. కంటెంట్ నచ్చితే ఆయన ఖర్చు విషయంలో రాజీ పడరు. తెలుగు సినిమాలు అందుకే తరచూ రూ.1000 కోట్ల క్లబ్‌లో చేరుతున్నాయి. రుక్మిణీ చాలా టాలెంటెడ్. ఆమెతో కలిసి మరిన్ని సినిమాలు చేయాలని కోరుకుంటున్నాను. ఇందులో యాక్షన్ సన్నివేశాలు మరో స్థాయిలో ఉంటాయి. సక్సెస్ కంటే మీ ప్రేమాభిమానాలే నాకు ముఖ్యం" అని తెలిపారు.

మీరు ఇండస్ట్రీకి రావడానికి, మిమిక్రీ చేయడానికి ఎవరు స్ఫూర్తి?

శివకార్తికేయన్: ఇండస్ట్రీకి రావడానికి రజనీకాంత్ స్ఫూర్తి. నేను కాలేజీలో ఉన్నప్పటి నుంచే మిమిక్రీ చేసేవాడిని.


మీరు హీరో కాకముందు నుంచి మిమ్మల్ని నమ్మిన వ్యక్తులు ఎవరు?

శివకార్తికేయన్: నా స్నేహితులు నన్ను మొదటినుంచి ప్రోత్సహించారు. నేను ఉన్నతస్థానాలకు వెళ్తానని నమ్మారు. అలానే నా భార్య ఆర్తి కూడా నన్ను ఎంతగానో నమ్మింది. సినిమాల్లోకి రాకముందే నన్ను నమ్మి పెళ్లి చేసుకుంది. అప్పట్లో నాకు మంచి శాలరీ కూడా లేదు. అయినా నాపై నమ్మకంతో నావెంట నడిచింది. ఆమె నా జీవితంలోకి వచ్చినందుకు ఎంతో ఆనందంగా ఉంది.

# 'చంటి' ఆ హీరోతో తీద్దామనుకున్నారు.. కానీ..

వెంకటేశ్ కథానాయకుడిగా రవిరాజా పినిశెట్టి దర్శకత్వంలో తెరకెక్కిన బ్లాక్‌బస్టర్ చిత్రం 'చంటి'. మీనా, నాజర్, సుజాత, మంజుల, బ్రహ్మానందం తదితరులు కీలక పాత్రల్లో నటించారు. తమిళంలో ఘన విజయం సాధించిన 'చినతంబి'ని తెలుగులో 'చంటి'గా తీశారు నిర్మాత కె.ఎస్.రామారావు. అమాయకుడైన పల్లెటూరి యువకుడి పాత్రలో వెంకటేశ్ నటన అందరినీ మెప్పించింది.

తొలుత ఈ సినిమాలో కథానాయకుడిగా రాజేంద్రప్రసాద్ అనుకున్నారు. అయితే, వెంకటేశ్‌తో సినిమా చేయడానికి గల కారణాన్ని దర్శకుడు రవిరాజా ఓ సందర్భంలో పంచుకున్నారు. "యార్లగడ్డ సురేందర్ నిర్మాతగా వెంకటేశ్‌తో ఓ సినిమా చేసేందుకు చర్చలు జరుపుతున్నాం. అప్పుడు రామానాయుడు తమిళంలో తెరకెక్కిన 'చినతంబి' చూశారు. వెంకటేశ్ ఆ కథకు సరిపోరని అనుకున్నారు. ఆ తర్వాత కె.ఎస్.రామారావు కూడా ఆ సినిమా చూశారు. ఆయనకు నచ్చింది. 'చంటి' పాత్రకు రాజేంద్రప్రసాద్ సరిపోతారని ఆయన భావించారు. ఇదే విషయాన్ని రాజేంద్రప్రసాద్‌కూ చెప్పారు. నేను దర్శకుడిగా సినిమాను కూడా ప్రకటించారు. రాజేంద్రప్రసాద్‌తో నాకున్న పరిచయాన్ని బట్టి ప్రాజెక్టు బాగానే వస్తుందని అనుకున్నాం. ఇదంతా తమిళ 'చినతంబి' విడుదలకాక ముందు జరిగింది. అక్కడ ఆ సినిమా విడుదలవడం, బాక్సాఫీస్ వద్ద ఘన విజయాన్ని సాధించడం జరిగిపోయింది. సురేశ్‌బాబు, వెంకటేశ్ ఇద్దరికీ ఆ సినిమా నచ్చింది. దీంతో కె.ఎస్.రామారావు దగ్గరకు వచ్చి, వెంకటేశ్‌తో సినిమా చేయమని అడిగారు. అందుకు నేను అంగీకరించలేదు. అవసరమైతే ప్రాజెక్టు నుంచి తప్పుకొందామని అనుకున్నా. ఎందుకంటే రాజేంద్రప్రసాద్‌కు అప్పటికే మాట ఇచ్చి ఉండటంతో అది నాకు సరైన పద్ధతి కాదనిపించింది. ఆ సమయంలో చిరంజీవి నన్ను ఒప్పించారు. అయితే, తమిళంలో నటించిన ఖుష్బూ ఈసారి తెలుగులో వెంకటేశ్‌తో చేసేందుకు అంగీకరించలేదు. దీంతో మీనాను తీసుకున్నాం" అని రవిరాజా గుర్తు చేసుకున్నారు



అసలు కథేంటి..

ఒక గ్రామంలోని జమీందారు కుటుంబంలో పుడుతుంది నందిని(మీనా). ఆమెకు ముగ్గురు అన్నయ్యలు (నాజర్, ప్రసన్న కుమార్, వినోద్). చిన్నతనంలోనే తల్లిదండ్రులను కోల్పోతుంది. దీంతో ఆమె అన్నయ్యలు ఎంతో గారాబంగా పెంచుతారు. తమ చెల్లెలు కోరుకున్నది ఏదైనా తెచ్చి ఇస్తారు. అయితే, నందిని వివాహం ఆమె అన్నదమ్ములకు నచ్చిన వ్యక్తితో కాకుండా, ఆమెకు నచ్చిన వ్యక్తితో జరుగుతుందని జాతకంలో చెబుతారు. దీంతో నందిని బయటకు వెళ్లకుండా ఇంట్లోనే ఉంచి పెంచుతారు. చుట్టూ అంగరక్షకులను ఏర్పాటు చేస్తారు. అదే ఊళ్లో పుట్టిన చంటి (వెంకటేశ్) అమాయకుడు. తల్లే తనకు లోకం. పాటలు బాగా పాడతాడు. ఒకరోజు నందిని అంగరక్షకులతో గొడవ పడతాడు చంటి. వాళ్లను చావగొడతాడు. ఈ విషయం తెలిసి, నందిని అన్నయ్యలు అతన్నే అంగరక్షకుడిగా నియమిస్తారు. అలా జమీందారు ఇంటికి చేరిన చంటిపై నందిని ప్రేమ పెంచుకుంటుంది. మరి చంటి-నందిని ప్రేమ ఏమైంది? పెళ్లికి దారితీసిందా? అసలే కోపిష్టులైన నందిని అన్నయ్యలు చంటిని ఏం చేశారన్నదే కథ. 'చంటి' విడుదలైన అన్ని కేంద్రాల్లోనూ విజయ ఢంకా మోగించింది. ఇళయరాజా సంగీతం శ్రోతలను విశేషంగా ఆకట్టుకుంది. 'అన్నుల మిన్నల.. అమ్మడి కన్నులు గుమ్మడి పువ్వులులే', 'జాబిలికి.. వెన్నెలకి', 'ఎన్నెన్నో అందాలు', 'పావురానికి పంజరానికి పెళ్లి చేసే ఈ పాడు లోకం' వంటి పాటలు అలరించాయి. 40 కేంద్రాల్లో 100 రోజులు పూర్తి చేసుకుని అప్పట్లో రికార్డు సృష్టించింది చంటి. కన్నడలో 'రామాచారి'గా, హిందీలో 'అనారి'గా విడుదలైంది.

# ఘాటిలో అనుష్క విశ్వరూపాన్ని చూస్తారు: క్రిష్ జాగర్లమూడి



"కొన్ని కథలు చాలా సహజంగా.. పచ్చిగా.. పేలడానికి సిద్ధంగా ఉన్నట్లు ఉంటాయి. ఈ 'ఘాటి' అలాంటి కథే. ఇందులో అనుష్క నట విశ్వరూపాన్ని చూస్తారు" అన్నారు దర్శకుడు క్రిష్ జాగర్లమూడి. ఆయన దర్శకత్వంలో అనుష్క ప్రధాన పాత్రధారిగా నటించిన ఈ సినిమాని రాజీవ్ రెడ్డి, సాయిబాబు జాగర్లమూడి సంయుక్తంగా నిర్మించారు. విక్రమ్ ప్రభు, జగపతిబాబు, చైతన్య రావు ముఖ్య పాత్రలు పోషించారు. ఈ చిత్రం ఈనెల 5న థియేటర్లలోకి రానుంది. ఈ నేపథ్యంలోనే ఆదివారం హైదరాబాద్‌లో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు.

ఈ సందర్భంగా దర్శకుడు క్రిష్ జాగర్లమూడి మాట్లాడుతూ.. "తూర్పు కనుమలు.. అందులోని పర్వత శ్రేణులు.. అక్కడున్న తీవ్రమైన భావోద్వేగాలు.. చాలా గట్టి మనుషులు.. గొప్ప మనస్తత్వాలు.. ఇవన్నీ కలగలిపి ఓ మంచి కథ చెప్పడానికి ఈ సినిమాతో నాకు అవకాశం దొరికింది. ఈ ప్రపంచాన్ని నాకు తొలుత పరిచయం చేసింది రచయిత డా.చింతకింద శ్రీనివాసరావు. ఆ తర్వాత దీంట్లో శీలావతి లాంటి బలమైన పాత్ర దొరికింది. దాన్ని అనుష్క పోషించింది. ఆమె గతంలో నా 'వేదం' చిత్రంలో సరోజ పాత్రలో నటించారు. స్వీటీ ఈ కథ విన్న వెంటనే 'ఇది గొప్ప అడ్వెంచరస్ సినిమా.. చాలా సవాళ్లతో కూడుకుని ఉంటుంది.. కచ్చితంగా చేద్దామ'ని చెప్పింది. ఇప్పటి దాకా ఆమె చేసిన సినిమాల్లో అత్యుత్తమ నటన కనబర్చిన పాత్రిదే. థియేటర్లలో ఈ చిత్రం చూశాక ప్రేక్షకులూ ఇదే మాట చెప్తారు. గంజాయి నిర్మూలనకు రెండు తెలుగు ప్రభుత్వాలు గట్టిగా కృషి చేస్తున్నాయి. ఉక్కుపాదం మోపుతున్నాయి. ఆ ప్రయత్నాలకు మా ఈ చిత్రం కూడా ఓ ఊతమవుతుందని నమ్ముతున్నాం" అన్నారు.

"అనుష్క చాలా స్వీట్ అని అందరికీ తెలుసు. కానీ, ఆమె ఈ 'ఘాటీ'లో చాలా ఘాటుగా ఉంటుంది. సినిమా కూడా అంతే ఉంటుంది. దీన్ని పూర్తిగా రియల్ లొకేషన్స్‌లో చిత్రీకరించారు. ఈ చిత్ర ప్రయాణాన్ని నేనెంతో ఆస్వాదించా. దీంట్లో నేను పోలీసు పాత్రలో కనిపిస్తా" అన్నారు నటుడు జగపతిబాబు. ఈ కార్యక్రమంలో రాజీవ్ రెడ్డి, విక్రమ్ ప్రభు, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

# శ్రీదేవి హిట్ సినిమా రీమేక్‌లో జాన్వీకపూర్

: శ్రీదేవి, రజనీకాంత్, సన్నీదేవోల్ నటించిన హిట్ సినిమా 'చాల్‌బాజ్'. 1989లో వచ్చిన ఈ చిత్రం నటన పరంగా శ్రీదేవి కెరీర్‌లోనే బెస్ట్ సినిమాల లిస్ట్‌లో ముందు వరుసలో ఉంటుంది. పంకజ్ పరాశర్ దర్శకత్వంలో వచ్చిన ఈ మూవీ రీమేక్ ఇప్పటికే ఎన్నోసార్లు బాలీవుడ్‌లో చర్చనీయాంశమైంది. తాజాగా మరోసారి ఇది హాట్‌టాపిక్‌గా మారింది. బాలీవుడ్‌లో ఓ బడా నిర్మాత జాన్వీకపూర్‌తో ఈ సినిమా తీయనున్నట్లు వార్తలు వస్తున్నాయి.తన తల్లి శ్రీదేవికి సంబంధించిన విషయాలే కాదు.. ఆమె నటించిన ప్రతి చిత్రం తనకు ఓ ఎమోషన్ అని జాన్వీకపూర్ ఎప్పుడూ చెబుతుంటారు. సందర్భం వచ్చినప్పుడల్లా ఆమెతో అనుబంధాన్ని పంచుకుంటు ంటారు. అందుకే 'చాల్‌బాజ్'లో శ్రీదేవి పాత్రను పోషించేందుకు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నట్లు తెలుస్తోంది.

జాన్వీకి ఇష్టమైన శ్రీదేవి సినిమాల్లో 'చాల్‌బాజ్' కూడా ఒకటని చాలెంజ్‌గా తీసుకొని ఈ పాత్ర కోసం గ్రౌండ్ వర్క్ చేస్తున్నట్లు బాలీవుడ్ మీడియా పేర్కొంది. సెప్టెంబర్ చివరినాటికి ఈ రీమేక్‌పై అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉంది. దీనికి దర్శకుడు ఎవరు అనే విషయాన్ని కూడా త్వరలోనే వెల్లడించనున్నారట. గతంలో ఈ సినిమాను 'చాల్‌బాజ్ ఇన్ లండన్' పేరుతో రీమేక్ చేయాలని భావించారు. శ్రద్ధాకపూర్ ప్రధాన పాత్రలో నటించనున్నట్లు పోస్టర్లు కూడా విడుదల చేశారు. అయితే ఈ ప్రాజెక్ట్ కొన్ని కారణాల వల్ల మధ్యలోనే ఆగిపోయింది.

ఇప్పుడు జాన్వీ నటించనున్నట్లు వార్తలు రావడంతో మరోసారి ఇండస్ట్రీలో చర్చనీయాంశంగా మారింది. 'చాల్‌బాజ్'లో శ్రీదేవి ద్విపాత్రాభినయంలో కనిపించి ఆకట్టుకున్నారు. ఇప్పుడు జాన్వీ కూడా అలానే కనిపిస్తారా లేదంటే రీమేక్ కథలో మార్పులు చేస్తారా అనేది ఆసక్తికరంగా మారింది. ప్రస్తుతం ఈ బ్యూటీ వరుస సినిమాలతో బిజీగా ఉన్నారు. ఇటీవలే 'పరమ్ సుందరి'తో పలకరించారు. త్వరలోనే 'సన్నీ సంస్కారి కీ తులసి కుమారి'తో మరోసారి ప్రేక్షకుల ముందుకు రానున్నారు . అక్టోబర్ 2న ఈ చిత్రం విడుదల కానుంది. దీనితో పాటు తెలుగులో 'పెద్ది'లో నటిస్తున్నారు.



# అఫీషియల్.. ఎన్టీఆర్ 'డ్రాగన్'లో హీరోయిన్ ఎవరంటే



ప్రశాంత్ నీల్ – ఎన్టీఆర్ కాంబినేషన్‌లో ఓ సినిమా రానున్న సంగతి తెలిసిందే. 'డ్రాగన్'గా ఇది ప్రచారంలో ఉంది. ఈ సినిమాను (అధికారికంగా ప్రకటించిన నాటినుంచి అభిమానులు దీని అప్‌డేట్స్ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇందులో ఎన్టీఆర్ సరసన రుక్మిణీ వసంత్ ) కనిపించనున్నట్లు సోషల్ మీడియాలో కొన్ని రోజుల నుంచి వార్తలు షేర్ అవుతున్నాయి. ఇప్పుడిదే విషయాన్ని నిర్మాత ఎన్వీ ప్రసాద్ అధికారికంగా ప్రకటించారు.

ఎన్వీ ప్రసాద్ నిర్మాతగా వ్యవహరిస్తోన్న చిత్రం 'మదరాసి'. శివకార్తికేయన్ హీరోగా తెరకెక్కిన ఈ సినిమా సెప్టెంబర్ 5న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈనేపథ్యంలో తాజాగా హైదరాబాద్‌లో ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు. అందులో ఎన్వీ ప్రసాద్ మాట్లాడుతూ రుక్మిణీ వసంత్ అప్‌కమింగ్ సినిమాల లిస్ట్ చెప్పారు. "మదరాసి'లో రుక్మిణీని ఎంపిక చేసినప్పుడు ఆ అమ్మాయి అప్‌కమింగ్ హీరోయిన్. ఈరోజు 'కాంతార 2'లో ఆ అమ్మాయే, జూనియర్ ఎన్టీఆర్ సినిమాలోనూ తనే, 'టాక్సిక్'లోనూ తనే హీరోయిన్. ఇప్పటివరకూ ఈ సినిమా కోసం కష్టపడింది. మరో నెల రోజుల తర్వాత 'కాంతార 2' ప్రచారంలో భాగం కానుంది" అని చెప్పారు. దీంతో 'డ్రాగన్'లో ఎన్టీఆర్ సరసన రుక్మిణీనే అని అధికారికమైంది%'కేజీయఫ్', 'సలార్' వంటి బ్లాక్‌బస్టర్ సినిమాలతో అలరించిన దర్శకుడు ప్రశాంత్ నీల్ మాస్ హీరో ఎన్టీఆర్ కాంబినేషన్ రానున్న చిత్రం కావడంతో 'డ్రాగన్'పై అంచనాలు నెలకొన్నాయి. ప్రస్తుతం దీని షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఇటీవలే కర్ణాటకలో ఓ షెడ్యూల్ పూర్తి చేసుకున్నట్లు సమాచారం. త్వరలోనే హైదరాబాద్‌లో మరో షెడ్యూల్ ప్రారంభించనున్నారట. ఇక ఇందులో బాలీవుడ్ నటుడు అనిల్ కపూర్ కూడా కీలకపాత్రలో కనిపించనున్నట్లు వార్తలు వస్తున్నాయి.



# సంజు వేట.. గిల్‌కు తంటా

దేశవాళీలోనూ టీ20 క్రికెట్‌కు మరింత ఆదరణ ఉంది. ఐపీఎల్ తరహాలో ఆయా రాష్ట్రాల క్రికెట్ సంఘాలు టీ20 లీగ్‌లను నిర్వహిస్తున్నాయి. అంతర్జాతీయ క్రికెటర్లూ పాల్గొనడంతో ఆ టోర్నీలూ రసవత్తరంగా మారాయి. తాజాగా కేరళ క్రికెట్ లీగ్ సంజుశాంసన్ అదరగొట్టేస్తున్నాడు. ఇప్పుడు అతడి దూకుడు శుభ్‌మన్ గిల్ రీఎంట్రీకి ఎసరు తెచ్చేలా ఉంది. ప్రధాన్ కోచ్ గౌతమ్ గంభీర్‌కు తలనొప్పిగా మారేలా ఉంది.

కేరళ లీగ్‌లో సంజుశాంసన్ ఐదు ఇన్నింగ్స్‌ల్లో 368 పరుగులు చేశాడు. ప్రస్తుతం అత్యధిక పరుగుల జాబితాలో రెండో స్థానంలో ఉన్నాడు. అతడికంటే ముందు అహ్మద్ ఇమ్రాన్ (7 ఇన్నింగ్స్‌ల్లో 379) కాస్త దూరంలోనే ఉండటం గమనార్హం. ఇక సంజు సగటు 73.60. స్ట్రైక్‌రేట్ 186.80. ఓపెనర్‌గా తన జట్టుకు అదిరే ఆరంభాలను ఇస్తున్నాడు. ఈ లీగ్‌లో ఇప్పటికే ఒక సెంచరీతోపాటు మూడు హాఫ్ సెంచరీలను తన ఖాతాలో వేసుకున్నాడు. తాజాగా జరిగిన మ్యాచ్‌లో 41 బంతుల్లో 83 పరుగులు చేశాడు. ఇందులో 9 సిక్స్‌లు ఉండటం గమనార్హం. ఆసియా కప్‌లోనూ తన ఓపెనింగ్ స్థానంపై భయం లేదు. అతడిని పక్కనపెట్టే ఆలోచనను మేనేజ్‌మెంట్ చేయడం కష్టమేనని క్రికెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. మరి శుభ్‌మన్ గిల్‌ను వైస్ కెప్టెన్ చేయడంతో అతడిని ఆడించే అవకాశాలు ఎక్కువే.

**ఏ స్థానంలో గిల్ వస్తాడో?**

ఓపెనింగ్ జోడీ అభిషేక్ శర్మ – సంజుశాంసన్ ఫిక్స్ అయిపోయినట్లే. గిల్‌ను తీసుకోవాలంటే వన్‌డౌన్‌లోనే ఆడించాలి. అప్పుడు తెలుగు కుర్రాడు తిలక్ వర్మను పక్కనపెట్టాల్సి ఉంటుంది. ఎందుకంటే ఇటీవల వన్‌డౌన్‌లో సూర్యకుమార్ బదులు తిలక్ బ్యాటింగ్‌కు దిగాడు. కెప్టెన్ సూర్య సెకండ్ డౌన్‌కు మారిపోయాడు. అంటే గిల్‌ను తుది జట్టులోకి తీసుకోవాలంటే తిలక్ త్యాగం చేయాల్సిందే. ఐదు, ఆరు, ఏడు స్థానాల్లో ఆల్‌రౌండర్లతోపాటు రింకు సింగ్ క్రీజ్‌లోకి వస్తాడు. మరి గంభీర్ ఆలోచన ఏంటనేది ఆసక్తికరంగా మారింది. రాబోయే టీ20 ప్రపంచకప్ టోర్నీకి సన్నాహకంగా భావిస్తోన్న ఆసియా కప్‌ను సద్వినియోగం చేసుకోవాలని మేనేజ్‌మెంట్ భావిస్తోంది.

**మిడిలార్డర్‌కు మారుస్తారా?**

ఒకవేళ శుభ్‌మన్ గిల్‌ను ఓపెనర్‌గానే తీసుకురావాలని భావిస్తే.. అప్పుడు సంజును మిడిలార్డర్‌కు తీసుకురావాల్సి ఉంటుంది. అయితే, సంజు ఆటతీరుపై ప్రభావం పడే అవకాశం లేకపోలేదనేది క్రికెట్ విశ్లేషకుల అంచనా. ఓపెనర్‌గా సూపర్ ఇన్నింగ్స్‌లు ఆడగలిగే ప్లేయ-ర్‌ను స్థానం మారిస్తే తప్పకుండా ఆటతీరు దిగజారిపోయే ప్రమాదం ఉంది. గతంలోనూ సంజు చాలా ఇబ్బందిపడిన సందర్భాలున్నాయి. ఓపెనర్లుగా అభిషేక్, సంజునే కొనసాగించి.. గిల్, తిలక్ వర్మ, సూర్యకుమార్‌ను వరుసగా బరిలోకి దింపాలి. ఫినిషర్‌గా రింకు సింగ్‌ను ఆడించడమే ఉత్తమం. రింకు కూడా మంచి ఫామ్‌లోనే ఉన్నాడు. అప్పుడు ఇద్దరు ఆల్‌రౌండర్లలో ఒకరినే ఎంచుకోవాల్సిన పరిస్థితి ఎదురవుతుంది. కాబట్టి, తుది జట్టు ఎంపిక మేనేజ్‌మెంట్‌కు పెద్ద తలనొప్పిగా మారడం ఖాయం.

గమనిక: ఈనాడు.నెట్‌లో కనిపించే వ్యాపార ప్రకటనలు వివిధ దేశాల్లోని వ్యాపారస్తులు, సంస్థల నుంచి వస్తాయి. కొన్ని ప్రకటనలు పాఠకుల అభిరుచిననుసరించి కృత్రిమ మేధస్సుతో పంపబడతాయి. పాఠకులు తగిన జాగ్రత్త వహించి, ఉత్పత్తులు లేదా సేవల గురించి సముచిత విచారణ చేసి కొనుగోలు చేయాలి. ఆయా ఉత్పత్తులు / సేవల నాణ్యత లేదా లోపాలకు ఈనాడు యాజమాన్యం బాధ్యత వహించదు. ఈ విషయంలో ఉత్తర ప్రత్యుత్తరాలకి తావు లేదు.

# ఏబీ డివిలియర్స్.. టాప్-5లో స్థానం దక్కించుకోని విరాట్ కోహ్లీ



దక్షిణాఫ్రికా మాజీ క్రికెటర్ ఏబీ డివిలియర్స్ తన కెరీర్‌లో తాను చూసిన టాప్- 5 క్రికెటర్ల గురించి చెప్పాడు. అయితే ఆ జాబితాలో అతడు విరాట్ కోహ్లీకి ) స్థానం కల్పించకపోవడం గమనార్హం. ఏబీ డివిలియర్స్ తన 14 ఏళ్ల అంతర్జాతీయ కెరీర్‌లో పలువురు దిగ్గజాలతో కలిసి ఆడాడు. అతడు ఇటీవల ఓ పాడ్‌కాస్ట్‌లో మాట్లాడుతూ మేటి అయిదుగురు క్రికెటర్లెవరో చెప్పాడు. అతడి జాబితాలో జాక్వస్ కలీస్, ఆండ్రూ ఫ్లింటాఫ్, షేన్ వార్న్, సచిన్ తెందూల్కర్ , మహ్మద్ ఆసిఫ్ స్థానం దక్కించుకున్నారు. అయితే ఈ జాబితాలో విరాట్ కోహ్లీకి అతడు స్థానం కల్పించని విషయాన్ని తర్వాత ఆదిల్ రషీద్ గుర్తు చేయడంతో ఏబీ డివిలియర్స్ క్షమాపణలు తెలిపాడు.

'నా దృష్టిలో టాప్-5.. జాక్వెస్ కలీస్, ఆండ్రూ ఫ్లింటాఫ్, మహ్మద్ ఆసిఫ్, షేన్ వార్న్, సచిన్ తెందూల్కర్. ముఖ్యంగా సచిన్ తెందూల్కర్ బ్యాటింగ్ చూడ్డానికి చాలా అందంగా ఉంటుంది' అని ఏబీ డివిలియ-ర్స్ అన్నాడు. ఇంకా, అతడు కలీస్‌ను అత్యుత్తమ క్రికెటర్‌గా కీర్తించాడు. అలాగే ఎడ్జ్‌బాస్టన్‌లో ఆండ్రూ ఫ్లింటాఫ్ కలీస్‌కు సంధించిన యార్కర్ గురించి గుర్తు చేసుకున్నాడు.

'జాక్వెస్ కలీస్ అత్యుత్తమ ఆల్‌రౌండర్. మహ్మద్ ఆసీఫ్ ఉత్తమ సీమ-ర్. అలాగే నేను షేన్‌వార్న్ బౌలింగ్‌లో ఆడటాన్ని ఆస్వాదిస్తా. కానీ అతడి బౌలింగ్‌లో నేను ఎప్పుడూ ఇబ్బంది పడలేదు. ఇంకా ఆండ్రూ ఫ్లింటాఫ్ గొప్ప వీరుడు. అతడు ఎడ్జ్‌బాస్టన్‌లో కలీస్‌కు సంధించిన యార్కర్.. నేను చూసిన బంతుల్లో అత్యుత్తమైంది' అని ఏబీ డివిలియ-ర్స్ అన్నాడు.

డివిలియర్స్.. ఇటీవల ముగిసిన వరల్డ్ ఛాంపియన్ షిప్ ఆఫ్ లెజెండ్స్ 2025లో సౌతాఫ్రికాను విజేతగా నిలపడంలో కీలకపాత్ర పోషించాడు. పాకిస్థాన్‌తో జరిగిన ఫైనల్‌లో అతడు సెంచరీతో విరుచుకుపడ్డాడు. 60 బంతుల్లో 120 పరుగులు చేశాడు. ఈ టోర్నీలో అతడికిది మూడో సెంచరీ కావడం గమనార్హం. 196 పరుగుల లక్ష్యాన్ని దక్షిణాఫ్రికా 16.5 ఓవర్లలో 9 వికెట్లు మిగిలి ఉండగానే ఛేదించింది. ఈ ఈవెంట్‌లో డివిలియర్స్ అత్యధిక పరుగులు చేసి.. ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్‌గా ఎంపికయ్యాడు. అతడు మొత్తం ఆరు ఇన్నింగ్స్‌ల్లో 143 సగటుతో మూడు సెంచరీలు, ఒక హాఫ్ సెంచరీ సాధించాడు.



# ఇప్పుడెందుకీ వీడియో.. ఇదిగో మళ్లీ క్షమాపణలు చెబుతున్నా: హర్భజన్

ఐపీఎల్ తొలి సీజన్‌లో హర్భజన్ సింగ్ – శ్రీశాంత్ మధ్య చెంపదెబ్బ వివాదం చెలరేగింది. అప్పటినుంచి అధికారికంగా ఆ వీడియో బయటకు రాలేదు. కానీ, ఇటీవల ఐపీఎల్ మాజీ ఛైర్మన్ లలిత్ మోదీ సోషల్ మీడియాలో రిలీజ్ చేయడంతో పెద్ద దుమారమే రేగింది. క్రికెట్ అభిమానులే కాకుండా.. శ్రీశాంత్ భార్య భువనేశ్వరి కూడా తీవ్రస్థాయి-లో విమర్శలు గుప్పించారు. సిగ్గుగా అనిపించడం లేదా అంటూ ఘాటుగా కామెంట్లు చేశారు. ఆ తర్వాత కూడా లలిత్ మోదీ తన పనిని సమర్థించుకొనేలా స్పందించడం గమనార్హం. ఈ క్రమంలో 'చెంపదెబ్బ' ఎపిసోడ్‌లో కీలకమైన క్రికెటర్ హర్భజన్ సింగ్ తాజాగా స్పందించాడు. ఎప్పుడో ముగిసిపోయిన దానిని ఇప్పుడు బయట పెట్టడం ఎందుకంటూ ఆక్షేపించాడు. తాను ఇప్పటికే దీనికి క్షమాపణలు చెప్పినట్లు గుర్తు చేశాడు.

"ఇప్పుడు ఈ వీడియోను లీక్ చేసిన విధానం చాలా తప్పు. దీని వెనక వారి స్వార్థపూరిత ఆలోచన ఉన్నట్లు అనిపిస్తోంది. ఎప్పుడో 18 ఏళ్ల కిందట ఏదో జరిగిపోయింది. ప్రజలంతా మరిచిపోయారు. కానీ, వీరు (లలిత్ మోదీ, మైకెల్ క్లార్క్) మాత్రం గుర్తు చేస్తున్నట్లున్నారు. ఆ ఘటనపై ఇప్పటికే నేను చాలాసార్లు క్షమాపణలు చెప్పా. నాకు ఇప్పటికీ బాధగానే ఉంది. అవన్నీ వదిలేసి మేమిద్దరం కలిసి ఆడుతున్నాం. తప్పు జరిగింది. మేం దాని గురించి చింతిస్తూనే ఉన్నాం" అని హర్భజన్ వ్యాఖ్యానించాడు.

**నా తప్పు ఉందని చెప్పా..**

శ్రీశాంత్‌పై దురుసుగా వ్యవహరించినందుకు హర్భజన్‌పై అప్పుడు 11 మ్యాచుల నిషేధం పడింది. ఆ తర్వాత పలు సందర్భాల్లో శ్రీశాంత్‌కు భజ్జీ క్షమాపణలు కూడా చెప్పాడు. ఇప్పుడు మళ్లీ వీడియో వైరల్ కావడంతో మరోసారి క్షమాపణలు చెబుతున్నట్లు వెల్లడించాడు. "ఇప్పుడు పాత వీడియో వైరల్‌గా మారింది. ఆ ఘటన జరగడం దు-రదృష్టకరం. ఇప్పటికే చాలాసార్లు నా మిస్టేక్ ఉందని చెప్పా. మనుషులు అన్నాక పొరపాట్లు చేయడం సహజమే. నేను కూడా దానికి అతీతుడినేమీ కాదు. వినాయక పూజ సందర్భంగా మరోసారి నన్ను క్షమించాలని కోరుతున్నా" అని హర్భజన్ స్పష్టంచేశాడు.

# రాహుల్ ద్రవిడ్‌ను వెళ్లగొట్టారు: ఏబీ డివిలియర్స్ సంచలన వ్యాఖ్యలు



రాజస్థాన్ రాయల్స్ ప్రధాన కోచ్ పదవి నుంచి రాహుల్ ద్రవిడ్ వైదొలగడం అభిమానులను షాక్‌కు గురిచేసింది. ఆ ఫ్రాంచైజీతో మంచి అనుబంధం ఉన్న అతడు ఎందుకు ఇలాంటి నిర్ణయం తీసుకున్నాడనేది చర్చనీయాంశంగా మారింది. ఫ్రాంచైజీ మాత్రం మరొక పదవిని ఇచ్చేందుకు చూశామని.. అయితే ద్రవిడ్ అందుకు అంగీకరించలేదని పేర్కొంది. మరోవైపు ద్రవిడ్ నిర్ణయాలకు ఫ్రాంచైజీ విలువ ఇవ్వకపోవడంతో తప్పుకొన్నట్లు క్రికెట్ విశ్లేషకులు అంచనా వేశారు. ఇలాంటి వాదనతోనే దక్షిణాఫ్రికా మాజీ క్రికెటర్ ఏబీ డివిలియర్స్ ముందుకొచ్చాడు. ద్రవిడ్‌ను పొమ్మనలేక పొగబెట్టినట్లుగా ఆర్‌ఆర్ తీరు ఉందని వ్యాఖ్యానించాడు.

"ఫుట్‌బాల్ లీగుల్లో ఆటగాళ్లతోపాటు కోచ్‌లు, మేనేజర్లు తీవ్ర ఒత్తిడిలో ఉంటారు. అత్యుత్తమ ప్రదర్శనతో ట్రోఫీని గెలవాలని పట్టుదల ప్రదర్శిస్తారు. అలా జరగకపోతే మాత్రం అభిమానుల నుంచి తీవ్రస్థాయిలో విమర్శలు వస్తాయి. అలాగే తమ యాజమాన్యం నుంచి సూటిపోటి మాటలు ఎదుర్కోవాల్సిందే. అయితే, ఇక్కడ రాహుల్ ద్రవిడ్ విషయంలో ఏం జరిగిందో నిజాలు ఎవరికీ తెలియవు. నాకు అందిన సమాచారం మే-రకు అతడికి వేరే బాధ్యతలు అప్పగించాలని ఫ్రాంచైజీ భావించింది. అయితే, ద్రవిడ్ అందుకు అంగీకరించలేదని తెలిసింది. అంటే అతడిని పదవి నుంచి పరోక్షంగా తప్పించినట్లే. వచ్చే సీజన్ నాటికి కొత్త ఆలోచనలతో రాజస్థాన్ ఫ్రాంచైజీ సిద్ధమవుతుందేమో మరి. అందుకోసమే తన కోచింగ్ బృందంలోనూ మార్పులకు శ్రీకారం చుట్టి ఉండొచ్చు. డగౌట్‌కు దూరం కావడం అతడికి ఇష్టం లేకపోవడం కూడా సమస్య అయి ఉంటుంది. అసలేం జరిగిందో భవిష్యత్తులో తప్పకుండా తెలుస్తుంది" అని ఏబీడీ వ్యాఖ్యానించాడు.

**గత వేలం వ్యూహాలు బాగాలేవు**

"గత మెగా వేలం రాజస్థాన్ రాయల్స్‌కు గొప్పగా ఏమీ సాగలేదు. అద్భుతమైన ప్లేయర్లను వదులుకొన్నారు. కొన్నిసార్లు మార్పులు మంచే చేస్తుంటాయి. అయితే, ఈసారి మాత్రం ఆర్‌ఆర్‌కు నష్టమే ఎక్కువ కలిగింది. ఒకరిద్దరిని మారిస్తే ఇబ్బందేమీ ఉండదు. కానీ, బల్క్‌గా ఆటగాళ్లను తీసేయడమనేది చాలా ప్రభావం చూపించింది" అని ఏబీడీ తెలిపాడు. మరోవైపు సంజు శాంసన్ కూడా జట్టును వీడతాడనే వార్తలు వస్తున్నాయి. అతడి స్థానంలో యువ ఆటగాడు యశస్వి జైస్వాల్‌కు జట్టు పగ్గాలు అప్పగిస్తే బాగుంటుందని ద్రవిడ్ సూచించాడని.. మేనేజ్‌మెంట్ మాత్రం రియాన్ పరాగ్ వైపు మొగ్గు చూపుతున్నట్లు సమాచారం.




# "పాపం.. ఆ రోజు వైభవ్ సూర్యవంశీ చాలా సిగ్గుపడ్డాడు"

: ఐపీఎల్‌లో చిచ్చరపిడుగులా విరుచుకుపడిన వైభవ్ సూర్యవంశీ భారత క్రికెట్‌లో హాట్ టాపిక్‌గా నిలిచాడు. ఇటీవల ఇంగ్లాండ్‌లో యూత్ మ్యాచుల్లోనూ అదరగొట్టాడు. అండర్ -19 జట్టుకు ప్రాతినిధ్యం వహించిన వైభవ్‌ను అక్కడా అభిమానులు చుట్టుముట్టారు. ఓ ఇద్దరు యువ ఫ్యాన్స్ అతడి కోసం దాదాపు ఆరు గంటలు ప్రయాణించి మ్యాచ్ జరిగే మైదానం వద్దకు రావడం గమనార్హం. బయట వేచి చూస్తున్నట్లు తెలుసుకున్న వైభవ్ ఆ సమయంలో చాలా సిగ్గుపడినట్లు సహచరుడు మల్హోత్రా గుర్తు చేసుకున్నాడు. తాజాగా ఓ కార్యక్రమంలో అతడు మాట్లాడాడు. వైభవ్ సూపర్ టాలెంట్ గురించి ప్రత్యేకంగా ప్రస్తావించాడు.

"ఇంగ్లాండ్‌లో వైభవ్ సూర్యవంశీకి పెద్దసంఖ్యలో అభిమానులు అయ్యారు. ఫ్యాన్స్‌కు ఆటోగ్రాఫ్‌లు ఇస్తూ చాలా బిజీగా గడిపాడు. మేం కూడా అతడిని అప్పుడప్పుడు ఆట పట్టించేవాళ్లం. మా జట్టులో అతడు చాలా చిన్నవాడు. వైభవ్‌ను కలిసేందుకు ఇద్దరు యువతులు చాలా దూరం నుంచి వచ్చారు. వారు మైదానం ఆవల వేచి చూస్తున్నారని వైభవ్‌కు తెలిసింది. దీంతో అతడు కాస్త సిగ్గుపడ్డాడు. మ్యాచ్ ముగిసిన తర్వాత అభిమానులకు ఆటోగ్రాఫ్‌లు ఇచ్చాడు. బయటకు వెళ్లి వారితో ఫొటో దిగాడు.

ఇంగ్లాండ్ పర్యటనలో అతడిని మేం చాలా జాగ్రత్తగా చూసుకున్నాం. నేను అతడితో కలిసి అద్భుత భాగస్వామ్యం నిర్మించా. నాలుగో వన్డేలో ఏకంగా 209 పార్టనర్‌షిప్ చేశాం. ఇద్దరం సెంచరీలు చేశాం. కానీ, అతడు 10 సిక్స్‌లు కొట్టాడు. దీంతో నా పని చాలా తేలికైంది. అతడి బ్యాటింగ్‌ను చూస్తుంటే చాలా ముచ్చటేసింది. క్రికెట్ రంగం ఎప్పుడూ ఏదోఒకటి నేర్పుతూనే ఉంటుంది. నా విషయంలోనే చూస్తే.. మా జట్టులో ఇద్దరు సూపర్ స్టార్‌లు ఉన్నారు. భవిష్యత్తులో అభిమానులు వారితోనే పోలుస్తూ ఉంటారు. ఐపీఎల్‌లో వైభవ్ సిక్స్‌లు కొడుతుంటే.. నాలోనూ ఉత్సాహం వచ్చేది. నేను కూడా అలా ఆడేందుకు చాలా శ్రమించా" అని మల్హోత్రా వెల్లడించాడు.

# వాళ్లు మాలా ఆడారు : సాత్విక్ సాయిరాజ్



పారిస్: ప్రపంచ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్స్‌లో భారత జోడీ సాత్విక్ సాయిరాజ్, చిరాగ్ శెట్టిలకు నిరాశ ఎదురైంది. 2022లో కాంస్యం గెలిచిన ఈ జంట ఈసారి అంతకన్నా మెరుగైన పతకాన్ని సాధించేలనే పట్టుదలను ప్రదర్శించింది. అదిరే ఆటతో ఆశలు రేపింది కూడా. కానీ సెమీఫైనల్లో పరాజయంపాలై మరోసారి కాంస్యంతో సరిపెట్టుకుంది. ప్రత్యర్థి జంట తమ కంటే ఆత్మవిశ్వాసంతో ఆడిందని మ్యాచ్ అనంతరం సాత్విక్ వ్యాఖ్యానించాడు. "గత మ్యాచ్‌ల్లో మేం ఆడినట్లే వాళ్లు చాలా ఆత్మవిశ్వాసంతో ఆడారు. మాకంటే కాస్త ఎక్కువగా వాళ్లు ఆటను ఆస్వాదించారు. తొలి గేమ్‌లో మేం ఆధిక్యంలో ఉన్నప్పటికీ వాళ్లు ఎంతో పోరాడారు. గత మ్యాచ్‌ల్లో మేం కూడా అలాగే చేశాం. ఈ రోజు మేం అప్పుడప్పుడు బాగా ఆడాం. అంతా ఆత్మవిశ్వాసం మీద ఆధారపడి ఉంటుంది. మనం మానసికంగా ఎంత బలంగా ఉన్నామన్నది ముఖ్యం" అని సాత్విక్ చెప్పాడు. సెమీస్‌లో భారత జోడీ 19–21, 21–18, 12–21తో చైనాకు చెందిన చెన్ బో యాంగ్, లియు యి జంట చేతిలో కంగుతింది. క్వార్టర్స్‌లో రెండు సార్లు ఒలింపిక్ పతకం గెలిచిన ఆరోన్ చియా, సో వూ యిక్ ద్వయానికి షాకిచ్చిన సాత్విక్, చిరాగ్ జోడీ. ఆ ప్రదర్శనను పునరావృతం చేయలేకపోయింది. చైనా జంట డిఫెన్స్‌ను ఛేదించలేకపోయింది. తొలి గేమ్‌లో ఓ దశలో 9–3తో ఆధిక్యంలోకి దూసుకెళ్లిన ఈ జంట.. అవకాశాన్ని వృథా చేసుకుంది. బలంగా పుంజుకున్న ప్రత్యర్థి జోడీ ఆ గేమ్‌ను గెలుచుకుంది. హోరాహోరీ పోరులో రెండో గేమ్‌ను చేజిక్కించుకున్న చిరాగ్–సాత్విక్ జంట.. నిర్ణయాత్మక గేమ్‌లో తేలికగా తలవంచింది. తాము లయను అందుకోలేకపోయామని, మూడో గేమ్‌లో తేలికగా పాయింట్లు ఇచ్చామని చిరాగ్ అన్నాడు. ఫైనల్ చేరలేకపోయినా మొత్తంగా ఈ టోర్నీలో తమ ప్రదర్శన బాగుందని చెప్పాడు.

**తర్వాతి లక్ష్యం సూపర్ సిరీస్ ఫైనల్స్: కోచ్**

ప్రపంచ బ్యాడ్మింటన్‌లో సాత్విక్, చిరాగ్‌లు చక్కని అవకాశం చేజార్చుకున్నారని భారత డబుల్స్ కోచ్ తాన్ కిమ్ హెర్ వ్యాఖ్యానించాడు. "ఫైనల్ మా లక్ష్యం. కానీ దురదృష్టవశాత్తు వాళ్లు ఓడిపోయారు. అయినా టోర్నీలో సాతిక్, చిరాగ్‌ల ప్రదర్శన బాగుంది .ఈ ఏడాది కనీసం నాలుగైదు టోర్నీల్లో సెమీఫైనల్ వరకు వెళ్లారు. వాళ్ల పురోగతి బాగుంది. కానీ శనివారం ఓ చక్కని అవకాశం చేజారింది. ఆటగాళ్లు శారీరకంగా ఇంకా మెరుగుపడాలి. క్వార్టర్స్ తర్వాత కాస్త అలసిపోయినట్లు కనిపించారు.

# సమావేశాలు మాత్రమే – పనుల్లో జీరో...!

ఎల్బీనగర్, సెప్టెంబర్ 01 (భారత శక్తి): గడ్డిఅన్నారం కార్పొరేటర్ ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి, సరూర్‌నగర్ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి, బీజేపీ నాయకులతో కలిసి సోమవారం సరూర్‌నగర్ చెరువు కట్ట మీద వినాయక నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించారు.వీరి పరిశీలనలో అనేక లోపాలు బయటపడ్డాయి. పేరుకు మాత్రమే సమావేశాలు నిర్వహిస్తూ టీ, బిస్కెట్లు, సమోసాలకు పరిమితం అవుతున్న ఈ అధికారులు, క్షేత్రస్థాయిలో మాత్రం పనులను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారని వారు మండిపడ్డారు.చెరువులో పూడికలు తొలగించకపోవడంతో ఒక అడుగు విగ్రహాలు కూడా సరిగ్గా నీటిలో మునగలేని పరిస్థితి ఏర్పడింది. రాబోయే రోజుల్లో పెద్ద విగ్రహాల నిమజ్జనం చాలా క్లిష్టంగా మారనుంది.భక్తుల కోసం టాయిలెట్లు, తాగునీరు, శానిటేషన్ సదుపాయాలు లేకపోవడం భక్తులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తుంది..లైటింగ్ సౌకర్యం తక్కువగా ఉండడం, రాత్రి సమయంలో భక్తులు ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉంది. క్రేన్లు సరిపడా లేకపోవడం, చెట్ల కొమ్మలు తొలగించకపోవడం వల్ల నిమజ్జన సమయంలో విగ్రహాలు ఇరుక్కుపోయే పరిస్థితి ఏర్పడుతుందని తెలిపారు. చెరువు చుట్టుపక్కల రోడ్లపై ట్రాఫిక్ నియంత్రణకు ఎలాంటి ఏర్పాట్లు లేవు, ఇది పెద్ద సమస్యగా మారనుంది.చెరువు పరిసరాల్లో సెక్యూరిటీ సిబ్బంది, వాలంటీర్లను నియమించకపోవడం వల్ల భక్తుల భద్రతపై ఆందోళన వ్యక్తమైంది. ఈ సందర్భంగా గడ్డిఅన్నారం కార్పొరేటర్ మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం ఇదే పరిస్థితి. భక్తులు నిమజ్జనానికి వస్తే ఎదుర్కొనే సమస్యలు ఎవరూ పట్టించుకోవడం లేదు. ప్రభుత్వం, అధికారులు బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నారు. సమావేశాలు నిర్వహిస్తే సరిపోతుందా? భక్తుల సౌకర్యం కోసం అవసరమైన వసతులు, మౌలిక సదుపాయాలు, భద్రతా చర్యలు తక్షణమే చేపట్టాలి. లేనిపక్షంలో భక్తుల సమస్యలకు ప్రభుత్వం, అధికారులు నేరుగా బాధ్యత వహించాలని హెచ్చరించారు. ప్రభుత్వం తక్షణమే ఈ లోపాలను సరిచేసి, వినాయక నిమజ్జనం సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.





*** అధికారులపై మండిపడ్డ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి..**

చెరువు కట్ట పునాదులు చాలా బలహీనంగా మారి ఎప్పుడు కూలుతుందో కూడా తెలియకుండా అధికారులు ప్రజలను మోసగిస్తున్నారు. ఉగ్రవాదుల కంటే ఎక్కువ కుట్రలు కాంగ్రెస్ చేస్తోంది. హిందూ పండుగలకు కావాల్సిన ఏర్పాట్లు చేయకుండా, భక్తుల మనోభావాలను దెబ్బతీసే పనిలో పడ్డారు.పూజలు అందుకున్న గణేశ విగ్రహాలను మండపాల నుంచి తీసుకొని వచ్చి ఈడ చెరువులో ఏర్పాటు చేస్తున్నట్టుగా ఉంది.మండపాలలోనే గణేశునిపై నీళ్లు చిలకరించి తీసుకొని వెళ్తే అయిపోతుంది కదా. చెరువులో కనీసం విగ్రహాలు మునగడం లేదు ఒక విగ్రహం పైన ఒక విగ్రహం వేసి ప్రజల మనోభావాలను దెబ్బతీస్తున్న ఖాన్ గ్రెస్ ప్రభుత్వం. కోటి 30 లక్షల రూపాయలు ఖర్చుపెట్టి కనీసం ఒక్క ఫీట్ వినాయక విగ్రహం కూడా చెరువులో మునగడం లేదు.ఇదేనా కాంగ్రెస్ కి హిందువుల పండుగల మీద ఉన్న చిత్తశుద్ధని అధికారుల తీరుపై మండిపడ్డారు.



## బాలాపూర్ మహాగణపతి ని దర్శించుకున్న మాజీ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి..

బడంగ్ పేట్ (భారత శక్తి )సెప్టెంబర్ 1: బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పోరేషన్ లోని ప్రసిద్ధి గాంచిన బాలాపూర్ మహాగణపతి స్వామి వారిని దర్శించుకున్న సిడబ్ల్యుసి మెంబర్, మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీచంద్ రెడ్డి , TUFDC చైర్మన్ చల్లా నర్సింహారెడ్డి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మాజీ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి

## మోదీ-పుతిన్ దోస్తీ...
### చైనా సోషల్ మీడియాలో ఇదే టాప్ ట్రెండింగ్

**రష్యా, సెప్టెంబరు 01:** షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీఓ) సదస్సు కంటే భారత ప్రధాని నరేంద్ర మోదీ, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌ల మధ్య ఉన్న స్నేహబంధమే చైనాలో ప్రధాన చర్చనీయాంశంగా మారింది. సోమవారం చైనాలోని ప్రముఖ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లలో వీరిద్దరి సాన్నిహిత్యానికి సంబంధించిన అంశాలే టాప్ ట్రెండింగ్‌లో నిలవడం విశేషం. చైనాలో అతిపెద్ద సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ అయిన 'వీబో'లో సోమవారం ఉదయం "పుతిన్ కారులో మోదీ ప్రయాణం" అనే అంశం నంబర్ వన్ ట్రెండింగ్‌గా నిలిచింది. అదేవిధంగా, దేశంలోని ప్రముఖ సెర్చ్ ఇంజిన్ 'బైడు'లో "మోదీ పుతిన్ ఆలింగనం చేసుకుని, చేతిలో చేయి వేసి మాట్లాడుకున్నారు" అనే అంశం కోసం నెటిజన్లు ఎక్కువగా వెతికారు. ఎస్‌సీఓ సదస్సు ప్రాంగణం నుంచి ద్వైపాక్షిక సమావేశ వేదిక వద్దకు వెళ్లేందుకు ప్రధాని మోదీ కోసం పుతిన్ దాదాపు 10 నిమిషాల పాటు వేచి చూశారని, ఆ తర్వాత ఇద్దరూ ఒకే కారులో కలిసి ప్రయాణించారని వార్తలు వెలువడటంతో ఈ ట్రెండ్ ఒక్కసారిగా ఊపందుకుంది. ఈ పరిణామం ఇరు దేశాల మధ్య ఉన్న "ప్రత్యేక స్నేహానికి" నిదర్శనమని చైనా సోషల్ మీడియా యూజర్లు అభిప్రాయపడుతున్నారు. ఎక్స్ (గతంలో ట్విట్టర్) తరహాలో పనిచేసే వీబో, చైనాలో అత్యంత ప్రజాదరణ పొందిన సెర్చ్ ఇంజిన్ బైడులలో మోదీపుతిన్‌ల బంధంపై ప్రజలు విపరీతమైన ఆసక్తి చూపారు. ఇదిలా ఉండగా, టియాంజిన్‌లో జరిగిన 25వ ఎస్‌సీఓ దేశాధినేతల మండలి సమావేశంలో పాల్గొన్న ప్రధాని మోదీ, తన రెండు రోజుల పర్యటనను ముగించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన రష్యా అధ్యక్షుడు పుతిన్, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌తో పాటు పలువురు ప్రపంచ నేతలతో చర్చలు జరిపారు. సదస్సును విజయవంతంగా నిర్వహించినందుకు అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌కు, చైనా ప్రభుత్వానికి, ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుతూ మోదీ 'ఎక్స్'లో పోస్ట్ చేశారు.

## భూకంపంతో అతలాకుతలమైన ఆఫ్ఘనిస్థాన్ కు మోదీ ఆపన్న హస్తం

**ఆఫ్ఘనిస్థాన్, సెప్టెంబరు 01:** ఆఫ్ఘనిస్థాన్‌లో సంభవించిన ఘోర భూకంప విపత్తుపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ కష్టకాలంలో ఆఫ్ఘన్ ప్రజలకు అండగా నిలుస్తామని, అవసరమైన అన్ని రకాల మానవతా సాయం అందించేందుకు భారత్ సిద్ధంగా ఉందని ఆయన స్పష్టం చేశారు. ఈ విషాద ఘటనలో కుటుంబ సభ్యులను, ఆప్తులను కోల్పోయిన వారికి భగవంతుడు ధైర్యాన్ని ఇవ్వాలని, గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నట్లు ప్రధాని తన సందేశంలో పేర్కొన్నారు. ఆదివారం అర్ధరాత్రి 11:47 గంటల సమయంలో ఆఫ్ఘనిస్థాన్‌ను 6.0 తీవ్రతతో భారీ భూకంపం కుదిపేసింది. ఈ ప్రకృతి విలయం కారణంగా ఇప్పటివరకు 800 మందికి పైగా ప్రాణాలు కోల్పోగా, మరో 2500 మంది తీవ్రంగా గాయపడినట్లు ఆ దేశ అధికారిక మీడియా సంస్థ రేడియో టెలివిజన్ ఆఫ్ఘనిస్థాన్ వెల్లడించింది. భూకంపం ధాటికి అనేక గ్రామాల్లో ఇళ్లు నేలమట్టమయ్యాయని, శిథిలాల కింద ఇంకా చాలా మంది చిక్కుకుని ఉండవచ్చని అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## వర్షా కాలం వరద ముప్పుపై ఫిర్యాదులు

*** కాలువల ఆటంకాలు తొలగించాలంటూ వినతులు**

*** హైడ్రా ప్రజావాణికి 43 ఫిర్యాదులు**

**హైదరాబాద్, సెప్టెంబరు 01: భారత శక్తి :** వర్షాకాలం తమ కాలనీలలో వరద, మురుగు నీరు వచ్చి చేరుతోందని పలు కాలనీ నివాసితులు హైడ్రా ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. మురుగు నీటి కాలువలను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయకుండా.. వదిలేయడంతో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోందని పలువురు పేర్కొన్నారు. మురుగునీటి కాలువలకు ఎక్కడికక్కడ ఆటంకాలు సృష్టించడంతో వర్షం వచ్చినప్పుడు తమ నివాస ప్రాంతాలు నీట మునిగిన దృశ్యాలను చూపించి.. సమస్య పరిష్కరించాలని కోరుతున్నారు. బంజారాహిల్స్ రోడ్డు నంబరు 5లో వీధి నంబరు 1లో లే ఔట్ ప్రకారం 60 అడుగుల రహదారి ఉండగా ఇప్పుడు కేవలం 20 అడుగుల దారే మిగిలిందని ఓ మాజీ కేంద్ర అధికారి ఫిర్యాదు చేయగా.. రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం గోపన్నపల్లి విలేజీలో ఉన్న చిన్న, పెద్ద చెరువు కబ్జాలను నియంత్రించాలని ముప్పాస్ గ్రీన్ గ్రాండ్యుర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు హైడ్రా ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. అక్కడ వెంచర్ల వారు చెరువులో రోడ్డు వేశారని.. చుట్టు పక్కల ఉన్న గేటెడ్ కమ్యూనిటీలు, కాలనీల నుంచి చెత్త వేయడమే కాకుండా.. మురుగు నీటిని చెరువులోకి వదిలేయడం వల్ల దుర్గంధంగా మారుతోందని ఫిర్యాదులో ప్రతినిధులు పేర్కొన్నారు. ఒకప్పుడు ఎంతో ఆహ్లాదంగా జీవకోటికి ప్రాణాధారంగా ఉండే ఈ చెరువులో చేపలు చనిపోయి తేలుతున్నాయన్నారు. సోమవారం హైడ్రా ప్రజావాణికి మొత్తం 43 ఫిర్యాదులు అందాయి. ఈ ఫిర్యాదులను హైడ్రా కమిషనర్ శ్రీ ఏవీ రంగనాథ్‌గారు పరిశీలించి.. సంబంధిత అధికారులకు వాటి పరిష్కార బాధ్యతలను అప్పగించారు.



*** ప్రజావాణి ఫిర్యాదులు ఇలా..**

రంగారెడ్డి జిల్లా హయత్‌నగర్ మండలం బీఎన్‌రెడ్డి డివిజన్‌లోని సాహెబ్ కలాన్ తదితర ప్రాంతాలలో ఉన్న 16 కాలనీల వరద, మురుగు నీరు నేరుగా కప్పల చెరువులో కలిసేది. ఇప్పుడు ఆ కాలువను డైవర్ట్ చేసి దగ్గర్లోని రిజర్వు ఫారెస్టులోకి మళ్లించడంతో కింద ఉన్న గ్రీన్‌సిటీ, లుంబినీ అలైట్, గాంధీనగర్, స్నేహమయి నగర్, అఖిలాండేశ్వరి, గాంధీనగర్ సౌత్ కాలనీలు నీట మునుగుతున్నాయని ఆయా కాలనీల సంక్షేమ సంఘాల ప్రతినిధులు హైడ్రా ప్రజావాణిలో పిర్యాదు చేశారు. మరో 50 మీటర్ల దూరంలో ఉన్న ప్రధాన లైనుకు ఈ కాలువను కలిపితే మురుగునీరు, వరద నీరు అటవీ ప్రాంతంలోకి వెళ్లకుండా నియంత్రించవచ్చునని.. వెంటనే ఈ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు.

* శేరిలింగంపల్లి మండలం మాధాపూర్ అయ్యప్ప సొసైటీలో వంద అడుగుల రహదారిలోని మెగాహిల్స్ వద్ద మురుగునీరు వెళ్లకుండా అక్కడ బండరాళ్లు, మట్టి వేయడంతో కాలువకు ఆటంకం ఏర్పడింది. వర్షపు నీటితో పాటు.. మురుగు నిలిచిపోయి తమ నివాసాలు నీట మునుగుతున్నాయని.. గోడలు నాని వాచ్‌మ్యాన్‌కోసం నిర్మించిన ఇల్లు కూలిపోయిందని.. ఫిర్యాదులో పేర్కొన్నారు. వెంటనే మురుగు, వరద నీరు వెళ్లేందుకు మార్గం చూపి మా నివాస ప్రాంతాలను కాపాడాలని స్థానికులు కోరారు.

* రంగారెడ్డి జిల్లా బాలాపూర్ మండలం జిల్లెలగూడ విలేజ్‌లో గ్రేవ్‌యార్డు కబ్జా కాకుండా కాపాడాలని సయ్యద్ మసీద్ అండ్ గ్రేవ్‌యార్డు ప్రతినిధులు హైడ్రా ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. సర్వే నంబరు 76లో మొత్తం 1.28 ఎకరాల మేర గ్రేవ్ యార్డు ఉండగా..దానిని కబ్జా చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని.. కోర్టు ఉత్తర్వులున్నా.. వాటిని ఎవరూ పట్టించుకోవడంలేదంటూ వాపోయారు.

* ఘట్‌కేసర్ మండలం ప్రతాప్‌సింగారంలో 25.17 ఎకరాల మేర 1988లో 380 ప్లాట్లతో లే ఔట్ వేయగా.. తర్వాత 2017లో ధరణి ద్వారా పట్టాదారు పాసు పుస్తకం సృష్టించారు. దీనిపై 2023లో ప్లాట్ ఓనర్లు కోర్టుకు వెళ్లారు. కోర్టు ఆదేశాల మేరకు ఆ పాసు పుస్తకాలు రద్దయ్యాయి. ఆరుగురు పట్టాదారుల్లో ఐదుగురు తప్పుకోగా.. 6వ పట్టాదారుడి కుమారుడు వచ్చి తన భూమి 6.15 ఎకరాల మేర చుట్టూ ప్రహరీ నిర్మించేశాడు. ప్రహరీని తొలగించి.. అందులోని రహదారులు, పార్కులను కాపాడాలని ప్లాట్ ఓనర్లు హైడ్రా ప్రజావాణిలో పిర్యాదుచేశారు.

## దమ్ముంటే అసెంబ్లీకి రండి... తేల్చుకుందాం

**అమరావతి, సెప్టెంబరు 01: భారత శక్తి :** ఎన్నికల ముందు 'సిద్ధం సిద్ధం' అని నినాదాలు చేసిన వారికి నేను సూటిగా సవాల్ విసురుతున్నాను. దమ్ముంటే అసెంబ్లీకి రండి.. ఎవరిది విధ్వంసమో, ఎవరిది అభివృద్ధో తేల్చుకుందాం" అంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు వైసీపీకి బహిరంగ సవాల్ విసిరారు. రాజంపేట నియోజకవర్గంలోని బోయనపల్లిలో సోమవారం జరిగిన ప్రజావేదిక సభలో ఆయన ప్రసంగిస్తూ, గత ఐదేళ్ల పాలనపై చర్చకు తాను సిద్ధంగా ఉన్నానని, వైసీపీ నేతలు సిద్ధమేనా అని ప్రశ్నించారు. ఈ సవాల్ ప్రస్తుతం రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

**అసెంబ్లీకి రండి.. తేల్చుకుందాం**

గత ప్రభుత్వ హయాంలో జరిగిన ప్రతి అంశంపైనా చర్చకు సిద్ధమని చంద్రబాబు స్పష్టం చేశారు. "బాబాయ్ హత్యపై చర్చిద్దాం రండి. పులివెందుల, ఒంటిమిట్ట ఎన్నికల గురించి మాట్లాడుకుందాం. దళిత డ్రైవర్‌ను హత్య చేసి డోర్ డెలివరీ చేసిన ఘటనపై సమాధానం చెప్పాలి. కోడికత్తి డ్రామా, గులక రాయి డ్రామాలపై కూడా చర్చకు నేను సిద్ధం. వైసీపీ అడిగే ప్రతి ప్రశ్నకు సమాధానం చెప్పేందుకు నేను సిద్ధంగా ఉన్నాను, మరి చర్చించడానికి వైసీపీ సిద్ధమా?" అంటూ చంద్రబాబు తీవ్ర స్వరంతో నిలదీశారు. తనపై క్లైమోర్ మైన్లతో దాడి చేసినా చలించలేదని, తాను డ్రామాలు ఆడే వ్యక్తిని కాదని ఆయన అన్నారు.

**పెన్షన్ల పంపిణీలో అక్రమాలపై విమర్శలు**

అంతకుముందు, ముఖ్యమంత్రి నేరుగా బోయనపల్లి గ్రామంలోని యడవల్లి సుమిత్రమ్మ ఇంటికి వెళ్లి ఆమెకు పెన్షన్ అందించారు. ఆమె ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పెన్షన్ అనేది పేదలకు ఇచ్చే దానం కాదని, అది ప్రభుత్వ బాధ్యత అని స్పష్టం చేశారు. "తెలుగు వారికి పెన్షన్లను పరిచయం చేసింది ఎన్టీఆర్. ఆయన రూ. 30తో ప్రారంభిస్తే, మేం ఇప్పుడు రూ. 4000 ఇస్తున్నాం. దివ్యాంగులకు 12 రెట్లు పెంచింది టీడీపీ ప్రభుత్వమే" అని గుర్తుచేశారు. అయితే, గత వైసీపీ ప్రభుత్వం అవయవాలన్నీ సక్రమంగా ఉన్న తమ పార్టీ కార్యకర్తలకు కూడా దివ్యాంగుల పెన్షన్ ఇచ్చిందని, ఇలాంటి అనర్హులను ప్రజలే నిలదీయాలని పిలుపునిచ్చారు. అర్హులైన పేదలకే ప్రభుత్వ సంపద అందాలని ఆయన అభిప్రాయపడ్డారు.

**సంపద సృష్టితోనే సంక్షేమం**

రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై మాట్లాడుతూ, "అప్పు చేసి పప్పు కూడు తింటే చివరికి చిప్పే మిగులుతుంది. అప్పులు చేసి బాగుపడ్డ వారు ఎవరూ లేరు" అంటూ గత ప్రభుత్వ ఆర్థిక విధానాలను చంద్రబాబు తీవ్రంగా విమర్శించారు. ఆదాయాన్ని పెంచి, ఆ సంపదను పేదలకు సంక్షేమం రూపంలో అందించడమే తన విధానమని పునరుద్ఘాటించారు. "నేను ఐటీ, హైటెక్ సిటీ అంటే ఎగతాళి చేశారు. కానీ ఇవాళ ప్రపంచవ్యాప్తంగా తెలుగు వారు ఉన్నతస్థాయిలో ఉన్నారంటే అందుకు ఐటీనే కారణం. డ్వాక్రా సంఘాలు పెట్టి మహిళలను ఆర్థికంగా నిలబెట్టాం. మేం చేసిన మంచిని ప్రజలు గుర్తుంచుకోవాలి" అని ఆయన కోరారు.

**రాయలసీమకు రత్నాల హారం**

రాయలసీమ అభివృద్ధికి తన ప్రభుత్వం కట్టుబడి ఉందని చంద్రబాబు హామీ ఇచ్చారు. "రాయలసీమను రతనాల సీమగా మార్చడమే నా లక్ష్యం. సీమకు నీళ్లిచ్చిన ఘనత ఎన్టీఆర్‌ది. ఆయన స్ఫూర్తితో రాయలసీమలో కరవును శాశ్వతంగా దూరం చేస్తాం.


# నీచమైన రాజకీయాలు.. సమాజానికి పెను సవాళ్లు..


(స్పెషల్ కరస్పాండెంట్)

**హైదరాబాద్, సెప్టెంబర్ 01 (భారత శక్తి)** : దేశ రాజకీయాల్లో అవినీతి ఓ అంతులేని సమస్యగా మారిపోయిందని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రజల డబ్బుతో నడవాల్సిన అభివృద్ధి పథకాలు, మౌలిక వసతులు, సంక్షేమ కార్యక్రమాలు కాగితాలపైనే మిగిలిపోతూ... ప్రజల రక్తం, చెమటతో కూడిన పన్నుల రూపంతో మిగిలిపోయాయి..

* **రాజకీయ నాయకుల అంతులేని అవినీతి – దేశ అభివృద్ధికి పెను అడ్డంకి :**

స్వాతంత్ర్యం సాధించి 75 ఏళ్లు దాటినా,




దేశ రాజకీయ వ్యవస్థలో అవినీతి పెను వ్యాధిలా విస్తరిస్తూనే ఉంది. ప్రజాస్వామ్యానికి రక్షకులుగా ఉండాల్సిన రాజకీయ నాయకులే, వ్యక్తిగత ప్రయోజనాల కోసం ప్రజల డబ్బును దోచుకుంటున్నారన్న విమర్శలు ఎప్పటికప్పుడు వినిపిస్తూనే ఉన్నాయి.

**ప్రజల విశ్వాసం దెబ్బతింటోంది :**

ప్రజలు ఓటు వేస్తే అభివృద్ధి జరుగుతుందని, తమ సమస్యలు పరిష్కారమవుతాయని నమ్మకం. కానీ ఆ విశ్వాసాన్ని రాజకీయ నాయకులు ద్రోహం చేస్తున్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే పదవులను కాపాడుకోవడమే కాకుండా, కాంట్రాక్టులు, టెండర్లు, భూముల కేటాయింపులు, బదిలీలలోనూ అవినీతి పంజా విసురుతున్నారు. దీంతో ప్రజల విశ్వాసం చల్లారిపోతోంది.

**ప్రతి రంగంలో అవినీతి మూలాలే:**

రాష్ట్ర స్థాయి నుంచి స్థానిక సంస్థల వరకు అవినీతి విస్తరించడం గమనార్హం. ప్రభుత్వ ఆసుపత్రులలో మందులు, పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు, గ్రామీణ ప్రాంతాల్లో తాగునీరు, రహదారులు— ఇవి అన్నీ కేవలం ఫైళ్లలోనే కనిపిస్తున్నాయి. పనులు కాగితాలపైనే పూర్తి అయినట్టు చూపించి, కోట్ల రూపాయలు మాయమవుతున్నాయి.

**కేసులు బయటపడ్డా ఫలితం శూన్యం :**

గతంలో అనేక అవినీతి కేసులు వెలుగులోకి వచ్చినా, వాటి దర్యాప్తు సరిగా జరగకపోవడం, కేసులు సంవత్సరాల తరబడి సాగిపోవడం వల్ల నిందితులు సులభంగా తప్పించుకుంటున్నారు. ఇంకా ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే, అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్నవారు కూడా తిరిగి ఎన్నికల్లో విజయం సాధిస్తున్నారు. ఇది ప్రజాస్వామ్యానికి ఉన్న అతిపెద్ద విరోధక శక్తిగా మారిందని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు.

**ప్రజాస్వామ్యానికి ముప్పు :**

అవినీతి వల్ల ప్రజలకు అందాల్సిన అభివృద్ధి పనులు ఆలస్యమవుతున్నాయి. మౌలిక సదుపాయాల కొరత, నిరుద్యోగం, పేదరికం మరింత పెరుగుతున్నాయి. దీనివల్ల సామాన్య ప్రజల జీవన ప్రమాణాలు క్షీణిస్తున్నాయి. ఒకవైపు దేశం ఆర్థికంగా వెనుకబడుతుంటే,




మరోవైపు కొందరు రాజకీయ నాయకులు అక్రమ సంపాదనలతో విలాసవంతమైన జీవితాలు గడుపుతున్నారు.

**పరిష్కారం ఏమిటి?**

అవినీతి నిర్మూలన కోసం కఠిన చట్టాలు, స్వతంత్ర దర్యాప్తు సంస్థలు, పారదర్శక పరిపాలన తప్పనిసరి. ముఖ్యంగా ప్రజల అవగాహన పెరగాలి. అవినీతి చేసినవారిని తిరిగి అధికారంలోకి రానీయకుండా ఓటు శక్తిని వినియోగిస్తేనే మార్పు సాధ్యమవుతుంది. రాజకీయ నాయకుల అంతులేని అవినీతి దేశ అభివృద్ధి మార్గంలో పెద్ద అడ్డంకి. ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలంటే ప్రజలు అప్రమత్తంగా ఉండి, ప్రశ్నించే ధైర్యం చూపించాలి. లేకపోతే ఈ అవినీతి రాక్షసి దేశ భవిష్యత్తునే మింగేస్తుంది. ప్రశ్నించే తత్వాన్ని వ్యాప్తం చేయడానికి విశ్వ ప్రయత్నం చేస్తోంది " ఫోరం ఫర్ యాంటీ కరప్షన్ అండ్ హ్యూమన్ రైట్స్ సంస్థ"..

# అమెరికా నుంచి హైదరాబాద్ కు తిరిగొచ్చిన కవిత...

* **అమెరికా పర్యటన ముగించుకుని హైదరాబాద్‌కు ఎమ్మెల్సీ కవిత**
* **కుమారుడి కాలేజీ అడ్మిషన్ కోసం అమెరికాకు వెళ్లిన కవిత**
* **దాదాపు 15 రోజుల తర్వాత నగరానికి తిరిగొచ్చిన ఎమ్మెల్సీ**

**హైదరాబాద్, (భారత శక్తి) సెప్టెంబర్ 01:** బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తన అమెరికా పర్యటన ముగించుకుని ఈరోజు హైదరాబాద్ చేరుకున్నారు. సుమారు 15 రోజుల తర్వాత ఆమె నగరానికి తిరిగి రావడంతో, శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం వద్ద బీఆర్ఎస్, జాగృతి శ్రేణులు పెద్ద ఎత్తున ఆమెకు ఘన స్వాగతం పలికాయి. ఈ ఉదయం 11.15 గంటలకు కవిత శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకున్నారు. ఆమె రాక సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఎయిర్‌పోర్టుకు భారీగా తరలివచ్చారు. ఇంటర్నేషనల్ అరైవల్స్ నుంచి ఆమె బయటకు రాగానే, కార్యకర్తలు పూలమాలలు వేసి, పూల వర్షం కురిపిస్తూ తమ అభిమానాన్ని చాటుకున్నారు. దీంతో విమానాశ్రయ ప్రాంగణంలో సందడి వాతావరణం నెలకొంది. తన చిన్న కుమారుడు ఆర్యను అమెరికాలోని ఒక కళాశాలలో చేర్పించడం కోసం ఎమ్మెల్సీ కవిత ఆగస్టు 16వ తేదీన అక్కడికి వెళ్లిన విషయం తెలిసిందే. వ్యక్తిగత పనుల నిమిత్తం వెళ్లిన ఆమె, పర్యటన పూర్తిచేసుకుని నగరానికి తిరిగొచ్చారు.

# చెరువుల పునరుద్ధరణ వేగంగా జరగాలి

* **క్షేత్రస్థాయిలో పనులను పరిశీలించిన హైడ్రా కమిషనర్**

హైదరాబాద్, సెప్టెంబరు 01, భారత శక్తి : నగరంలోని చెరువుల పునరుద్ధరణ పనులు వేగంగా జరగాలని హైడ్రా కమిషనర్ శ్రీ ఏవీ రంగనాథ్ గారు అధికారులను ఆదేశించారు. మొదట విడత చేపట్టిన 6 చెరువుల పునరుద్ధరణ త్వరగా పూర్తి కావాలన్నారు. ఈ క్రమంలో ఇటీవల అంబర్పేటలోని బతుకమ్మకుంట, పాతబస్తీలోని బమ్మృక్నుద్దౌలా చెరువులను సందర్శించిన హైడ్రా కమిషనర్ సోమవారం సున్నం చెరువును పరిశీలించారు. అలాగే నార్సింగ్ వద్ద సీఎస్ ఆర్ (సామాజిక బాధ్యత) లో భాగంగా తత్వ రియల్ ఎస్టేట్ సంస్థ చేపట్టిన ముష్కి చెరువును కూడా సందర్శించారు. సున్నం చెరువులో డెబ్రిస్ను తొలగించే పనులను పర్యవేక్షించారు. చెరువులోకి వరద నీరు నేరుగా చేరేందుకు వీలుగా వెంటనే ఇన్లెట్లను సిద్ధం చేయాలని ఆదేశించారు. చెరువు పై భాగంలోని ప్రాంతాల్లో వరద సాఫీగా కిందకు సాగడంలేదనే ఫిర్యాదుల నేపథ్యంలో చెరువు ఇన్లెట్ల పనుల ఆవశ్యకతను వివరించారు. అలాగే మురుగు కాలువ డైవర్షన్ పనులు కూడా పూర్తి కావాలన్నారు. ఈ వర్షాకాలంలోనే చెరువుల పునరుద్ధరణ జరగాలని సూచించారు.

* **సీఎస్ ఆర్ నిధులు సద్వినియోగం కావాలి..**

సీఎస్ ఆర్ (సామాజిక బాధ్యత) కింద పలు సంస్థలు సమకూరుస్తున్న నిధులు పూర్తి స్థాయిలో సద్వినియోగం కావాలని హైడ్రా కమిషనర్ శ్రీ ఏవీ రంగనాథ్గారు సూచించారు. నార్సింగ్, మణికొండ మున్సిపాలిటీలో సీఎస్ ఆర్ కింద అభివృద్ధి చెందుతున్న ముష్కి చెరువును పరిశీలించారు. ముష్కి చెరువు బండ్ పేరిట ఎఫ్టిఎల్ ప్రాంతంలో పోసిన మట్టిని యుద్ధ ప్రాతిపదికన తొలగించాలని ఆదేశించిన హైడ్రా కమిషనర్ ఆ పనుల్లో జాప్యం జరగకుండా హైడ్రా మిషనరీని కూడా దించాలని అధికారులకు సూచించారు. చెరువును పూర్తి స్థాయిలో పునరుద్ధరించాలని స్థానికులు ఈ సందర్భంగా కమిషనర్ను కలిసి విజ్ఞప్తి చేశారు. చెరువులో మురుగు నీరు కలవకుండా చూడాలని.. చెరువు బండ్పై భారీమొత్తంలో మొక్కలను నాటి.. గ్రీనరీని అభివృద్ధి చేయాలన్నారు. పార్కును కూడా అభివృద్ధి చేస్తే ఇక్కడ అనేక నివాసప్రాంతాలవారికి ఎంతో వెసులుబాటుగా ఉంటుందని కమిషనర్ను కోరారు.

* **ఉత్సవాలకు బతుకమ్మ కుంట సిద్ధం కావాలి..**

సెప్టెంబరు 21న బతుకమ్మ ఉత్సవాలు భారీయెత్తున జరగనున్న నేపథ్యంలో అంబర్పేటలోని బతుకమ్మ కుంట పునరుద్ధరణ, సుందరీకరణ పనులు త్వరగా పూర్తి కావాలని సూచించారు. చెరువు చుట్టూ సుందరీకరణతో పాటు.. అందరూ కూర్చొని సేదదీరేవిధంగా ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. అలాగే పాతబస్తీలోని బమ్మృక్నుద్దౌలా చెరువు పునరుద్ధరణ కూడా వేగం కావాలని సూచించారు. చెరువులోకి వర్షపు నీరు సాఫీగా సాగేందుకు ఇన్లెట్లను అభివృద్ధి చేయాలన్నారు. మొదటి విడతగా చేపట్టిన 6 చెరువులలో కూకట్పల్లి నల్లచెరువు, అంబర్పేటలోని బతుకమ్మ చెరువుల అభివృద్ధి దాదాపుగా పూర్తి అవ్వగా.. మిగతా చెరువులను కూడా ఈ ఏడాది చివరి నాటికి పూర్తి చేయాలని సూచించారు.

# చంద్రబాబు, పవన్, కేసీఆర్, జగన్‌కు విజ్ఞప్తి చేస్తున్నా... తెలుగువాడికి అవకాశం వచ్చింది

* **ఉప రాష్ట్రపతి బరిలో నిలిచిన జస్టిస్ సుదర్శన్ రెడ్డికి మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి**
* **రాజకీయంగా ఉన్న భిన్నాభిప్రాయాలు పక్కన పెట్టాలన్న రేవంత్ రెడ్డి**
* **ఇండియా కూటమి అభ్యర్థికి మద్దతివ్వాలన్న ముఖ్యమంత్రి**

**హైదరాబాద్, (భారత శక్తి) సెప్టెంబర్ 01:** ఉపరాష్ట్రపతిగా తెలుగు వ్యక్తిని గెలిపించుకునే అవకాశం వచ్చిందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఈ మేరకు మద్దతు ఇవ్వాలని తెలుగు రాష్ట్రాల రాజకీయ ప్రముఖులకు ఆయన విజ్ఞప్తి చేశారు. "ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మాజీ ముఖ్యమంత్రులు కేసీఆర్, జగన్, మజ్లిస్ పార్టీ అధినేత అసదుద్దీన్ ఒవైసీలకు విజ్ఞప్తి చేస్తున్నాను. రాజకీయంగా ఉన్న భిన్నాభిప్రాయాలను పక్కన పెట్టి సుదర్శన్ రెడ్డికి మద్దతు ఇవ్వాలి" అని రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా సుదర్శన్‌రెడ్డిని పార్టీలు, రాజకీయాలకు అతీతంగా ప్రకటించామని రేవంత్ రెడ్డి అన్నారు. ఇండియా కూటమి ఆలోచనను ఆయన గౌరవించారని తెలిపారు. హైదరాబాద్‌లో జస్టిస్ సుదర్శన్ రెడ్డితో కలిసి ముఖ్యమంత్రి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రస్తుతం ఉపరాష్ట్రపతి ఎన్నికకు అత్యంత ప్రాధాన్యం ఉందని అన్నారు. రాజ్యాంగాన్ని మార్చి రిజర్వేషన్లు రద్దు చేయాలనే అజెండాతో ఎన్డీయే అభ్యర్థిని నిలబెట్టిందని రేవంత్ రెడ్డి ఆరోపించారు. రాజ్యాంగాన్ని పరిరక్షించి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలనే ఉద్దేశంతో ఇండియా కూటమి జస్టిస్ సుదర్శన్ రెడ్డిని బరిలోకి దింపిందని చెప్పారు. ఎన్నికలు, రాజకీయాలు, వివాదాలపై ఎప్పుడైనా మాట్లాడుకోవచ్చని, కానీ తెలుగు వ్యక్తికి అవకాశం వచ్చిందని వ్యాఖ్యానించారు.

# నగరంలో యుద్ధ ప్రాతిపదికన రోడ్ సేఫ్టీ డ్రైవ్..

**హైదరాబాద్, (భారత శక్తి ) సెప్టెంబర్ 01:** గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో రోడ్డు భద్రత చర్యలలో భాగంగా గుంతల పూడ్చివేత పనులు, క్యాచ్ పిట్ రిపేర్‌లు, కవర్ రీప్లేస్‌మెంట్‌లు, సెంట్రల్ మీడియన్ మరమ్మతులు నిరంతరంగా కొనసాగుతున్నాయి. సోమవారం కృష్ణా నగర్, నాంపల్లి బంజారాహిల్స్, ఎర్రమంజిల్, జూబ్లీహిల్స్, మచ్చ బొల్లారం, లకిడికపూల్, జవహర్నూర లలో డ్రైవ్ చేపట్టారు. కొత్త సీసీ రోడ్ల నిర్మాణం తో పాటు గుంతల పూడ్చివేత క్యాచ్ పిట్ లకు రిపేర్ చేశారు. సెప్టెంబర్ 1 నాటికీ నగరంలో మొత్తం 13,616 గుంతలు గుర్తించడం జరిగింది. వాటిలో 10,962 గుంతలకు మరమ్మతులు చేయడం జరిగింది. నిన్నటి వరకు 10,854 గుంతలను పూడ్చివేయగా, ఇవాళ ఒక్కరోజే 108 గుంతలకు మరమ్మతులు చేయడం జరిగింది. ఇప్పటి వరకు 544 క్యాచ్ పిట్స్ రిపేర్‌లు, 311 కవర్ రీప్లేస్‌మెంట్‌లు, 12 సెంట్రల్ మీడియన్ మరమ్మతులు పూర్తి అయ్యాయి.




**జోన్ల వారీగా వివరాలు:**

* ఎల్.బి.నగర్ జోన్‌లో 2,934 గుంతలు గుర్తించగా, 2,455 గుంతలకు మరమ్మతులు చేయడం జరిగింది.
* చార్మినార్ జోన్‌లో 2,289 గుంతలు గుర్తించగా, 1,890 గుంతలను పూడ్చడం జరిగింది.
* ఖైరతాబాద్ జోన్‌లో 1,802 గుంతలు గుర్తించగా, 1,424 గుంతలను పూడ్చడం జరిగింది.
* శేరిలింగంపల్లి జోన్‌లో 1,938 గుంతలు గుర్తించగా, 1,302 గుంతలకు మరమ్మతులు చేయడం జరిగింది.
* కూకట్‌పల్లి జోన్‌లో 1,972 గుంతలు గుర్తించగా, 1,737 గుంతలకు మరమ్మతులు చేయడం జరిగింది.
* సికింద్రాబాద్ జోన్‌లో 2,681 గుంతలను గుర్తించగా, 2,154 గుంతలను పూడ్చడం జరిగింది.
* జీహెచ్ఎంసీ అధికారులు ప్రజలకు ఇబ్బందులు లేకుండా రోడ్డు మరమ్మత్తు పనులు వేగంగా పూర్తిచేయాలని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్ ఆదేశించారు.

## వరంగల్ మెడికవర్ హాస్పిటల్ లో
# అరుదైన శస్త్రచికిత్సతో పేషెంట్ చెయ్యి కాపాడిన వైద్య నిపుణులు..

**ఉమ్మడి వరంగల్ బ్యూరో,(భారత శక్తి) సెప్టెంబర్1:** మెడికవర్ హాస్పిటల్ వరంగల్‌లో అత్యవసర శస్త్రచికిత్స ద్వారా ఒక పేషెంట్ చెయ్యిని విజయవంతంగా కాపాడారు. తిరుపతి అనే వ్యక్తి బ్రెయిన్ స్ట్రోక్‌కి గురై ఒక ప్రైవేట్ హాస్పిటల్‌లో చికిత్స పొందిన అనంతరం డిశ్చార్జ్ అయ్యారు. ఇంటికి చేరిన రోజే అతనికి కుడి చేయిలో విపరీతమైన నొప్పి రావడంతో లోకల్ డాక్టర్ సంప్రదించారు. డాక్టర్ పరీక్షించి, రక్త ప్రసరణ ఆగిపోవడం గమనించారు. వెంటనే వారు మెడికవర్ హాస్పిటల్ చేరుకున్న వెంటనే, డాక్టర్లు డాక్టర్ రవి కిరణ్ కన్సల్టెంట్ కార్డియోథరాసిక్ వ్యాస్కులర్ సర్జన్ డాక్టర్ ప్రియాంక కన్సల్టెంట్ న్యూరాలజిస్ట్ అత్యవసరంగా పరీక్షలు చేసి కుడి చేయి రక్తనాళాల్లో (Brachial, Radial & Ulnar arteries) తీవ్రమైన Thrombosis ఏర్పడినట్లు గుర్తించారు. వెంటనే arterial thrombectomy శస్త్రచికిత్స చేసి రక్తగడ్డలను తొలగించి రక్తప్రసరణను పునరుద్ధరించారు. సమయానికి చికిత్స అందించడంతో పేషెంట్ చేయి కాపాడగలిగారు. ఈ సమయంలో పేషెంట్‌కి కుడి కన్నులో చూపు మందగించడం కూడా గమనించబడింది. కంటి వైద్యులు చేసిన టెస్టుల్లో కంటి నరానికి సంబంధించిన రక్తనాళాల్లో కూడా రక్తగడ్డలు ఉన్నట్లు తేలింది. తదుపరి పరీక్షల్లో, ఆయన బ్రెయిన్ స్ట్రోక్, బహుళ రక్తగడ్డల సమస్యకు కారణం Antiphospho lipid Syndrome (ఏ పి ఎల్ ) అనే వ్యాధి అని గుర్తించారు. ఈ వ్యాధి వల్ల రక్తం సులభంగా గడ్డకట్టే అవకాశం ఎక్కువగా ఉంటుంది. దీని కోసం కూడా తగిన చికిత్స ప్రారంభించారు.




Printed, Published and Owned by Kesaram Penta Reddy on behalf of Sri Muktheswara Publications, Printed and Published from Sri Muktheswara Publications, Plot No.31, Road No.5, Mallikarjunanagar Colony, Sagar Ring Road Bairamalguda,Hyderabad - 500079, Telangana. Tel: 040-24044446, Fax: 040-24054446, Cell: 9440265569 Email: bharathasakti@gmail.com, RNI No. APTEL/2006/17880, Editor: Kesaram Penta Reddy.